

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు : ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
డిసెంబర్ 2014 పేజీలు : 40
DEVENDRA FADNAVIS
The New Chief Minister of Maharashtra
Mercury
Venus
Moon
Mars
Sun
Ketu
Saturn
Rahu
నవగ్రహాల శాంతుల
గురించి వ్యాసం లోపలి పేజీల్లో...
బ్రాహ్మణ ఆణిముత్యాలు
శ్రీనివాస రామానుజన్
వ్యాసము
రాష్ట్రపతి అవార్డు
అందుకున్న వెంగుళూర్
CRPF DIG
ఆధ్యుల శ్రీనివాస్‌గారు
యజ్ఞోపవీతంవారి వివాహ బంధం - 2 విడుదలయ్యింది.
సెల్ : 99662 50595 , 94404 58966



తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య
సమస్యల వినతి పత్రంను
తెలంగాణ రాష్ట్ర సలహాదారులు
కె.వి. రమణాచారి గారికి
అందజేస్తున్న దృశ్యం.

# హైదరాబాద్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య దశమ వార్షికోత్సవ కార్తీక వనసమారాధన - బ్రాహ్మణ సమ్మేళన పండుగ చిత్రమాలిక











వార్త లోపలి పేజీల్లో...


## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక.

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 180/-**
**3సం॥లకు రు. 520/-**
**5సం॥లకు రు. 850/-**
**జీవితచందా రు. 1,800/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING purpuse I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం బజారు బ్రాంచి పేరుతో పంపవచ్చు.యజ్ఞోపవీతం- మార్కాపురం పేరు తో తీసి, యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా అను చిరునామాకు పంపగలరు.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు:

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,

ప్రారంభం:అక్టోబర్-2006

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ:। ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్

సంపుటి : 12 (8) డిసెంబరు 2014 సంచిక : 9

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| డిశంబరు,జనవరి,ఫిబ్రవరి,మార్చి-15 నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నకర్ గురించి | : | 7 |
| పుష్కరకాల యజ్ఞోపవీత ప్రస్థానం గురించి- | : | 8 |
| చిన్న జీయ్యర్ సమాధానం చెప్పాలి,నరేంద్రచూదరీ ఒక్కసారి ఆలోచించండి! | : | 9 |
| గ్రహశాంతి కొరకు ఎవరికి వారు ఇలా ఆచరించవచ్చు! | : | 10,11 |
| హైదరాబాద్‌లో జరిగిన కార్తీకవన సమ్మేళం | : | 12 |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 13,14 |
| తెలంగాణాలో దేవాలయాలకు పూర్వవైభవం- అసెంబ్లీలో రెవిన్యూమంత్రి వెల్లడి: | | 15 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 16 |
| ధారావాహికం: బ్రాహ్మణోమమదేవతా . . . | : | 17 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-శ్రీనివాస రామానుజన్ | : | 18 |
| ఆరాధ్యుల శ్రీనివాస్‌కు రాష్ట్రపతి అవార్డు | : | 18 |
| ధారావాహికం: జ్యోతిర్మార్గదర్శి-శ్రీఅమరా సురేష్ కుమార్ | : | 19 |
| ధారావాహికం: భార్యకు భర్తయే గురువు | : | 20 |
| వార్తలు | : | 21,22,23 |
| ధారావాహికం: మానవజన్మసాఫల్యం-ముక్తి మార్గం | : | 24,25 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 26 |
| ధారావాహికం: తెలుగు సాహిత్యానికి వన్నెతెచ్చిన బ్రాహ్మణోత్తములు- లక్కరాజు | : | 27 |
| వార్తలు | : | 28 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 29 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 30 |
| డిసెంబరు నెల రాశిఫలాలు | : | 31,32 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 33 |
| నెల్లూరు వారి వివాహ సమాచారం | : | 34,35 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 36,37, |
| వార్తలు | : | 38 |




email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీ వలివేటి వేంకట సుబ్రహ్మణ్యం, అలకాపురికాలని,హైదరాబాద్,040-20061766.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీఏ.వి.రమణయ్య,గిద్దలూరు, ఫోన్:8106492425
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యం,రైల్వేకోడూరు,కడపజిల్లా,

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది.ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు.

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

మార్చి 9వ తేదీ నుండి స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ చెల్లింపులకు గతంలో ఉన్న సర్వీసుచార్జి రూ.10/- నుండి ఏకంగా రూ.50/-లకు పెంచింది.అందువలన మన చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. ఈ విషయం ఈ.యం.ఓ పంపేవారు తప్పక గమనించి ఆచరించాలి. <u>మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీలేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ,బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.</u>

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండ వని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించు కొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### అక్టోబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా మాచర్ల ప్రతినిధి శ్రీశివరామకృష్ణ- నల్గురిని.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీఏ.సుదర్శనరావు - ఐదుమందిని.
త్రిపురాంతకం అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు-ఒకరిని.
వీరేగాక మరికొందరు విడి విడిగా చందాలు సేకరించి పంపిన ఆత్మీయులకు ధన్యవాదాలు!

### ఈనెల్లో యజ్ఞోపవీతం జీవిత సభ్యులుగా చేరినవారు-

శ్రీయం.మాధవశర్మ,కడప.-


చేర్పించినవారు : శ్రీషణ్ముఖశర్మ,రాజంపేట.

కొద్ది కాపీలే ఉన్నాయి
**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-2**
త్వర పడండి!
**509 మంది అమ్మాయిల జాబిత**
**వెల రూ.150/-ఇతర రాష్ట్రాలవారు,గ్రామీణప్రాంతాలవారు రూ.180/- పంపాలి.**
**వివరాలకు: 9966260595.**


**సాయిసన్నిధి**
**బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక**
**వార్షి చందా రూ.180/-**
**వివరాలకు:-సాయిసన్నిధి,5/51,శివాలయంవీధి మార్కాపురం-523316.ప్రకాశంజిల్లా.**

### శ్రీలంక తవ్వకాల్లో బయటపడ్డ "హనుమంతుని గద"

**దీన్ని ఎత్తటానికి రెండు క్రైన్లు సరిపోలేదు.**



గాయత్రీ యంత్రం







# సంపాదకీయం

## ఆంధ్రరాష్ట్రంలో బ్రాహ్మణుల అభ్యున్నతికి పాటుపడే నేతే లేనట్లేనా?

ఆంధ్రరాష్ట్రంలో శ్రీనారాచంద్రబాబు నాయుడు తొలిబడ్జెట్‌లో రూ. 25 కోట్ల రూపాలయనుబ్రాహ్మణులకు కేటాయించినట్లు ప్రకటించిండంతో బ్రాహ్మణులు పరమానందపడి పోయారు. బాబుగారికి మనపై ఎంతటి దయ,జాలి,అభిమానం,గౌరవం అని మురుసిపోయారు. ఇప్పటికి బాబుగారు రూపాయి విదల్చలేదు. తెలంగాణా బడ్జెట్‌లో చూపకపోయినా అర్చకుల అభ్యున్నతికి అనేక రకాల పథకాలు అసెంబ్లీలో ప్రకటించారు. ధూపదీపపథకం ద్వారా ఆరునెలలగా అర్చకులకు అందని పైకం ఒకేసారి నిధులు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం వచ్చి ఆరునెలల అయినా ధూపదీపపథకం ద్వారా ఒక్క రూపాయినిధులు విడుదలచేయలేదు.

బడ్జెట్‌లో ప్రకటించిన రూ. 25కోట్లరూపాల నిధులు ఏకేటగిరి బ్రాహ్మణులకు లేదా అర్చకులకు వినియోగపడుతుందో వివరం ఇంతవరకు ప్రకటింపబడలేదు. ఇక మూడు నెలలకు ఈ బడ్జెట్ కేటాయింపులు చూపించినా విడుదల కాని నిధులు కారణంగా ఇది అటకపైకెళుతుంది. ఈ మున్నెళ్ళలోనైనా ఈబడ్జెట్ కేటాయింపులవివరం ప్రభుత్వ ప్రకటించినట్లయితే అర్హులైన వారు వినియోగించుకోబడుతుంది.

ఆంధ్రరాష్ట్రంలో బ్రాహ్మణులకు సరైన నాయకత్వం లేకపోవడంతో బ్రాహ్మణులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎవరైనా నాయకుడ్ని అని చెప్పుకుంటే ఆ విజిటింగ్‌కార్డుతో వ్యక్తిగత పదవులు పొందడమే జరుగుతుంది. బ్రాహ్మణసామాజిక వర్గం ఎవరికివారే ఎమునాతీరేలా వ్యవహరించడం జరుగుతున్నది. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ తరుపున ఒక్క అసెంబ్లీ సీటుగానీ,ఒక్క పార్లమెంటు సీటూ ఇవ్వలేదు. **'యజ్ఞోపవీతం"** ఈవిషయంపై బాహాటంగా ప్రశ్నిస్తే,ఒక యం. యల్. సి. ని బ్రాహ్మణ సామాజికి వర్గానికి ఇస్తున్నట్లు పేరు కూడా ప్రకటించారు. కానీ ఇంకా నియామకం జరుగలేదు. మొన్న రాజ్యసభకు తన సామాజిక వర్గంవారికే బాబు అవకాశం ఇచ్చారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు ఎంతైనా అవసరం. ఈ దిశగా ఎవరూ స్పందించక పోవడం శోచనీయం. ఆర్థికంగా,రాజకీయంగా ఎదగలేకపోతున్న బ్రాహ్మణులకు చేయూతనిచ్చే వారే కరువవుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఆరునెలలైనా మన బ్రాహ్మణనేతలు ఇప్పటికీ కలిసి మా పరిస్థితి ఇది. మాకు ఈ విషయాల్లో మీ చేయూత కావాలని అడిగినవారేలేరు. నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణసామాజిక వర్గానికి తగు న్యాయం చేయమని కోరాలి. ఇపుడు తాము బ్రాహ్మణసంఘ నేతలమని మాకు బ్రాహ్మణులందరి అండదండలు ఉన్నాయనేందుకు ఇటీవల గుంటూరులో ఒకభారీ సభ ఒకాయన జరుపగా,వచ్చే నెలలో బ్రాహ్మణ సభ మరొకవ్యక్తి మరో సభను నిర్వహించనున్నారు.. ఇవి ఎరికివారు స్వార్ధచింతనతో జరిపేసభలే. అలాగాక,బ్రాహ్మణసామాజిక వర్గానికి ఉపయోగపడేలాకృషిచేయాలి. కొందరు తాము బ్రాహ్మణ సంఘ నేతలమని తమకు తామే ప్రకటించుకొని ముందుకుపోయి,సామాజిక వర్గానికి ఉపయోగపడనివారు ఉన్నారు. కొందరు తమ మనుగడకోసం,సమాజకోసంగాక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇలాగాక మన సామాజిక వర్గానికి ఉపయోగపడాలని నిస్వార్థంతో కృషిచేయాలని కోరుతున్నాం.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham.com

# డిసెంబరు-14,జనవరి,ఫిబ్రవరి,మార్చి - 2015 నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

**డిసెంబర్-2014**

2.గీతా జయంతి, జ్యేష్ఠ కార్తె
3.మత్స్యద్వాదశి
4.హనుమాన్ వ్రతం
6.దత్తాత్రేయ జయంతి
16.ధనుర్మాసారంభం, మూలకార్తె
18.సఫలైకాదశి
20.మాసశివరాత్రి, శనిత్రయోదశి
21.సంకటహరచతుర్థి
25.క్రిస్‌మస్
29.పూర్వాషాఢ కార్తె

**జనవరి 2015 పండుగలు**

1.ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, ఆంగ్ల సంవత్సరాది,
8.సంకష్టహర చతుర్థి
10.త్యాగరాజస్వామి ఆరాధన
14.భోగిపండుగ, మకరసంక్రమణం
15. సంక్రాంతిపండుగ
17.కనుమ, బొమ్మల నోము
19.మాసశివరాత్రి
21.మాఘస్నానములు ప్రారంభం
24.తిలచతుర్థి, శ్రీపంచమి
26.రథసప్తమి, రిపబ్లిక్ డే
27. భీష్మాష్టమి, 28.మధ్వనవమి
30.భీష్మఏకాదశి, గాంధీవర్ధంతి, అంతర్వేది తీర్థం

**2015 ఫిబ్రవరి నెల పండుగలు**

14 దయానంద సరస్వతి జయంతి
17 మహాశివరాత్రి
19 ఛత్రపతి శివాజీ జయంతి
20 రామకృష్ణ పరమహంస జయంతి

**2015 మార్చి నెల పండుగలు**

6 హోలి
21 ఉగాది (తెలుగు, కన్నడ, మరాఠి, (ఉత్తర్‌ప్రదేశ్))
28 శ్రీరామనవమి

**డిసెంబరు 2014 శుభముహూర్తాలు**

2014-డిసెంబర్-3 బుధవారం: మార్గశిర శుద్ధ ద్వాదశి, శ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.15 ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, ఉపనయనము.
2014-డిసెంబర్-7 ఆదివారం: మార్గశిర బ.పాడ్యమి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.8.41 ని॥లకు అన్నప్రాశన, వివాహం, గృహప్రవేశం, క్రమవిక్రయాదులకు.
2014-డిసెంబర్-8 సోమవారం: మార్గశిర బ.తదియ, పునర్వసు నక్షత్రం, తులాలగ్నము, తె.4.20ని॥లకు గృహప్రవేశం.
2014-డిసెంబర్-10 బుధవారం: మార్గశిర బముళ చవితి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.8.22 ని॥లకు అన్నప్రాశన, గృహారంభం, క్రయ విక్రయాదులకు.
2014-డిసెంబర్-12 శుక్రవారం: మార్గశిర బహుళ షష్ఠి, మఖ నక్షత్రం, తులాలగ్నము, తె.4.06 ని॥లకు వివాహం.
2014-డిసెంబర్-15 సోమవారం: మార్గశిర బహుళ నవమి, ఉత్తర నక్షత్రం, కుంభలగ్నం, ఉ.11.42 ని॥లకు ఉపనయనము, క్ర విక్రయాదులకు, విద్యారంభం.

**జనవరి 2015 :- శుభముహూర్తాలు**

**పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలు లేవు -**

జనవరి 23 గురువారం మాఘ శుద్ధ విదియ, ధనిష్ఠ నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.07 ని॥లకు అన్నప్రాశ, వివాహము, ఉపనయనము.
జనవరి 22 గురువారం మాఘశుద్ధ విదియ, శతభిష నక్షత్రం, తులాలగ్నము, రా.1.28 ని॥లకు వివాహము
జనవరి 24 శనివారం మాఘశుద్ధ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, తులాలగ్నము, రా.1.20 ని॥లకు వివాహము, గృహప్రవేశము
జనవరి 25 ఆదివారం మాఘ శుద్ధ షష్ఠి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.04 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసం
జనవరి 29 గురువారం మాఘశుద్ధ ఏకాదశి, రోహిని నోత్రం, తులాలగ్నము, రా1.05 ని॥ వివాహం, గృహప్రవేశము
జనవరి 30 శుక్రవారం మాఘశుద్ధ ఏకాదశి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నము తె.5.07ని॥లకు వివాహముృహప్రవేశము

**ఫిబ్రవరి 2015 శుభముహూర్తాలు**

01 ఫిబ్రవరి 2015 ఆదివారం మాఘ శుద్ధ త్రయోదశి, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.54 ని॥లకు నూతన గృహారంభం, వివాహము, నూతన క్రయవిక్రయాదులకు.
02 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘశుద్ధ చతుర్థశి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.49 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, డోలారోహణం.
04 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘబహుళ పాడ్యమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.42 ని॥లకు వివాహము.
05 ఫిబ్రవరి 2015 గురువారం మాఘ బహుళ విదియ, మఖ నక్షత్రం, తులాలగ్నము, రా.12.32ని॥లకు వివాహము, గృహప్రవేశము
06 ఫిబ్రవరి 2015 శుక్రవారం మాఘ బహుళ విదియ, ఉత్తర నక్షత్రము, ధనుర్లగ్నము, తె.4.28 ని॥లకు వివాహము, గృహప్రవేశము
09 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘ బహుళ పంచమి, చిత్త నక్షత్రం, మేష లగ్నము ఉ.11.32 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసము, గృహారంభం.
11 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘ బహుళ సప్తమి, స్వాతి నక్షత్రం, మేఘలగ్నము, ఉ.10.18 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము వివాహము, గృహప్రవేశము
14 ఫిబ్రవరి 2015 శనివారం మాఘ బహుళ దశమి, మూల నక్షత్రం, మకరలగ్నము, తె.5.34 ని॥లకు వివాహము, గృహప్రవేశము
21 ఫిబ్రవరి 2015 శనివారం ఫాల్గుణ శుద్ధ తదియ, ఉత్తరాభాద్ర నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.06 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, అక్షరాభ్యాసము.
22 ఫిబ్రవరి 2015 ఆదివారం ఫాల్గుణ శుద్ధ చవితి, రేవతి నక్షత్రము, మేషలగ్నము, ఉ.10.16 ని॥లకు అన్నప్రాశన్న, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు
23 ఫిబ్రవరి 2015 సోమవారం ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్రం, మేష లగ్నము, ఉ.10.18 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, డోలారోహణం.
25 ఫిబ్రవరి 2015 బుధవారం ఫాల్గుణ శుద్ధ సప్తమి, రోహిణి నక్షత్రం, మకర లగ్నము, తె.4.45 ని॥లకు వివాహము, గృహ ప్రవేశము

**2015 మార్చి శుభముహూర్తాలు**

2015 మార్చి 1 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి, పుష్యమి నక్షత్రము, మకరలగ్నము తె.4.28 ని॥లకు గృహప్రవేశము
2015 మార్చి 4 బుధవారం ఫాల్గుణ శుద్ధ చతుర్థి మఖ నక్షత్రం, ధనుర్లగ్నము రా.2.50 ని॥లకు వివాహము
2015 మార్చి 7 శనివారం ఫాల్గుణ బహుళ విదియ, ఉత్తర నక్షత్రం మేషలగ్నము, ఉ.8.30 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము, వివాహము ఉపనయనము
2015 మార్చి 7 శనివారం ఫాల్గున బహుళ విదియ, హస్త నోత్రం, ధనుర్లగ్నం రా.2.36 ని॥లకు వివాహము, గృహప్రవేశము
2015 మార్చి 8 ఆదివారం ఫాల్గుణ బహుళ తదియ, హస్త నక్షత్రం, మేషలగ్నము ఉ.9.30ని॥లకు అన్నప్రాశన, ఉ పనయనము వివాహము
2015 మార్చి 15 ఆదివారం ఫాల్గుణ బహుళ దశమి, ఉత్తరాషాఢ నక్షత్రం, తులా లగ్నము, రా.9.54 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్



దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. తల్లి సరితా ఫడ్నవీస్, విదర్భ హౌసింగ్ మాజీ డైరెక్టరుగా వున్నారు. వీరి తండ్రి కీ.శే॥ గంగాధరఫడ్నవీస్ మహారాష్ట్ర శాసనమండలికి రెండుసార్లు పనిచేశారు. దేవేంద్ర చిన్నతనంలోనే వీరు మరణించారు.

దేవేంద్ర పెద్ద అన్న ఆశీష్, భారతీయ విద్యార్థి పరిషత్‌లో ముఖ్య వ్యక్తిగా పనిచేశారు. దేవేంద్ర పిన్ని శోభాతాయి ఫడ్నవీస్ రాజకీయ కుటుంబానికి చెందిన మహిళ, భారతీయ జనతాపార్టీలో ముఖ్య నాయకత్వం వహించారు. శివసేన మరియు బీజేపీ పార్టీలు అనుబంధంగా గల మంత్రి వర్గంలో 1995లో యం.యల్.గా అమె గెలుపొంది మంత్రిగా పనిచేశారు.

ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించినందుకు ఎమర్జన్సీ పై పోరాడిన దేవేంద్ర తండ్రిని జైలులో పెట్టినందున ఇందిరా కాన్వెంట్ స్కూల్ పేరుగల పాఠశాలలో చేరేందుకు దేవేంద్ర నిరాకరించారు. ఆ తర్వాత సరస్వతి విద్యాలయ పాఠశాలలో స్కూల్ విద్య వరకు అభ్యసించారు. దేవేంద్ర 1986-87లో ధర్మపత్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివారు. ఆతరువాత నాగ్‌పూర్‌లోని లా కళాశాలలో చదివారు. విద్యాదశనుండి ఎబివిపి కార్యకర్తగా పనిచేస్తూ గ్రామస్థాయి కార్యకర్తగా గోడలకు పోస్టర్లు అతికించే పని నుండి క్రమశిక్షణ కార్యకర్తగా పనిచేశారు. దేవేంద్ర పోస్టుగ్రాడ్యుయేషన్‌ను యం.బి.ఎ చేశారు. మెథడ్స్ అండ్ టెక్నిక్స్ ఆఫ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌పై డిప్లమోను, డియస్‌సి (జర్మన్ ఫౌండేషన్ ఫర్ ఇంటర్‌నేషనల్ డెవలెప్‌మెంట్), బెర్లిన్‌లో చేశారు.

2006లో దేవేంద్ర అమృత రణదేను వివాహం చేసుకున్నారు. వీరి కుమార్తె పేరు దివిజ, అమృత రణదే అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ యాక్సెస్ బ్యాంకులో పనిచేస్తున్నారు. రణదే రాజకీయ సంబంధంలేని కుటుంబీకురాలు. ఆమె తల్లి తండ్రులు నాగపూర్‌లో వైద్యులుగా పనిచేస్తున్నారు.

22 సంవత్సరాల దేవేంద్ర రామ్‌నగర్ వార్డులో కార్పోరేటర్‌గా తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయనాయకునిగా ఎదిగారు. 5 సంవత్సరాలనంతరం నాగ్‌పూర్ మున్సిపల్ కార్పోరేషన్ తొలి యువకుడైన మేయర్‌గా ఖ్యాతి గనించారు. భారతదేశచరిత్రలో రెండవ యువకుడైన మేయర్. 1999లో మహారాష్ట్ర స్టేట్ అసెంబ్లీకి తొలిసారిగా ఎన్నికయ్యారు. వరుసగా నాల్గుసార్లు యం.యల్.ఏగా ఎన్నికయ్యారు.2014లో లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షునిగా దేవేంద్ర ఎన్నికైనారు. మహారాష్ట్ర భారతీయ జనతాపార్టీ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికై సమర్థవంతంగా పరిపాలన సాగిస్తున్నారు.

# గుంటూరు జిల్లా బ్రాహ్మణ ఉద్యోగ,ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకమాససమారాధన





నవంబరు 9వ తేదీ ఆదివారం గుంటూరు నందు **గుంటూరు జిల్లా బ్రాహ్మణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి** (బియుఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా **కార్తీక వన సమారాధన** కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ లోని ఏకైక బ్రాహ్మణ శాసనసభ్యులు **డా॥కోన రఘుపతి దంపతులు** హాజరై బ్రాహ్మణ ఉద్యోగులందరికి తమ నంతు సహకారం, చేస్తానని తెలియజేసియున్నారు. ఈ సంర్భంగా గుంటూరు నగరంలోని ప్రముఖ వైద్యులు **"వైద్యసేవారత్న" అవార్డు** గ్రహిత **డా॥ రమణ యశశ్వి** (ఎంఎస్ (ఆర్థో)) బ్రాహ్మణ సోదరులందరూ **"సంఘటితం, సహకారం, అభివృద్ధి"** అనే ప్రధాన లక్ష్యాలతో ఈ సంఘం పనిచేయాలని, బ్రాహ్మణ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకై పోరాడటానికి అందరూ ముందుకు రావాలని, ఇప్పటికైనా మనం స్పందించకపోతే మన మనుగడ కష్టసాధ్యమౌతుందని సూచించారు.ఈ సమావేశంలో **గుంటూరు జిల్లా బ్రాహ్మణ ఉద్యోగ,ఉపాధ్యాయులు శాసన సభ్యులు కోన రఘుపతి దంపతులకు పలు పుష్పాలతో, శాలువతో ఘనంగా సన్మానించారు.** అక్టోబరు 24న **"వైద్యసేవా రత్న" అవార్డు పొందిన డా॥రమణ యశశ్వికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు**. ఈ కార్యక్రమంలో శర్మ చండీపురాణం, పలువురి ఆధ్యాత్మిక ప్రసంగాలు సభ్యులను ఉత్తేజపరచాయి, ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు డివిఎస్ సుబ్రహ్మణ్యప్రసాద్, పివిఎస్ శివన్నారాయణ, పివి భవన్నారాయణ, సాయిశివరామ్, చంద్రశేఖర్‌శర్మ, చండిశర్మ, కె.శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **సేకరణ:గుదె అనంతరామయ్య,దుర్గి**

**మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్న ఉపయోగకరమైనది మరొకటి లేదు.**

# యజ్ఞోపవీతం పుష్కరకాల ప్రస్థానంలో కష్టాల్,నష్టాల్,కోపాల్,తాపాల్

**"యజ్ఞోపవీతం"**బ్రాహ్మణ చైతన్య మాసపత్రిక ప్రారంభించి 12సంవత్సరాలయ్యింది. ఈపత్రిక నిర్వహించడంలో అనేక కష్టాలు,నష్టాలు చవిచూస్తూనే ఉన్నాము.ఎన్ని ఇబ్బందులు పడినా ధ్యేయం ఒకటే.బ్రాహ్మణుల అభ్యున్నతే లక్ష్యం. భగవంతుడు బ్రాహ్మణ జన్మనిచ్చినందుకు బ్రాహ్మణజాతికి నా వంతుగా నాకు తెలిసిన జర్నలిజం ద్వారా సేవ చేయదలచాను.

పత్రిక ప్రారంభంలో బ్రాహ్మణులకో పత్రికా? అంటూ హేళన చేసిన బ్రాహ్మణులూ లేకపోలేదు.బ్రాహ్మణేతరుల సంగతి చెప్పక్కరలేదు.**12ఏళ్ళ యజ్ఞోపవీతం ప్రస్థానంలో హైదరాబాద్‌కు చెందిన ప్రణీత్ దవలపర్స్ అధినేత కామరాజు నరేంద్ర గారు ఒక సంవత్సరం పాటు "యజ్ఞోప వీతం"పత్రికకు ప్రకటన ఇవ్వడమేగాక, దాదాపు 20మందికి పైగా చందాదారుల్ని చేర్పించారు. అంతేగాక "యజ్ఞోపవీతం"వెబ్ సైట్ స్పాన్సరర్‌గా నిలిచి, ప్రపంచదేశాల్లోని మన తెలుగు బ్రాహ్మణులందరూ ప్రతినెలా యజ్ఞోపవీతం పత్రిక చదివేలా చేశారు.యజ్ఞోపవీతం సర్వదా వారికి ఎప్పుడూ ఋణపడి వుంటుంది.**యజ్ఞోపవీతం పత్రికలో సహాయం అర్ధించే బీద విద్యార్థులకు,వైద్యసహాయం కోరేవారికి,బీద అమ్మాయి పెళ్ళిళ్ళకు తన వంతున స్పంధించి ఆయనే వారికి నేరుగా అందిస్తున్నారు. బ్రాహ్మణ అనే పదానికి అర్ధం,పరమార్ధంగా నేడు ఆయన నిలిచారు.

కోట్లకు పడగెత్తిని అనేకమంది బ్రాహ్మణులు ఆంధ్ర, తెలంగాణాలో ఉండవచ్చు.కాని జన్మ ఋణం తీర్చుకోగలిగేది కొందరు మాత్రమే.నాకు వ్యక్తిగతంగా ఈ పత్రికద్వారా సంపాదించే అవసరం లేదు.మా తండ్రిగారు ఆర్జించిన ఆస్తిని సక్రమంగా వినియోగించుకుంటే చాలు.పత్రిక జమా-ఖర్చులు వాటివరకు అవి సరిపోతేచాలు.అందుకే పత్రిక నిర్వహణపై భారం ఎక్కువ పడకుండా పత్రిక డి.టి.పి.డిస్పాచింగ్ బాధ్యతను కూడా మాకుటుంబసభ్యులే నిర్వహిస్తున్నాము. ఇష్టపడి చేసే పని ఎంతటి కష్టమైనా సంతోషంగానే ఉంటుందన్నది ప్రాక్టికల్‌గా చేస్తున్నాము.

యజ్ఞోపవీతం 2006లో రెండు పేజీలతో ప్రారంభించబడిన ఈమాసపత్రిక అనతికాలంలో40 పేజీలు,మల్టీకలర్ హంగులతో 2009నుండిఒక స్థాయికి ఎదిగింది.ఎంతో మందికి వినియోగపడుతుందనే భావిస్తున్నాము.

బ్రాహ్మణుల అభ్యున్నతికోసం,చైతన్యంకొరకు ఒకవైపు కృషిచేస్తూ,బ్రాహ్మణుల బాధ్యతలైన దేశభక్తి, హిందుత్వం,ఆస్తికత్వం,సదాచారాల సంరక్షణ,వేదాల పరిరక్షణ,శీలత కలిగి ఉండాలని యజ్ఞోపవీతం భావిస్తూ,వీటికై పరితపిస్తుంది.

పత్రిక అభ్యున్నతికి సహకరించిన వారు వేళ్ళపై నలుగురైదురు తప్ప లేరు.జాతీయ,రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నాయకులు ఎవరితోడ్పాటు లేకపోయినా పాఠకుల దేవుళ్ళ ఆశీస్సులతోనే ముందుకు సాగుతున్నాం. వేదికలపై ఉపన్యాసాలిచ్చే అనేకులు యజ్ఞోపవీతానికి వీసమెత్తైన సహకారం అందించిన వారులేరు.సహాయం అందించకపోగా ఆర్థికంగా మోసం చేసిన అనేక బ్రాహ్మణోత్తములున్నారు. వారిలో భక్తి టి.విలో కనిపించే సత్రాల పేరుతో యజ్ఞోపవీతంలో ప్రకటనలిచ్చిన వై.వి.శాస్త్రి, గాయత్రి సేవా ట్రస్టు పేరుతో యాడ్ ఇచ్చిన కొప్పరపు పద్మనాభశర్మ, గాయత్రి అగ్రహారం పేరుతో యాడ్ ఇచ్చిన ప్రభాకరశర్మ,ఉమా ప్యాకేజ్ పేరుతో యాడ్ ఇచ్చిన చిక్కిలం వివేకానంద,పెద్దమొత్తాలు కాగా, చిన్నమొత్తాలను ఎగ్గొట్టిన వారు అనేకులు ఉన్నారు.ఈ గుణపాఠంతో ఇపుడు అడ్వాన్స్‌లేనిదే యాడ్ ప్రచురించనిస్థితికి తెచ్చారు.ఇక సర్క్యులేషన్ విషయంలో సభల్లో పలువురు కలిసి మేము వంద మంది చందాదారుల్ని చేర్పిస్తాం రశీదు పుస్తకాలు ఇవ్వండి అని అనేక బ్రాహ్మణ సంఘాల వారు,బ్రాహ్మణనేతలు తీసుకెళతారు. చందాదారుల్ని చేర్పించకపోయినా ఫర్లేదు.రశీదు పుస్తకాలను సైతం తిరిగిపంపని బ్రాహ్మణసంఘ మహానేతలు ఉన్నారు.

తమ ఆర్టికల్ వేయమని కొందరు వేధిస్తారు.ప్రచురింపబడిన పుస్తకం కొనకుండా ఉచితంగా పంపమనే బ్యాచ్ కొందరు.బ్రాహ్మణ సంఘ మహానేతలు కొందరు తమ వార్తలుచూసి మురిసిపోవడం మినహా మనం పత్రిక్కి ఎంతవరకు సహకరించగలుగుతాం అంతమేర యాడ్స్ పరంగానో లేదా చందాలు చేర్పించనివారూ ఉన్నారు.మాకు మాత్రమే పిచ్చివాడిలా బ్రాహ్మణజాతి అభ్యున్నతిఅంటూ ఏదో చేయాలన్న తపనపడడం జరుగుతుంది. పలుసార్లు ఇంత కష్టపడి మనం సాధించింది ఏమిటని బాధ అనిపిస్తుంది.నాకు నేనే సమాధానపడి తిరిగి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నాను.

మనకు ప్రకటనల పరంగా సహకరించే బ్రాహ్మణులుగాని, బ్రాహ్మణ సంస్థలేవా? వ్యక్తులే లేరా?,బ్రాహ్మణుల పత్రిక కదా అని ఇతరులు ప్రకటనలు ఇవ్వరు. బ్రాహ్మణులు సహకరించరు. ఒకవేళ ఈ ముసుగులో ప్రకటనలు ఇచ్చి లబ్ధిపొందినా,ఆ ప్రకటనల డబ్బును ఎగ్గొట్టడం జరుగుతుంది.

కులంపేరు చెప్పుకోవడానికి బ్రాహ్మణులు సిగ్గుపడతారు.ఇక బ్రాహ్మణ పత్రిక ఎవరిక్కావాలండి అని కొందరి అభిప్రాయం.కొందరైతే మా అబ్బాయి/అమ్మాయి పెళ్ళికోసం యజ్ఞోపవీతం కావాలి కానీ,మన ఆచారాలు పద్ధతులు ఇతరత్రా విషయాలు మాకు ఎందుకండి అనేవారూ లేకపోలేదు.

**ఇది మన పత్రిక మన పలుకుబడితో ఒక బ్రాహ్మణుడిగా నేను ఎంతవరకు సహకరించగలనో అంతవరకు చిత్తసుద్ధిగా సహకరించాలని అనుకొనేలా పరమేశ్వరుడు వారికి ఆ మనస్సును, సంకల్పాన్ని కలిగించాలని కోరుకుంటూ... మీ - ఓరుగంటి మల్లిక్**

**నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ప్రయత్నం కొనసాగిస్తే విజయం తథ్యం.**



# చిన్న జీయ్యర్ స్వామివారే సమాధానం చెప్పాలి !


ఇటీవలి కాలంలో శ్రీవైష్ణవులు స్మార్తం వల్లెవేస్తున్నారు.వల్లెవేయడమే కాదు. స్మార్త కార్యక్రమాలకు భేషుగ్గా వెళ్తున్నారు.ఈ విషయంలో మామాలు వారికి పెద్దగా విశేషం ఏముంది? అని అనిపిస్తుంది. అయితే . . . చిన్న జీయ్యర్ స్వామి వారికి ఈ విషయం ఆయన దృష్టికి వచ్చిందో లేదో తెలియదు.వారు శైవాన్ని ద్వేషిస్తారన్న ప్రచారం చాలా ఉంది. వైష్ణవం ముద్రలు (మూడునామాలు,శంకుచక్రాల) వేయించుకున్న వారు శివాలయాలను దర్శించకూడదని,వైష్ణవ దేవాలయాలనే వారు దర్శించుకోవాలి.వైష్ణవుడ్నే విశ్వసించాలి. వారినే కొలవాలి. చిన్న జీయ్యర్ స్వామివారు వారికి ఇచ్చే సందేశం. సందేశమేకాదు ఆదేశం. చిన్న జీయ్యర్ స్వామివారు మాత్రం ప్రతి ఏడాది మానససరోవరం దర్శిస్తూ ఉంటారు. ఆయన శిష్యులు మాత్రం శివాలయాలకు వెళితే పాపంగా భావిస్తారు. శివాలయం ముందునుంచి వెళ్తున్నా వారు ఆవైపే చూడరు.

శ్రీవైష్ణవులు శైవం అలనుసరిస్తున్నా,బ్రతుకుతెరువు కోసం నవగ్రహ జపాలు,అభిషేకాలు,ఆబ్ధికాలకు భోక్తలగా వెళ్ళడం ఇటీవల ఎక్కువగా కన్పిస్తుంది. ఇది శుభపరిణామమే.దీనికి శైవులు అభ్యంతరం పెట్టరు కూడా.కాకపోతే ఇక్కడ ఒక సమస్య తలెత్తుతున్నది.శ్రీవైష్ణవులు వైష్ణవదేవాలయాలు,విష్ణు,నరసింహ, వెంకటేశ్వర,నారాయణ,హనుమాన్,రామాలయయలు ఇలాటి దేవాలయాలలో చాలా డెడికేట్‌డ్‌గా ఆ దేవాలయాన్నే నమ్ముకుని ఎల్లవేళలా దేవాలయంలోనే గడిపేవారు.ఇపుడు ఆయా దేవాల యాలు ఆఫీసుటైములా అలా అయినా ఫర్వాలేదు. ఉదయం ఒక గంట ఉండి నైవేద్యం,దీపారాధన పెట్టి వెళ్ళిపోతున్నారు వీలైతే సాయంత్రం వస్తారు.ఏదైనా పురోహిత పని తగిలితే సాయంత్రం కూడా రానిపరిస్థితి రాష్ట్రంలోని చాలా దేవాలయాల్లో జరుగుతుంది.

ప్రధాన దేవాలయాల్లో జీతం,స్కేళ్ళు వుంటాయి కాబట్టి ఉండిపోతున్నారు.రాష్ట్రంలో కొన్ని వేల దేవాలయాలుఉన్నాయి. కొన్నిగ్రామాల్లో ఒకే దేవాలయం ఉంటుంది. అర్చ కులు దొరకక ఆదేవుని ముఖ్యపండుగ రోజే దేవాలయ తలుపు లు తీస్తున్నారు.ధూపదీప నైవేధ్యాలు నిత్యం జరగడం లేదు. భక్తిపారవశ్యంలో పలువురు ఆస్తికులు కొత్తగా దేవాలయా లు నిర్మిస్తున్నా అర్చకులు దొరకక పట్టణాల్లో సైతం ఆయా దేవాలయ మేనేజిమెంటు వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.దీనిపై చిన్న జీయ్యర్ స్వామి దృష్టి పెట్టాలి.దేవాలయాల్లో నిత్యం ధూపదీప నైవేధ్యాలు జరుగకపోతే దేవాలయం ఉన్న ప్రాంతానికి అరిష్టమని భావించే ఆస్తికులం మనం.కనుక ఈ దిశగా స్వామివారు తన శిష్యులను ఆయాదేవాలయాల పూజా దికాలు నిత్యం జరిగేలా చూడాలని **"యజ్ఞోపవీతం"**విజ్ఞప్తి చేయుచున్నది.

# భక్తి టి.వి.అధినేత నరేంద్ర చౌదరి ఒక్కసారి ఆలోచించాలి!





భక్తి టి.వి.అధినేత నరేంద్ర చౌదరి **"కోటి దీపోత్సవ కార్యక్రమం"**అత్యంత వైభవోపేతంగా జరుపుతున్నందుకు వారికిధన్యవాదాలు తెలుపు కుంటున్నాం. అలాగే ఆధ్యాత్మిక చింతన పెరగడానికి ఆయన చేస్తున్న కృషి అభినందించకుండా వుండలేం.అంతేకాదు బహుశా తెలంగాణా రాష్ట్రంలోని ప్రధాన దేవాయ అర్చకులను ఆయన సన్మానించడం ముదావహం.

భక్తి టి.వి.కోటి దీపోత్సవ కార్యక్రమం ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాల తెలుగువారైన హిందువులకు ఒకగొప్ప వరం.భారీస్ధాయిలో ఖర్చుతో అన్ని హంగులతో పాటు 15రోజుల పాటు భక్తులను భక్తిపారవశ్యలో ముంచెత్తుతున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

శృంగేరి,కంచి పీఠాధిపతులు,తెలంగాణా,ఆంధ్రా,తమిళ నాడులలో ఉన్న పీఠాధిపతులు,సన్యాసులు విచ్చేస్తున్నారు.అనుగ్రహ భాష్యం చెబుతున్నారు. అయతే మనకు అతి దగ్గరలో ఉండి హిందువుల పట్ల,ఆస్తికత్వం పట్ల ఏఅన్యాయం జరిగిన వెంటనే స్పధిస్తున్న విశాఖ శారదాపీఠ అధిపతి స్వరూపనదేంద్ర ఇప్పటికి ఒక్కసారికూడా మీరు ఆహ్వానించకపోవడం శోచనీయమైన విషయం.ఆస్తికులకు పట్టుదల లేకుండా పట్టువిడుపులు ఉండాలి.ఇరువురి మధ్య జరిగిన సంఘటనను పీడకలగా భావిస్తూ,పెద్దమనసుతో ఒకరినొకరు హిందువుల్లో ఆస్తికత్వం పెంపొందించేందుకు కృషిచేయాలి.ఆందుకే నరేంద్ర చైదరొగారు వచ్చే కార్తీక దీపోత్స వాల్లోవారిని ఆహ్వానించాలని కోరుతున్నాం.


మరోముఖ్య విషయం భక్తిటి.విలో ప్రాయోజిత కార్యక్రమాల పేరుతో ప్రకటపలు ఇస్తున్న వారిపై మీరు ప్రత్యేక నిఘా పెట్టాలి.అవి ప్రాయోజిత కార్యక్రమాలని తెలియక టి.విలో కన్పించిన వారిని మేథావులుగా భావిస్తూ పలువురు మోసపోతున్నారు.ఆనందసిద్ధి కార్యక్రమం ఇచ్చే వై.వి.శాస్త్రి కాశీలోనూ,ద్రాక్షారామంలోను ఇలా అనేక చోట్ల సత్రాలు పెడ్తానని డబ్బులు దండుకొని ఆస్తికులను మోసం చేశారు.టి.వి.లో లైవ్‌లో వారు అరేంజ్‌చేసిన వ్యక్తులు ప్రశ్నలు అడగడం,వాటికి నివృర్తిని చెప్పడం అంతా బోగస్.ఇలాంటివి న్యూమరాలజి, రత్నాలు ఇలాంటివి మన భక్తి టి.విలో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. వీటివల్ల మోపోతున్న వారి సంఖ్య గణణీయంగా పెరిగిపోతుంది. వీటివల్ల తమకు ఆదాయం రావచ్చేమోగానీ, మీరు చేసే మంచి కార్యక్రమాలవల్ల వచ్చే పుణ్యం.ఇలాంటి కార్యక్రమాల వల్ల కలిగే పాపాం మీకు ఆపాదిస్తుంది. ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించి అలాంటి ప్రాయోజిత కార్యక్రమాలపై కొన్ని నామ్స్ (నిబంధనలు) పెట్టాలని ఓ ఆత్మాయునిగా,శ్రేయోభిలాషిగా మిమ్ము కోరుకుంటున్నాం.- యజ్ఞోపవీతం.

LeadsLite
ONLINE SALES / LEADS TRACKING SOFTWARE
SIMPLE AFFORDABLE CUSTOMIZABLE
GET STARTED IN 15 SEC VISIT: WWW.LEADSLITE.COM CALL: +91-9007465991

నీచులే ఇతరులను అవహేళన చేస్తారు.

నవగ్రహారాధన

# గ్రహశాంతికొరకు- ఎవరికివారు ఇవి ఆచారించవచ్చు.




గ్రహ నక్షత్రగతులను అనుకూల పరుచుకోవడానికి వాటి దుష్ప్రభావాలను దూరం చేయడానికి గ్రహారాధన ఏర్పరచబడింది. మన సంస్కారాలను (జాతకర్మ నామ కరణాదులకు) ప్రారంభించే ముందు, యజ్ఞ హోమాల ప్రారంభంలో నవగ్రహారాధన చేసి తీరాలనే నియమం ఏర్పరచబడింది. గణపతి, సరస్వతి క్షేత్రపాలకాది దేవతల ఆవాహనతో పాటు నవగ్రహాలను కూడా ఆవాహన చేసి, పూజించి తీరాలి. ఇది శాస్త్రాదేశం.

జ్యోతిష శాస్త్రం సూర్యచంద్రుల నక్షత్రాలకు అధిపతులుగా, అంగారకుణ్ణి భూమిపుత్రుడుగా, బుధుణ్ణి చంద్రుని కుమారునిగా, బృహస్పతిని దేవతల గురువుగా, శుక్రుణ్ణి రాక్షసులకు గురువుగా, శని సూర్య పుత్రునిగా, రాహు కేతువులను భూమికి ఛాయపుత్రులుగా చెప్పింది. ఈ నవగ్రహాల జీవత గమనాలను ప్రభావితం చేస్తాయి.

జ్యోతిషశాస్త్రవేత్తలు జాతకాలను పరిశీలించి పరిస్థితులను వివరించి ఫలితాలను చెబుతుంటారు. గ్రహ ప్రాతికూల్యాన్ని అనుకూల పరచుకోవడానికి పూజ ఉపాసనలను చేస్తూ దానాలు చేయాలి. దానివల్ల ఆయా గ్రహాలు శాంతించి, మనకు క్షేమాన్ని కలిగిస్తాయి.

**గ్రహ శాంతి విధానం:**

అరిష్టాలను నివారించడానికి జపదాన పూజలు చేయాలి

**1.సూర్యగ్రహ శాంతి కొరకు:** గోధుమలు, బెల్లం, ఎర్రని వస్త్రం మాణిక్యం, తామ్రపాత్ర, బంగారు, ఎర్రటి పండ్లు, ధనం, వీని దానం చేస్తే సూర్యగ్రహానికి ప్రీతి కలుగుతుంది. సూర్యునికి ఆదివారం ముఖ్యం. అలాగే సూర్యోదయ సమయంలో సూర్య ప్రీతి కరంగా హరివంశ పురాణాన్ని పారాయణ చేసుకోవాలి లేదా అర్హత గలవారితో చేయించాలి. సూర్యారాధన జరిపించాలి. గాయత్రీ మంత్రాన్ని జపం చేయించవచ్చు. మాణిక్యాన్ని ధరించాలి.

**2.చంద్రగ్రహ శాంతి కొరకు:** బియ్యం, తెల్లని గంధం, శంఖం, కర్పూరం, పాలు, పెరుగు, నెయ్యి, తెల్లని పంచెలు,, వెండి, కంచుపాత్ర, ముత్యం, తెల్లని ఇతర వస్తువులను చంద్రగ్రహ ప్రీతికంరగా దానం ఇవ్వాలి. పరమశివునికి రుద్రాభిషేకాలు చేయించాలి. సతీచంద్రపూజ, పూర్ణిమావ్రతం జరిపించవచ్చును.

**3.అంగారక గ్రహ శాంతి కొరకు:** గోధుమలు, కందులు, నెయ్యి, బెల్లం, సువర్ణం, ఎర్రని వస్త్రం, రక్తచందనం, ఎర్రటి పండ్లు, తామ్రపాత్ర, ఎర్రటి వస్తువులు అంగారక గ్రహ ప్రీతికొరకు దానం చేయాలి. అంగారకుని మంగళవారం ముఖ్యం. గ్రహ ప్రీతి కొరకు హనుమత్పూజ, శివ స్తుతి చేయాలి. పగడాన్ని ధరించాలి.

**4.బుధగ్రహ శాంతి కొరకు:** పెసలు, చక్కెర, ఆకుపచ్చ వస్త్రం, పచ్చపూలు, కర్పూరం, కంచు పాత్ర, ఏనుగు దంతాలు వీటిని బుధగ్రహ ప్రీతి కోసం దానం చేయాలి. సమయం: సూర్యోదయం, గ్రహ ప్రీతి కొరకు దుర్గాగణపతులను, బుధగ్రహాన్ని పూజించాలి.

**5.గురుగ్రహ శాంతి కొరకు:** సెనగలు, పసుపు, తేనె, పసుపురంగు వస్త్రం, ధర్మగ్రంథం, కంచు పాత్ర, సువర్ణం, తేనె, నెయ్యి, ఉప్పు, పసుపు రంగు పండ్లు, పుస్తములు వీటిని ఈ గ్రహశాంతి కొరకు దానమీయాలి. పుష్యరాగాన్ని దానం చేయుట వలన లేదా ధరించుట వలన గురుగ్రహం శాంతిస్తుంది. గురుడికి గురువారం ముఖ్యం. సమయం: సంధ్యాకాలం. గురుగ్రహ ప్రీతి కొరకు విష్ణు గురుగ్రహ పూజలు, గోసేవ, వృద్ధుల సేవ చేయాలి.

**6.శుక్ర గ్రహ శాంతి కొరకు:** బియ్యం, వెండి, శ్వేతవస్త్రం, శ్వేత చందనం, పెరుగు, చక్కెర, అలసందలు, నెయి, సుగంధ వస్తువులు వీటిని దానమీయవచ్చును. వజ్రమును ధరించాలి. శుక్రగ్రహానికి సంబంధించిన వారం శుక్రవారం. సమయ: సూర్యోదయం, శుక్ర గ్రహ ప్రీతి కొరకు లక్ష్మీ పూజ, శుక్ర గ్రహ పూజ చేయించిన మంచిది.

**7.శని గ్రహ శాఈంతి కొరకు:** నల్ల నువ్వులు, మినుములు, నల్లటి వస్త్రం, నల్లటి ఆవు, ఇనుపపాత్ర, చాకు దానమీయవచ్చును నీలరత్నాన్ని ధరించాలి. వారం: శనివారం, సమయం: సంధ్యాకాలం. శని గ్రహ ప్రీతి కొరకు శనిపూజ, భక్మరవ పూజ జరపాలి.

**8.రాహు గ్రహ శాంతి కొరకు:** మినుములు, టెంకాయ, కంబళి, కస్తూరి నూగులు – వీటిని రాహు గ్రహ శాంతి కొరకు దానం చేయాలి. అలాగే అష్టధాతు ముద్రిక, ఇనుమును దానం చేయవచ్చు. గోమేధికాన్ని ధరించాలి.రాహు గ్రహానికి సంబంధించిన వారం: శుక్రవారం, సమయం: రాత్రి. ఈ గ్రహ ప్రీతి కొరకు శివపూజ, సర్పపూజ, రహుగ్రహ పూజలు చేయాలి.

**9.కేతు గ్రహ శాంతి కొరకు:** నీలపుష్పములు, ఉలవలు, ఇనుము, మినుములు, నువ్వులు, నువ్వుల నూనె, కంబళి, కస్తూరి, టెంకాయ, కొడవలి వీటిని కేతు గ్రహశాంతి కొరకు మంగళవారం దానం చేయాలి. వినాయకుడికి, కేతు గ్రహానికి పూజలు చేయాలి.

వేదమంత్రాలతో, పురాణమంత్రాలతో బీజాక్షర మంత్రాలతో వేటితోనైనా గ్రహశాంతిక జపం చేయించవచ్చును. భక్తి, శ్రద్ధ విశ్వాసాలతో జపం చేయాలి. అప్పుడే సత్ఫలితాలు లభిస్తాయి.

***ఏ గ్రహానికి ఎంత మేర జపం చేయాలన్న వివరం,ఏ గ్రహానికి ఏ మంత్రం ఉచ్ఛరించాలో ప్రక్కపేటీలో చూడండి.*** - - - -

10వ పేజీ తరువాయి . . .

## బీజాక్షర మంత్రాలు

**సూర్యునికి :** ఓం హ్రాం హ్రీం హ్రౌం స: సూర్యాయ నమ: సంఖ్య 7 వేలు
**చంద్రునికి:** ఓం శ్రాం శ్రీం శ్రౌం స: చంద్రమనే నమ: సంఖ్య 11 వేలు
**అంగారకునికి:** ఓం క్రాం క్రీం క్రౌం సయ భౌమాయ నమ: సంఖ్య 10 వేలు
**బుధునికి :** ఓం బ్రాం బ్రీం బ్రౌం స: బుధాయ నమ: సంఖ్య 9 వేలు
**గురునికి:** ఓం గ్రాం గ్రీం గ్రౌం స: గురవే నమ: సంఖ్య 19 వేలు
**శుక్రునికి:** ఓం ద్రాం ద్రీం ద్రౌం సన శుక్రాయ నమ: సంఖ్య 16 వేలు
**శనికి:** ఓం ప్రాం ప్రీం ప్రౌం స: శనైశ్చరాయ నమ: సంఖ్య 23 వేలు
**రాహువుకు:** ఓం భ్రాం భ్రీం భ్రౌం స: రాహవే నమ: సంఖ్య 18 వేలు
**కేతువుకు:** ఓం స్రాం స్రీం స్రౌం స: కేతవే నమ: సంఖ్య 10వేలు
కేతువుకు దీనితోపాటు మృత్యుంజయ మంత్ర జపం చేయాలి

## నవగ్రహ యంత్రము

ఓం హ్రీం రాహవే నమ:
ఓం హ్రీం సూర్యాయ నమ:
ఓం హ్రీం శుక్రాయ నమ:
ఓం హ్రీం భౌమాయ నమ:
ఓం హ్రీం గురవే నమ:
ఓం హ్రీం శనైశ్చరాయ నమ:
ఓం హ్రీం బుధాయ నమ:
ఓం హ్రీం కేతవే నమ:
ఓం హ్రీం సోమాయ నమ:

## నవగ్రహ దోష నివారణకు 22హోమ సమిధలు

**రవి**గ్రహ దోష నివారణకు **"జిల్లేడు"**
**చంద్ర**గ్రహ దోష నివారణకు **"మోదుగ"**
**కుజ**గ్రహ దోష నివారణకు **"చంద్ర (ఖదిర)**
**బుధ** గ్రహదోష నివారణకు **"ఉత్తరేణీ"**
**గురు**గ్రహ దోష నివారణకు **"రావి"**
**శుక్ర** గ్రహ దోష నివారణకు **"మేడి"**
**శని** గ్రహ దోష నివారణకు **"జమ్మి'**
**రాహు**గ్రహ దోష నివారణకు **"గరిక"**
**కేతు**గ్రహ దోష నివారణకు **"దర్భ"**

## అర్చకుడు ఎలా ఉండాలి?



శ్లో॥ **అర్చకస్య తపోయాగాత్**
**అర్చక స్వాతి శాయనాత్**
**ఆభిరూప్యాచ్చ చింతానాం**
**దేవస్సాన్నిధ్య మృచ్ఛతి**

**తాత్పర్యము:** అర్చకుని యొక్క తపస్సు, యోగము, వినయము, భక్తి ప్రపత్తులు, ఆచారము, మంత్ర సౌష్ఠవములు వలన దేవతా విగ్రహములు **"దైవసాన్నిధ్య శక్తి"** కలిగి లోకానుగ్రహము కరుణించగలవు – **మనుస్మృతి**


## 48గదుల వృద్ధాశ్రమం డిసెంబరు 11వతేదీన ఒంగోలులో ప్రారంభం?



ఒంగోలు బ్రాహ్మణ సేవాసమితి,బ్రాహ్మణ వయో వృద్ధుల సంక్షేమ సమితి వారు సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన **ఐదు అంతస్తు వృద్ధాశ్రమ భవనము** పూర్తి అయినది. **48 గదులతో 1 కోటి యాభైలక్షల రూపాయలు ఖర్చులతో నిర్మించబడిన ఈ వృద్ధాశ్రమ భవనము 24 మంది బ్రాహ్మణ వృద్ధులకు, 20 మంది బీద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపయోగపడును.** లాంఛనముగా ఈభవనమును సిద్ధేశ్వరపీఠాధిపతులు, కుర్తాళం, సిద్ధేశ్వరానంద భారతీ స్వామివారు, ఫిబ్రవరి 28న ప్రారంభోత్సవము చేసినప్పటికిని చిన్నచిన్న పనులు పూర్తి కానందున దీనిని ఉపయోగము లోనికి తీసుకుని రాలేదు.డిసెంబరు 11న ఈ భవనమును సమాజ సేవకు అంకితము చేయనున్నట్లునిర్వాహకులు తెలిపారు.**వివరాలకు:సెల్:9705456900.** (చీమలర్తి)

## నోబుల్ పొందిన బ్రాహ్మణజాతిరత్నాలు!

ప్రపంచంలోకెల్లా అత్యున్నత పురస్కారం మైన నోబుల్ బహుమతి ముగ్గురు భారతీయులు నలుగురు కాగా, వారిలో ముగ్గురు బ్రాహ్మణులే కావడం విశేషం కదా!



రవీంద్రనాథ్ ఠాగూర్ (సాహిత్యం)



సి.వి.రామన్ (భౌతిక శాస్త్రం)



కైలాస్ సత్యార్థి (శాంతి)

## భారతరత్న పొందిన బ్రాహ్మణ రత్నాలు

మన దేశంలో అత్యున్నతమైన పురస్కారం అయిన "భారతరత్న" అవార్డు అందుకున్న **43 మందిలో 21 మంది** (అంటే దాదాపు సగం మంది) మన బ్రాహ్మణులే! ఈ పురస్కారం అందుకున్న మొదటి ఎనిమిది మంది మనవారే కావడం విశేషం! సర్వేపల్లి రాధాకృష్ణన్, చక్రవర్తుల రాజగోపాలాచారి, సి.వి.రామన్, డా.భగవాన్ దాస్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, జవహర్‌లాల్ నెహ్రూ, గోవింద్ వల్లభ్ పంత్, ధోండో కేశవ కార్వే, పాండురంగ వామన్ కానే, ఇందిరాగాంధీ, వి.వి.గిరి,ఆచార్య వినోభాభావే, రాజీవ్ గాంధీ, మొరార్జీ దేశాయి, ఎం.ఎస్.సుబ్బులక్ష్మి, పండిట్ రవిశంకర్, గోపీనాథ్ బొర్థోలాయి, లతామంగేష్కర్, పండిట్ భీమ్సేన్ జోషి, సచిన్ టెండుల్కర్, సి.ఎన్.ఆర్.రావ్‌లు ఉన్నారు. **కర్టసీ: మనతెలుగుబ్రాహ్మణులు,ఫేస్‌బుక్.**

**జరిగినదానికోసం బాధ, జరగనున్నదానికోసం భయం లేకుండా, జరుగుతున్న పనిపై శ్రద్ధ ఉన్నవాడే ఉత్తముడు.**

# హైదరాబాద్‌లో ఘనంగాజరిగిన కార్తీకవన సమారాధన



హైదరాబాద్‌లోని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో దశమవార్షిక కార్తీక వన సమారాధన బ్రాహ్మణ సమ్మేళన పండుగ నవంబరు 2వ తేదీన శ్రీజయనామసంవత్సర కార్తీక శుద్ధ దశమి ఆదివారము నాటి భారత ప్రధాని పి.వి.నరసింహారావు ప్రాంగణం (కాలమహనుమంతరెడ్డి గార్డెను, బచ్చుపల్లి) నందు కన్నులపండుగగా జరిగింది. సుమారు 10వేల మంది బ్రాహ్మణులు, బ్రాహ్మణ ప్రముఖులు, బ్రాహ్మణ శ్రేష్ఠులు పాల్గొన్న ఈ బ్రాహ్మణ సమ్మేళనం ఆ రోజు ఉదయం 6 గంటలకు మహాగణపతి పూజ, పుణ్యావాచనము 365 పార్థివలింగాలను మహాలింగార్చన, సామూహిక శ్రీరామాసహిత సత్యన్నారాయణ వ్రతము, గోపూజ తులసీపూజ, సుహాసినీ పూజా, బిల్వార్చన, తదితర పూజాకార్యక్రమములను నిన్నుకంటి శ్రీనివాసశర్మ (పురోహిత సార్వచేను) నేతృత్వంలో జరిగాయి. 10.30 గంటలను మహా నివేద తీర్థ ప్రసాద వితరణ జరిగినది. తదుపరి వేదిక మీద **పౌరాణిక బ్రహ్మ డా॥నోరి నారాయణమూర్తి, పద్యభారతి చదలవాడ లక్ష్మీనర్సింహరావులచే ప్రవచనములు జరిగినవి.** అనంతరం జిజ్ఞాసులైన బ్రాహ్మణ పిల్లలు వారి సంగీతంతో ఆనందపరిచారు. ఇంకొక ప్రక్క **రంగావఝుల రాధాకృష్ణ, మాచిరాజు నేతృత్వంలో పిల్లలను ఆటల పోటీ నిర్వహించి, సాయంత్రం ప్రముఖులతో బహుమతి ప్రధానం గావించారు.** ఒక ప్రక్క పంక్తి భోజనంలో కార్తీక మాస సమారాధన జరిగింది. వేలాది మంది బ్రాహ్మణులు ఒకచోట కలసి, మెలసి భోజనం చేయటం చాలా ఆహ్లాదకరంగా ఉంది. ఇంకొక ప్రక్క ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్రాహ్మణ శ్రేష్టులు ఆంతరంగిక చర్చను నిర్వహించారు. ఈ చర్చను **చెరువు రాంబాబు** నిర్వహించారు. తదుపరి బ్రాహ్మణులనుద్దేశించి జరిగిన దశా,దిశా,నిర్దేశన మహాసభకు **ఆహ్వాన సంఘ అధ్యక్షులు కామరాజు నరేంద్ర ఎండి ప్రణీత్ డెవలపర్స్ స్వాగతోపన్యాసంలో ఆ సభ ప్రారంభమయినది.**అంతకుముందు **సమాఖ్య ప్రధాన కార్యదర్శి వుద్దపల్లి శ్రీనివాస ప్రసాద్ ఆహుతులను వేదిక మీదకు ఆహ్వానించారు. సమాఖ్య అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి, పార్టీ బ్రాహ్మణుని అనుబంధ విభాగం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘమునను కూడా అధ్యక్షుడైన వేమూరి ఆనందసూర్య అధ్యక్షత వహించారు.**

సమాఖ్య గౌరవాధ్యక్షులు **పూర్వ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కరణం అరవిందరావు,** ముఖ్యఅతిధిగా విచ్చేసిన **వైఎస్ఆర్‌సిపి గౌరవ శాసనసభ్యులు కోన రఘుపతి, ప్రత్యేక అతిథులు బి.జె.పి., శాసనసభ్యులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బిజేపి జాతీయ నాయకులు ఎన్.రామచంద్రరావు కేంద్ర క్యాబినేట్ ర్యాంక్ కలిగిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ సర్వే డా॥ స్వర్ణ సుబ్బారావు, నాటి బ్రహ్మగర్జన కన్వీనర్ సర్వేపల్లి వెంకటేశ్వరరావు (ఎస్‌వి రావు)వి.సుధాకర్ తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సి.ప్రభాకర్‌రావు పాకాల్ ఇంజనీర్స్, గొల్లపూడి రవికుమార్. బిహెచ్ఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కృష్ణన్, మాజ ఎసిడి చంద్రమౌళి, బిహెచ్ఇఎల్‌డిఎఇడి, లక్ష్మీవాసుదేవరావు, తిమ్మరాజు రాధాకృష్ణ, బిజెపి నాయకులు బండారు విశ్వేశ్వరరావు,** తదితరులు మహాసభనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా **సమాఖ్య అధ్యక్షులు వేమూరి ఆనంద్‌సూర్య బ్రాహ్మణులను 10 శాతం ప్రత్యేక రిజర్వేషన్స్ (నాడు పి.వి.నరసింహరావు, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ప్రత్యేక రిజర్వేషన్‌ను) కల్పించాలని భారత ప్రధాని నరేంద్రమోడినీ కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ప్రత్యేక విశిష్ట అతిథిగా విచ్చేసిన తమిళనాడు బ్రాహ్మణ సమాఖ్య (తాంబాస్ అధ్యక్షులు యన్.నారాయణన్ బలరుపరుస్తూ) దేశవ్యాప్తంగా బ్రాహ్మణులను 20 శాతం, రాష్ట్రాల పరిధిలో 10 శాతం కావాలని వారు డిమాండ్ చేశారు.** ఈ తీర్మానాన్ని వేలాది మంది బ్రాహ్మణులు తను హర్షామోదాలలో బలపరిచారు. **గౌరవ కోర్ కమిటీ సభ్యులు యం.వి.శాస్త్రి వేంపాటి వేంకటనారాయణ, కెకెబిఎ శర్మ, అన్నదానం సత్యనారాయణమూర్తి, పొదిలి సోమయాజులు** తదితరులు పాల్గొన్నారు. **సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరి ఐఎస్ రమేష్‌కుమార్, కోశాధికారి, ఉపాధ్యాయులు పేరేశ్వరసోమయాజులు** మొత్తం ఇతర కమిటి సభ్యులలో సమన్వయంతో కార్యక్రమం జరిగింది. ఈ మహాసభానంతరం నాటి ప్రత్యేక ఆకర్షణ **మైనంపాటి శ్రీరామచంద్ర (శ్రీరామ్) ఇండియన్ ఐడల్ 5, ప్రవి, దామినిలతో ప్రత్యేక సంగీత విభావరి జరిగింది.** సుమారు 5 గంటల నుంచి 6.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది బ్రాహ్మణులు ఆనందించారు. ఆనాటి దశమి వార్షికోత్సవం సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, **తపోవనం అగ్రహారం ఆధ్వర్యంలో 10 మందికి లక్కిడిప్ ద్వారా గోల్డ్ కాయిన్స్** ఇవ్వటం జరిగింది. **తపోవనం అగ్రహారం అధినేత మునిపల్లె శ్రీనివాస్ ఈకార్యక్రమం నిర్వహించారు. –వేమూరి ఆనందసూర్య,హైదరాబాద్.**

మనుషులు మారవచ్చు, తరాలు మారవచ్చు కాని జాతి అన్నది నిరంతరం ఉంటుంది – జవహర్‌లాల్ నెహ్రూ





# ఆధ్యాత్మ రామాయణం




–శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గత సంచిక తరువాయి

**రామపట్టాభిషేకము**



శ్రీమహాదేవుడు పార్వతితో ఇట్లనెను – ఏకాంతముగా కూర్చున్న దశరథ మహారాజుకు ఒక సదాలోచన తోచెను. కులగురువగు వశిష్టుల వారిని పిలిపించి, గురుదేవా! పౌరులు, వేదపండితులు, వాణిజ్యవేత్తలు, మంత్రివర్యులు శ్రీరాముని, బహు విధములుగా ప్రశంసించు చున్నారు.నేనా వృద్ధుడనైతిని, రాజ్యభారము మోయలేనన్న అభిప్రాయం కలుగుచున్నది. కావున సర్వగుణ సంపన్నుడు, సర్వామోదకుడు, రాజీవ నేత్రుడగు శ్రీరామున్ని రాజ్యాభిషిక్తుణ్ణి చేయుదును.కుమారులందు అతడు జ్యేష్ఠుడు. భరతుడు శత్రు ఘ్నునితో సహా మేనమామ ఇంటికి వెళ్ళినాడు. వాడు తిరిగి వచ్చుటకు చాలా సమయమూ, ఆలస్యమూ అగును.


శ్రీరామునికి రాజ్యాభిషేకము చేయవలెనని నా మనస్సు తహతహలాడుచున్నది. రేపటి దినముననే రాజ్యాభిషి క్తుణ్ణి చేసెదను. అనుమతించుడు.**“ మునివర్యా, అభిషేకమునకు వలయు సామాగ్రిని సిద్ధపరచండి, రామునికీ వార్త ముందుగా తెలియచెప్పండి”** అంటూ మంత్రి సుమంతుణ్ణి పిలిచి రేపు ఉదయమే రాముణ్ణి యువరాజుగా అభిషిక్తుణ్ణి చేయనున్నాను. నగరం నలుమూలలా వర్ణ పతాకములతో అలంకరించండి. బంగారంతో ముత్యములు పొదగబడిన అత్యద్భుత ద్వారము లను శోభిల్లులాగున ఏర్పాటు చేయండి. వశిష్ట మహర్షి చెప్పిన వన్నిటినీ హర్షముతో **“అట్లే”** ఏర్పాట్లు చేయగలను. **మహ మునీంద్రా! నేనేమి చేయవలెనో ఆజ్ఞాపించుడు.** అనగా వశిష్టుల వారిట్లు చెప్పిరి. రేపు ప్రాత:సమయమున మధ్య ద్వారము వద్ద సువర్ణ భూషణాలంకృతులైన పదహారు మంది కన్యలు నిలుచుని ఉండవలెను. సువర్ణ రత్నాదులతో అలంకరింపబడి, ఐరావత కులమునందు జనించిన నాలుగు దంతముల ఏనుగును తీసు కుని రావలెను. వేలకు వేల సువర్ణ కలశములుతో సకల తీర్థము ల తెప్పించవలెను. నూతనమైన మూడు వ్యాఘ్ర (పులి) చర్మము లను సింహాసనము పై పరచవలెను. రత్నమణి దండయుతమైన శ్వేత ఛత్రము (తెల్లటి గొడుగు), అనేకానేక దివ్య మాలాంబ రాలు, దివ్యాభరణములు తెప్పించవలెను. సంస్కారవంతులైన మునిజనం దర్భహస్తులై నిలిచి ఉండవలెను. పలువురు నాట్య కత్తెలు, గాయకులు, వేణువు మున్నగు వాయిద్య కోవిదులు దశరథ మహారాజు ప్రాంగణమున నృత్యగీతాదులను కొనసా గించవలెను. రథగజతురగ పదాతులతో కూడిన చతురంగ బలాలూ ఆయుధములు ధరించి ప్రాకారము వెలుపల నిలిచి ఉండవలెను. నగరం నందు దేవాలయములన్నిటిలో నైవేద్య ములతో పూజాదికములు జరుగవలెను. రాజులందరూ కానుకలతో తరలి రావలెను. మంత్రివర్యుడైన సుమంత్రునికీ విధముగా ఆజ్ఞనిచ్చి వశిష్టమహర్షి రథారూఢుడై స్వయముగా శ్రీరాముని మందిరమునకు బయలుదేరెను. మూడు కక్ష్యలు దాటి శ్రీరామ భవనమును వశిష్టుడు ప్రవేశించెను. రఘువంశ రాజగురు వగుటచే వశిష్ట మహామునిని ఎవ్వరూ ఆపలేదు. నిరాటం కముగా ముందు వార్త తెలుపకపోయిననూ వశిష్టుడు లోనికేగెను.

ఈ రాకను గని శ్రీరామచంద్రుడు ముకుళిత హస్తుడై వశిష్టుని కెదురేగి, ఉచితాసనము చూపించి, భక్తిపూర్వకముగా నమస్కారం చేసెను, సీతాదేవి స్వర్ణ పాత్రలో మంచినీటిని తీసుకుని రాగా, రత్న సింహాసనమున ఆసీనుని చేసి, వశిష్టుని పాదాను శ్రద్ధాభక్తులతో కడిగి, ఆ మహర్షి పాదతీర్థమును శ్రీరాముడు తనపై చల్లుకుని, సీత శిరముపై చల్లి – మునీంద్రా మీ పాదతీర్థమును శిరస్సున చల్లుకొనుటతో ధన్యు డనైతిని అనగా వశిష్టువారు రామా! నీ పాదతీర్థమును శిరమును చల్లు కుని శంకరుడు ధన్యతనొందెను, నా జనకుడు బ్రహ్మ నీ పాదతీర్థము సేవించి పాపహరణం చేసుకొనెను, ఈనాడు నీవు గురువు పట్ల ఎట్లు వ్యవహరింపవలెనో తెలుపుటకే నీవీ రీతిని చేసి సంభాషించుచున్నావు. భువిలో నీవు లక్ష్మీదేవితో అవతరించిన విష్ణుడవని నేను బాగుగా ఎరుగుదును. రామా – దేవతల కార్యము నెరవేర్చుటకు, భక్తుల భక్తిని ఫలింపచేయుటకు రావణుని సంహరించుటకూ నీవు అవతరించితివని నేనెరుగుదును. అయినను దేవకార్యము సిద్ధించుట కొరకే నేను ఈ రహస్యమును ఏ సమయమునా బహిర్గత పరచను. రామా! నీవు మాయను ఆశ్రయించి కార్యములు చేయుచున్నావు. తదనుగుణంగానే నేనును. నీవు శిష్యుడవు,. నేను గురుడను అను రీతిని వ్యవహరిం చుదును.

రామభద్రా నీవు గురువులకు గురుడవు, పితృగణములకు పితామహుడవు. నీవు అంతర్యామివి. బొమ్మలవాడు తోలుబొమ్మను ఆడినట్లు నీవీ జగత్తును ఆడించుచున్నావు. వాక్మనసులకు అందని వాడవు. శుద్ధ సత్త్వమయమగు దేహము ధరించి, యోగమాయతో కూడి లోకమున మానవుని వలె భాసించుచున్నావు. రామా! బ్రహ్మదేవుడు ఇత:పూర్వము ఇక్ష్వాకు వంశము నందు పరమాత్మ రామునిగా అవత రించునని నాకు తెలిపియున్నాడు. అందువలన రామా! నీతో గురుశిష్య సంబంధం కలుగు కోరికతో ఈ ఆచారత్వము వమించినితిని. నేటికి నా కోరిక నెరవేరినది. నీవు గురుఋణ విముక్తుడవగుదువేని మీ యధీనము నుండి సర్వలోక మోహిని యగు మహామాయ నన్ను ఆవహింపకుండునట్లు గాలింపుము.

రామా! రఘువంశ సోమా! ప్రసంగ వశమున ఈ విషయము

మిగతా ప్రక్క పేజీలో . . .



13వ పేజీ తరువాయి . . .


ముచ్చటించితిని. ఈ రహస్యములను నేనెచటను పలుకబోను. రామా! దశరథ మహారాజు నీకు రేపు రాజ్యాభిషేకము చేయుచున్నారన్న వార్త తెలుపుటకు పంప బడితిని. నేడు నీవు సీతాసమేతుడవై ఉపసించి, శుచివై, ఇంద్రి య నిగ్రహంతో భూశయనం చేయవలెను, నేనిక రాజసన్నిధికి వెళ్లుచున్నాను. రేపటి ఉదయమున నీవు సంసిద్ధుడవు కాగలవు అని తెలిపి రాజపురోహితుడగు వశిష్టుడు రధము నధిరోహించి వెడలెను.

అంతట శ్రీరామచంద్రుడు లక్ష్మణుని జూచి చిరు మందహాసంతో లక్ష్మణా! రేపు నాకు యువరాజ పట్టాభిషేకం జరుగనున్నది. నేను పదవియందు కేవలము నిమిత్త మాత్రునిగా ఉందును, అందు కర్తవు, భోక్తవు నీవే! నా బహి: ప్రాణము నీవే! ఇందు విశేషముగా ఆలోచించ పనిలేదు. అని చెప్పి, రాజగురువు వశిష్టులు వారు చెప్పిన రీతిని శ్రీరాముడు సీతా సమేతుడై ఉపసించి, భూశయనం చేసెను.

వశిష్టుడు దశరథునికి తాను చెప్పిన దంతయు రాము నికి చెప్పితినని చెప్పెను. వీరిరువురి సంభాషణమును ఒకడు చెవినిగని నగరమంతయూ దప్పుకొట్టినట్టు చాటించెను.

కౌసల్య సుమిత్రా దేవిలకు సహితమూ ఎరింగించెను., వారిరువురి ఆనందమునకూ అంతేలేదు. ఆ వార్త తెచ్చిన వారికి మెడలోని మారము కానుకగా యిచ్చిరి. పుత్రవాత్సల్యముతో కౌసల్య రామచంద్రుని అభీష్టసిద్ధికి లక్ష్మీపూజ చెసెను. దశరథ మహారాజు సత్యమూర్తియని, చేసిన వాగ్దానమును పాటించు వాడని ప్రసిద్ధి కలదు. కౌసల్యకు మరొక సందేహం కూడా కలిగినది. కైకకు వశవర్తియైన కాముకుడు. ఏ విఘ్నమూ కలుగ కుండునటుల ఆమె దుర్గాదేవిని పూజించెను. అదే సమయమున దేవతలు సరస్వతీదేవిని ప్రార్థించడంతో బాటూ ఆమెను ప్రేరే పించి – దేవీ వాణీ! నీవు యిప్పుడే అయోధ్యా నగరానికేగవలెను. బ్రహ్మదేవుని ఆజ్ఞగా రామచంద్రుని రాజ్యాభిషేకమును నీవెట్టి విధముగానైననూ భంగము కల్పించవలెను. అవశ్యముగ మీరీ పనిని చేయవలెను. ముమ్ముందుగా మందరలో, అనన్తరం కైకలో ప్రవేశించి, విఘ్నము ఏర్పడిన తరువాత గానీ మీరు బ్రహ్మలోక మునకు రావలదు – అని ప్రార్థనాపూర్వకంగా అభ్యర్ధించిరి. సరస్వతీదేవి వారికట్లే అగునని అభయమిచ్చినది.

గూనిదైన మందర అయోధ్యా నగరమున జరుగుచున్న కోలాహలము, జనులందరిలో మందహాసమూ చూచినది. నగరమంతా తోరణములతో రంగురంగుల పతాకములతో హర్ష దాయకముగా నుండుట చూచి అక్కడ ఉండువారిని ప్రశ్నించి నది. మహారాణి కౌసల్య బ్రాహ్మణులకు వివిధ వస్త్రాభరణ ములెందుకు కానుకగా యిచ్చి పంపుచున్నది. ఈ వేడుకలకు కారణమేమని అడుగగా – అమ్మా! రేపు కల్యాణధాముడైన రామునికి రాజ్యాభిషేకము .రుగుచున్నది. ఆ కారణమున అయోధ్య అంతటనూ మందహాసమూ, ఉత్సవపుటుత్సామమూ జరుగుచున్నది యని అతడు చెప్పగా – మందర చిటపట చూస్తూ, పరుగు పరుగున అడుగులు వేస్తూ, ఏకాంత శయ్యపై ప్రశాంతంగా ఉన్న కైకేయ మందిర ఉపరి భాగము నున్న శయ్యామందిరమునకు వెళ్ళి – **"దురదృష్టవంతు రాలా! నీవు ప్రశాంతంగా యెట్లుండ కలుగుతున్నావ్, సుఖనిద్ర ఎటుల పటుచున్నది. నీకు సౌందర్యవతినన్న గర్వము తక్క మరొకటి తెలియదు. దశరధమహారాజు రేపు రామునికిరాజ్యా పట్టాభిషేకము చేయుచున్నాడు. నీ వీ విషయము ఎరుగవా?** అని ప్రశ్నించగా కైకేయి ఆనందకందితయై లేచి – ఎంత మంచి శుభవార్త చెప్పితివే మందరా! అంటూ మెడలోని రత్నహారమును తీసి మందర కీయగా – ఇది మిక్కిలి శుభవార్త కదా – ఆపద వచ్చినా ఆనందంటి వేమి? రాముడు నాకు భరతుని కన్నా అత్యంత ప్రియుడు. మధుర భాషి, మృదుభాషి, కౌసల్యతో సమానముగా నన్ను సేవించువాడు. మూర్ఖురాలా! నీకు రాముని వలన భయమేమి కలిగినది తెలుపుము అన్నది. **మిగతా వచ్చే సంచికలో . .**



10వ శతాబ్దానికి చెందిన 6అడుగుల గణేశుడి విగ్రహాన్ని చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్‌జిల్లాలో ఢోల్కల్‌పర్వతంపై ఒక పాత్రికేయుడు సెప్టెంబరులో కనుగొన్నట్లు పురావస్తుశాఖ ప్రకటించింది.


**ఇంటర్‌నెట్‌లో వివాహప్రకటన**

**మీ అబ్బాయి/అమ్మాయి వివాహ ప్రకటన 3నెలలపాటు కేవలం రూ.1050మాత్రమే.వివరాలకు 9966250595ను సంప్రదించండి!**



యజ్ఞోపవీతం ఆత్మీయులుగా మీరు మీ బంధువులను,స్నేహితులను "యజ్ఞోపవీతం" చందాదరులుగా కనీసం ముగ్గుర్ని అయినా చేర్పించండి !


**Brahmin**



**"Lokaha Samastaha Sukhino Bhavanthu"**

**Any Human who lives for this statement is a BRAHMIN**

# తెలంగాణాలో దేవాలయాలను పూర్వ వైభవం

**తెలంగాణా వార్తలు**

**హైదరాబాద్:** ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన తెలంగాణ దేవాలయాలకు పూర్వ వైభం తీసుకువస్తానని **రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్** స్పష్టం చేశారు. వాటి పునరుద్దరణ సర్కారు ధ్యేయమని ప్రకటించారు. ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. కరుడుగట్టిన కమ్యూనిస్టులను సైతం యజ్ఞాల్లో కూర్చోబెట్టిన ఘనత కేసిఆర్‌దని అన్నారు. శాసన సభలో నవంబర్ 15వ తేదీ ప్రశ్నోత్తరాల సమయంలో అన్ని పార్టీలకు చెందిన పలవురు, సభ్యులు తమ పరిధిలోని దేవాలయాలు నిరాధరణకు గురవడంతో పాటు, ప్రధానంగా అర్చకులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటుదేవాలయా భూములు కూడా అన్యాక్రాంతమవుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. **వీటిపై మంత్రి ఈటెల సమాధానమిస్తూ...** అర్చకుల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలు ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. **రూ.50 కోట్లు అంతకు మించి అయినా సరే అర్చక నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.** సమైక్య ప్రభుత్వ హయాంలో గోదావరి పుష్కరాలుంటే రాజమండ్రి, కృష్ణా పుష్కరాలంటే విజయవాడ అనేటట్లు చేశారని, కాని తెలంగాణ ఉద్యమ సమయంలో మనమే డబ్బులు కూడబెట్టుకొని ధర్మపురి నియోజకవర్గంలో ఘనంగా గోదావరి పుష్కరాలను నిర్వహించాం. **ఉద్యమంలో భాగంగా నిర్వహించిన సకల జనుల సమ్మెలో ఎమ్మార్వో కార్యాలయాలు, బడి గంటలతోపాటు గుడి గంటలు కూడా బంద్ చేసిన చరిత్ర మన అర్చకులదని, ఏపి విచ్ఛిన్నమస్తు.. తెలంగాణా ప్రాప్తిరస్తు అని అర్చకులు దీవించారు అని గుర్తు చేశారు.** ఈ బడ్జెట్‌లో **యాదగిరిగుట్ట అభివృద్ధికి రూ.130 కోట్లు కేటాయించడం, ఇదే కాకుండా భద్రాచలం రాములవారి గుడి, కరీంనగర్ కొండగుట్ట జయన్న, వేములవాడ రాజన్న ఇలా అన్ని ఆలయాలు కూడా అభివృద్ధి చేస్తాం అన్నారు.**

### అర్చకులను ఆదుకుంటాం

1997లో సుప్రీంకోర్టు అర్చకులకు నిధి ఏర్పాటు చేయాలని ఆదేశిస్తే. జీవో 564ను అదే ఏడాదిలో జారీ చేశారు. కాని దానిని 2002లో అమలు చేశారు. అర్చకులకు నెలకు రూ.1500, ధూప, దీప, నైవేద్యాలకు నెలకు రూ.వెయ్యి ఇస్తున్నారు. కాని వి ఏ మాత్రం సరిపోవు. సి.జీఎఫ్‌కింద ఇచ్చే నిధులు కూడా సరిపోవు ఆలయాలకు వేల కోట్ల విలువైన భూములున్నాయి వాటి లీజు మొత్తం కూడా రూ.200-300 మాత్రమే ఉన్నాయి. అందుకే వీటన్నింటినీ పూర్తిస్థాయిలో సమీక్షించి, ఆలయాల ఆదాయాన్ని పెంచాల్సిన అవసరముంది..ఇప్పటికే **అర్చకుల కుటుంబాల్లో కుమార్తె వివాహానికి గతంలో రూ.80 వేలు ఇస్తే దాన్ని రూ.లక్ష చేసాం. కుమారుడి వివాహానికి రూ.40వేలు ఉండగా చెల్లెలు ఉన్నట్లయితే వారి వివాహానికి రూ.30వేలు అర్చకుడిసొంత వివాహమైతే రూ.25వేలు ఇచ్చేవారు. కాని వీటిని కూడా రూ.లక్షకు పెంచాం. మెడికల్ రియంబర్స్‌మెంట్ గతంలో రూ.75వేల ఉంటే రూ.లక్షలకు పెంచాం. ఒకవేళ ఇంతకంటే ఎక్కువ అయితే హై కమిటీ పరిశీలించి, మంజూరు చేయాలని నిర్ణయం కూడా తీసుకుంటాం. పిల్లల చదువులో భాగంగా ఉపనయనానికి రూ.10 వేలుంటే దానిని 25వేలకు పెంచాం. 2, 6 సంవత్సరాలకు ప్రవేశ పరీక్ష పాసైతే రూ.25వేలు ఫిక్సడ్ డిపాజిట్ చేసేవారు, ఇందులో ఇప్పుడు 50 శాతాన్ని నగదురూపంలో ఇచ్చి మిగిలినదాన్ని ఫిక్సడ్ డిపాజిట్ చేసేలా నిర్ణయం తీసుకున్నాం. అర్చకుల నెలసరి జీతం రూ.5వేలు గాని, 12,500లు గాని ఉంటే వారి పిల్లలకు వృత్తి విద్యా రుణం కింద రూ.25వేలు ఇచ్చేవారు దాన్ని రూ.35వేలకు పెంచాం. ఇంజనీరింగ్‌లో 5వేలు, మెడిసిన్‌లో 2వేలు లోపు ర్యాంకు వచ్చిన పిల్లలుంటే వారి హాస్టల్ ఫీజులన్నింటికి ప్రభుత్వం భరిస్తుంది అని వివరించారు.**

## రూ.50 కోట్ల కంటే ఎక్కువతోనే అర్చక నిధి

**రూ.50 కోట్లతో అర్చక నిధిని ఏర్పాటు చేస్తామని టీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పామని, ఇప్పుడు అంతకు మించిన మొత్తంతోనే నిధిని ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రి సభలో ప్రకటించారు.** ప్రస్తుతం పూర్తి సమాచారం లేదని, ఇకముందు సమగ్ర సమాచారాన్ని తెప్పించుకొని మరిన్ని వివరాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఆలయ భూములు అనేకచోట్ల అన్యాక్రాంతమయ్యాయని కొన్నిచోట్ల వ్యవసాయానికి లీజుకు ఇచ్చారని వీటన్నింటిపై ఒక కమిటి వేసి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. లీజు మొత్తాన్ని బహిరంగ మార్కెట్ రేటుకు అనుగుణంగా పెంచడంతో పాటు, ఆలయాలకు ఇతరత్రా అదాయాన్ని పెంచే మార్గాలు చూస్తామన్నారు. వీటిపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించిన తర్వాత ప్రభుత్వ విధి విధానాలను రూపొందిస్తామన్నారు. **ధూప, దీప నైవేద్యాలకు నిధులను ఇవ్వడంతో పాటు అవసరమైనపుడు దేవాలయాలు పునరుద్ధరణకు సర్వ శ్రేయో నిధి నుంచి నిధులు కూడా సమకూర్చుతామన్నారు** అర్చకులకు ట్రజరీ ద్వారా జీతాల చెల్లింపు విషయం ప్రభుత్వ పాలసికి సంబంధించినది ఆయినందున దీనిపై సీఎంతో మాట్లాడి, సమీక్ష చేస్తామన్నారు. **సేకరణ: దోర్భల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్**

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**

సత్యంకోసం దేన్నయినా త్యాగ చేయవచ్చు కాని, దేనికోసమో సత్యాన్ని త్యాగం చేయరాదు - స్వామి వివేకానంద






# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

**639.**<u>పంచారామములు</u> : 1.ద్రాక్షారామంలో భీమేశ్వరుడు (చంద్ర ప్రతిష్ఠ); 2.సామర్ల కోటలో కుమారామం (కుమారస్వామి ప్రతిష్ఠ) 3.పాలకొల్లులో కుమారరామం (కుమారస్వామి ప్రతిష్ఠ); 4.అమరావతిలో అమరారామం (ఇంద్రప్రతిష్ఠ); 5.భీమవరంలో సోమారామం (విష్ణుప్రతిష్ఠ).**"పరచింతన పతనానికి మూలం – స్వచింతన స్వర్గానికి సోపానము"**

**640.**లోకంలో స్థిరమైనవి రెండు. ఒకటి తను చేసిన ధర్మం, రెండవది తను సంపాదించిన కీర్తి.

**641.**ఆయురారోగ్యాభివృద్ధికి, శత్రుజయానికి, ఋణవిముక్తికి, కుటుంబ వృద్ధికి తప్పకుండా ఈశ్వరారాధన జేయాలి.

**642.**పువ్వులకు పరిమళం లాగా, ఆకాశంలోని సంధ్యారాగంలా, సహజంగానూ, సందర్భోచితంగానూ వ్యక్తమయ్యేవే భగవంతుని లీలలు.

**643.**<u>శివనామ స్తుతి మాల</u> : ఈశాన్యేనా! మహేశా! గౌరీశా! భూతేశా! కారుణ్యేశా! నగనివేశా! గుడాకేశా! నభోనిర్ఝరిణేశా! కైలాసనివేశా!

ప్రమధేశా! త్రిలోకేశా! వ్యామకేశా! నందీశా! ఓంకారేశా! నమోనమ: ॥

**644.**బిల్వవృక్షమనగా మారేడుచెట్టు. దానికి శ్రీ వృక్షమని, శ్రీపర్ణి అని పేర్లున్నాయి. లక్ష్మీదేవి భర్త విష్ణుమూర్తి శివపూజ నిమిత్తము చేతిలో సృష్టించిన వృక్షమిది. దీని పత్రాలతో పూజ చేస్తే శివుడు సర్వకోరికలు నెరవేరుస్తాడు. ముఖ్యంగా విద్య, ఐశ్వర్యం కలుగజేస్తాడు. మారేడు పత్రాలకు, తులసిదళాలకు నిర్మాల్య దోషం కూడలేదు.

**645.<u>తులసీ నామాలు</u>** :

*"తులసీ శ్రీమహాలక్ష్మీ: । విద్యా విద్యాయశస్వినీ ।*
*ధర్మ ధర్మాసనాదేవీ । దేవదేవ మన: ప్రియా ।*
*లక్ష్మీం ప్రియ సఖీదేవీ । దౌర్భామిరచలా చలా "॥*

1.తులసి, 2.శ్రీమహాలక్ష్మి, 3.జ్ఞానము, 4.అజ్ఞానము, 5.కీర్తి, 6.ధర్మం, 7.అధర్మం, 8.పద్మాసనము, 9.మనసుకు ప్రియమైన, 10.లక్ష్మి, 11.ప్రియమైన స్నేహితురాలు, 12.పార్వతి, 13.జీవాత్మ, 14.భూమి, 15.కదలనిది. 16.కదులునదియైన మాత.

**646.**విద్యచే వినయం, వినయం వలన వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వలన ధనం, ధనం వలన త్యాగశీలత, త్యాగం వలన సుఖసంపదలు కోరిన విధంగా నిండుగా లభిస్తాయి.

**647.**లింగపూజంటే పార్వతీ పరమేశ్వరుల పూజ. లింగం అడుగు భాగాన బ్రహ్మ, మధ్యన పీఠంలో విష్ణువు, పైభాగాన శివుడుంటారు. కావున శివలింగపూజ సర్వదేవతారాధన వుతుంది. పానుగొట్టమే (పానవట్టము) పార్వతీదేవి.

**"అహింసయే శ్రేష్ఠమైన ధర్మం"**

**648.<u>అశ్వత్థవృక్ష ప్రాశస్త్యము</u>** :

అశ్వత్థ వృక్ష మూలము బ్రహ్మ, మధ్యభాగం విష్ణువు, చివరి భాగమే శివుడు. ఆ చెట్టు యొక్క మూలంలో 'అకారము' మానులో 'ఉకారము', దాని పండ్లు 'మకారము', అదే "ఓం"కార స్వరూపము. అశ్వత్థ వృక్షమునకు ప్రదక్షిణలు చేయాలనుకునే వారు చైత్ర, ఆషాఢ, పుష్యమాసములలో, మౌఢ్యమిలోనూ, కృష్ణ పక్షంలోనూ ప్రారంభించరాదు. విష్ణువును ప్రార్థిస్తూ ప్రదక్షిణలు చేయాలి. సంతతి కల్గుతుంది. కోరికలు నెరవేరును. శనివారం రోజున యీ చెట్టును తాకి మృత్యుంజయమంత్రం జపిస్తే ఆయురారోగ్యాలు కల్గును. ఆ చెట్టు దగ్గర చేసిన గాయత్రీ మంత్రము వలన నాల్గు వేదాలు చదివిన ఫలితమొస్తుంది. రావి చెట్టును స్థాపిస్తే 42 తరాల వారికి స్వర్గం లభిస్తుంది. (బ్రహ్మాండ పురాణము)(54,108,219,520 విషయాలను పరిశీలించేది).

**649.<u>ద్వాదశ జ్యోతిర్లింగాలు</u> :**

| | |
|---|---|
| 1.సోమనాధలింగం | ప్రభాసపట్నం, గుజరాత్ రాష్ట్రం |
| 2.మల్లికార్జునలింగం | శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ |
| 3.మహాకాళేశ్వరలింగం | ఉజ్జయిని, మధ్యప్రదేశ్ |
| 4.అమరేశ్వలింగం | ఓంకారం, మధ్యప్రదేశ్ |
| 5.వైద్యనాధలింగం | (పర్లి) పరళి, మహారాష్ట్ర |
| 6.భీమేశ్వరలింగం | భీమేశ్వరం, మహారాష్ట్ర (పూనా) |
| 7.రామేశ్వ లింగం | రామేశ్వరం, తమిళనాడు |
| 8.నాగేశ్వరలింగం | ద్వారకా, గుజరాత్‌రాష్ట్రం |
| 9.విశ్వేశ్వలింగం | వారణాశి(కాశి), ఉత్తరప్రదేశ్ |
| 10.త్ర్యంబకేశ్వరలింగం | నాసిక్, మహారాష్ట్ర |
| 11.కేదారేశ్వరలింగం | కేదారనాథ్, హిమాలయ (ఉత్తరాంచల్) |
| 12.ఘృశ్శేశ్వరలింగం | వేరూలు,మహారాష్ట్ర(ఔరంగాబాద్) |

మిగతా వచ్చే సంచికలో . . .

తెలిసికూడా ధర్మబద్ధంగా వ్యవహరించకపోవడమే జీవితంలో ఘోరవైఫల్యం.

# బ్రాహ్మణో మమ దేవతా...

శ్రీవజ్జల కృష్ణమూర్తిశర్మ, అమెరికా. 001-224-4024395యుఎస్ఏ, 9440018350,ఇండియా ఈమెయిల్:km.murthy 2227@gmail.com

గత సంచిక తరువాయి

నేనే స్వయముగా పుట్టిన స్వయంభూ క్షేత్రాలకు
నన్ను చూడవచ్చే లెక్కకు మించిన భక్తులు
ఆకలి కడుపుకు కమ్మటి రుచి కలిగిన వంట వండి
వారి దేహములోని నన్ను తృప్తి పరచు "పాచకుడు"
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

చెప్పుడు చేస్తే ఎగిరే ఎగిరే చెట్టమీద పక్షులలా
నా నామం పలుకుతుంటే కర్మలన్ని తొలగినట్లు
తన దేహమే నా గుడిగా అనుక్షణము భావిస్తూ
నిత్య శుద్ధి సేవ చేస్తూ ముక్తి పొందే "పరిచారకుడు"
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

గర్భగుడిని దాటిరాని నన్ను వీధి వీధి తిప్ప
బ్రహోత్సవాలను పేర ఏడాదికి పలుమారులు
రంగు రంగు వస్త్రాలతో రంగ రంగవైభవంగా
నన్నలంకరించి ఊర్లు తిప్పే "అలంకార బ్రహ్మ" వీడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

చెట్లకు పుట్టిన ఆకులు ఆ చెట్లను విడుచులోగ
మధ్య జరుగు కాలానికి ముచ్చటైన పేర్లు పెట్టి
"నే" రాసిన సృష్టి కథలో ప్రతిపాత్రకు నటన నేర్పి
మాయ తెరలో మనసు బొమ్మ ఆటలు చూస్తూంటాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

వాడి "దేహవృక్ష శ్వాసపూలు" నా పదములకర్పిస్తూ
వెనుకజన్మ "కర్మ సమిధలాహుతి చేస్తుంటాడు
"వేద సంద్రమందు" మునిగి ముక్తి మార్గ ఆనవాలు
గుర్తుపట్టి చేయిపట్టి సర్వుల నడిపిస్తాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

తేనె కన్న "తీపిమాట మాటలు" గొంతెట్టుకోని
తొలిపొద్దున రవికంటే ముందు ఉదయిస్తాడు
తెగులు తగిలి "బ్రతుకు పంట" నాశముకానీయకుండ
తెలవారిన మొదలు జన్మల మనసుల మురిపిస్తాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

"అనంత వేద వృక్ష వనము" కాపుకాచె తోటమాలి
"ధర్మ ధనాగారమునకు" నేను నియమించిన కావలి
"హలము చేతపటకుండ" కర్మ పొలము దున్ను గడసరి
"భక్తికుప్పనూర్చి ముక్తి పంట" పొందు నేర్పరి
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

తపముతో సురగంగను ఇల జార్చిన "జలదాత" వీడు
శాపమిచ్చి, దానమడిగి కర్ణుని కడతేర్చినాడు
నాకు కూడ వానిలాగ బ్రాహ్మణ వేషంబువేసి
"వామనుణ్ణి" చేసి బలిని పాతాళము కంపినాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

రాయబారమును తెచ్చి నాలో రజోగుణము కల్పించి
రణరంగములోనే రాక్షస పరిణయంబు కావించి
ప్రేమ రాయబారములలో నా కథనూ చేర్చినట్టి
రసవత్తర నటనధారి "ప్రేమపూల రహదారి"
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"



మన దేశ భవిష్యత్తు ఏంటి?

**1991లో:**
హిందువులు - 81.53%
ముస్లిములు - 12.61%
క్రిస్టియన్స్ - 2.32%
**2001లో:**
హిందువులు - 80.3%
ముస్లిములు - 13.4%
క్రిస్టియన్స్ - 4.0%
**2011లో:**
హిందువులు - 75%
క్రిస్టియన్స్ - 14.5%
ముస్లిములు - 14%
**2021లో (సుమారు)**
హిందువులు - 60%
క్రిస్టియన్స్ - 22%
ముస్లిములు - 18%
**2100లో (సుమారు)**
క్రిస్టియన్స్ - 75%
హిందువులు - 15%
ముస్లిములు - 20%
మరికొన్ని సంవత్సరాలు (2150) పోతే మన తరాల పిల్లలు స్కూలు పుస్తకాలలో పూర్వం ఇండియాలో హిందువులు జీవించే వాళ్ళు అని చదువుకునే రోజులు వస్తాయి.

తన పొత్తిళ్ళలో బిడ్డ నువ్వు చూసినట్టి ప్రతి తల్లీ
పురిటినొప్పిలోని బాధ మధురముగా మరచినట్లు
తన "బ్రతుకు వేరు" "పేదపురుగు" ప్రతిక్షణమూ తొలచుచున్న
"వేదనాదనీరు" పోస్తూ ఓపికగా బ్రతుకుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

మంత్రమే చిరునామాగా అగ్నిలో ద్రవ్యములు వేసి
సర్వదారిన సురసీమకు అతిసులువుగా పంపుతాడు
దివిసీమను కరువు లేక సుభిక్షముగ ఉంచేందుకు
ముప్పొద్దుల మరువకుండ సంధ్యజలము ఒంపుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

వేదాంతం అను శరణముతో మనోమృగము వేటాడుతు
జీవితమును అరణ్యమున బుద్ధిరథము నడుపుతాడు
అరిషడ్వర్గంబను గుంతలు అతి సులువుగా దాటుకుంటు
అలుపెరుగక అవలీలగ్గా మోక్షపురము చేరుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

ఆది నుండి రోజుకు ఒక్కక్షణమైన వదలకుండ
తానెరిగినా ఎరుగకున్నా, ఉన్నానని నన్ను నమ్మి
మీ ఊపిరి గొట్టాలలో సౌఖ్యగాలి ఊదమంటు
కన్నీటితో ప్రార్థించే కరుణా రసహృదయుడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

ప్రతిదినమూ నా పలుకుతో పలుకుట మొదలెడతాడు
ప్రతి పలుకులో నా నడతను కథలుగా చూపెడతాడు
ప్రతి జీవిలో ప్రతి కదలిక నా లీలలె అని ఎరిగి
ప్రకృతికృతిదేహ మోహ భవజలధిని దాటుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

కాలపురుషునిగా నేను ఆయువనే త్రాసులోన
జీవ ప్రకృతులు రెంటిని ఇరువైపుల తూకమేసి
ఒకటి మార్చి ఒకదానిని నా జోలెలో వేయువేళ
నా మనసును మాయచేసి వాటిని కాపాడుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

ప్రతి జీవికి అచ్చుపోసి రాతరాసి క్రింతతోసె
నన్ను అచ్చుపోసి వీడు నాకు రాత రాస్తాడు
మార్చుటకే వీలులేని నే రాసిన రాతలన్ని
మాయచేసి నా చేతనే తిరిగి మరల రాయిస్తాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

కాలమనే రహదారిలో మీరు వేయు ప్రతి అడుగు
ఆచితూచి వేయుటెట్లో బహునేర్పుగ నేర్పుతాడు
పొరపాటున తప్పటడుగు వేసి, మీరు దుఃఖపడితే
మనోధైర్యమిచ్చి మీకు మరోదారి చూపుతాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

సిరిపురుగుతో చెదపట్టిన మనసులన్ని సరిచేసే
ముందుగ, నా మంత్రస్వర నాదామృతమును వాడగ
నా ఉనికిని పొదుపుకున్న బీజాక్షర సౌధానికి
తరములు మారిన కదలక కావలి ఉండేవాడు
వాడే నా పూజారి... "దేవలోక వన విహారి"

మిగతా వచ్చేసంచికలో . . .

లక్ష్య సాధనలో విజేతలు కావాలంటే మీ దృష్టి అంతా లక్ష్యం పైనే కేంద్రీకరించాలి.

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమశ్ఛాస్త్రి,కడప.

## రసహృదయుడు శ్రీనివాస రామానుజన్



గణిత లోకంలో అసామాన్యుడుగా ప్రశంసలందుకున్న శాస్త్ర మహామేధావి శ్రీనివాస రామానుజన్ శ్రీనివాస-కోమలతమ్మల వరపుత్రుడుగా **1887 డిసెంబర్ 22న జన్మించిన రామానుజన్ మూడేళ్ళ వయసు వచ్చే వరకు మాట రాని మూగబాలుడు.** అతని తండ్రి, తాత బట్టల కొట్టులో గుమాస్తాగా పనిచేసేవారు.

మూగబాలుణ్ని తీసుకుని కోమలతమ్మ కాంచీపురంలోని తండ్రి వద్దకు వెళ్ళి తన బాధను వెల్లడించింది. తాతయ్య (మాత మహుడు) అక్షరాభ్యాసం చేయించాడు. అయిదేళ్ళ రామానుజన్‌కు వీధి బడి వాతావరణం నచ్చలేదు. **ఉపాధ్యాయులను వింత ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసేవాడు, తోటి విద్యార్థులతో కలిసేవాడు కాదు. ఆటలంటే ఏ మాత్రం ఆసక్తి లేనివాడు. అయిదేళ్ళ రామానుజన్‌కు ఉపనయనం చేశారు.** అతని మిత్రుని కథనం మేరకు రామానుజన్ తాము కాంచీపురానికి ఆరుమైళ్ళ దూరంలోని నిచ్చాయార్‌కోవల్‌లో జరుగు ఉత్స వాలను చూడాలని వెన్నెలలో నడచి వెళ్ళారట. **దారి పొడుగునా వేద మంత్రాలు వల్లించేవారట.**

1907లో పచ్చయప్ప కాలేజి (మద్రాసు)లో చదువు పూర్తి చేశాడు. ఇంకా చదువుకొనేందుకు వీలుకాలేదు. ప్రాచీన సంప్రదాయాలపట్ల, **ఆచారాలపట్ల అతనికి ఎంతో శ్రద్ధ ఉండేది. నిద్రలో తన ఇష్టదైవమైన నామగిరిదేవి తనను ఆవేశించిందనేవాడు.** వారిది బీద కుటుంబం. కాలేజీలో సంస్కృత పండితుడు చాదస్తం మనిషి. ఒకరోజు రామానుజన్ కాలేజీకి వెళ్తూ ఎలక్ట్రిక్ రైలు ఎక్కబోయాడు. అంతలో తీవ్రమైన గాలికి, రామానుజన్ పెట్టుకొన్న టోపి ఎగిరిపోయింది. సంస్కృత పండితుడు టోపీని రామానుజన్‌ను తరగతి నుండి బహిష్కరించాడు. టోపి లేనిదే తరగతికి రానివ్వలేదు. రామానుజన్ క్షమించమని ప్రాధేయపడ్డాడు. టోపి కొనేందుకు పైకం లేదన్నాడు. తోటి విద్యార్థులు అతనికి టోపి కొనిపెట్టారు.

**రామానుజన్ తండ్రి కుటుంబం నిర్వహణకు ఎన్నో కష్టాలనెదుర్కొన్నాడు. ఇంట్లో కొందరికి అన్నం పెడుతూ నెలకు పది రూపాయలు సంపాదించేవాడు. కోమలతమ్మ ఆలయంలో కీర్తనలు పాడి పదో పాతికో సంపాదించేది. చాలీచాలని ఆదాయం, ఒక్కొరోజు రామానుజన్ వస్తుండేవాడు.** పొరుగువారైన సుబ్రహ్మణ్యం భార్య రామానుజన్‌ను తరచూ తన ఇంటికి తీసుకుని వెళ్ళి ఫలహారం, భోజనం పెట్టేది.

రామానుజన్ చుట్టుపట్ల దుకాణాల్లో లెక్కలు వ్రాసేవారు. **ప్రభుత్వం కళాశాల ప్రొఫెసర్‌గారి కుమారునికి గణిత పాఠాలు చెప్పినందుకు నెలకు ఏడు రూపాయలు లభించేది. రోజూ ట్యూషన్ చెప్పేందుకై పది మైళ్ళ దాకా నడిచేవాడు. కాలేజీలో తోటి విద్యార్థులకు గణితం పాఠాలు చెప్పేవాడు. తక్కిన వేళ్ళల్లో రామానుజన్ గణిత చింతనలో మునిగిపోయేవాడు.**

రామానుజన్ అదృష్టం పండి రామచంద్రారావు ఆశ్రయం లభించింది. అతడు రామానుజన్‌ను, పోర్ట్ ట్రస్టు ఆఫీసర్ సర్ ఫ్రాన్సిస్ స్ప్రింగ్‌కు పరిచయం చేశాడు. మద్రాసు పోర్టు ట్రస్టులో గుమాస్తా పనిలో చేరాడు. **గణితశాస్త్రంలో అతని ప్రతిభను గుర్తించిన కేంబ్రిడ్జ్ గణిత శాస్త్రాధ్యాపకుడు విద్యార్థి వేతనం ఇచ్చి ప్రొఫెసర్ హార్డీ వద్ద అధ్యయనానికి వీలు కల్పించారు. రామానుజన్ పరిశోధనలకు ప్రపంచ మేధావులు కొనియాడారు. రామానుజన్ అతని దివ్య ప్రతిభ పూర్ణంగా వికసించకముందే అనంతంలో విలీనం కావటం భారతీయుల దురదృష్టం!**

---

## ఆరాధ్యుల శ్రీనివాస్‌కు భారత రాష్ట్రపతి అవార్డు



సి.ఆర్.పి.ఎఫ్. డిఐజీగా బెంగళూరులో విశేష సేవలు అందిస్తున్న **విజయనగరానికి చెందిన ఆరాధ్యుల శ్రీనివాస్ సి.ఆర్.పి.యఫ్. డైరక్టరు జనరల్ దీలీప్ త్రివేది చేతులు మీదుగా భారత రాష్ట్రపతి అవార్డును అహ్మదాబాద్ గుజరాత్‌లో నవంబరు 7 బుధవారం రోజున అందుకున్నారు.** సర్వీసులో ఉత్తమ సేవలందించినందుకు గానూ, భారత రాష్ట్రపతి అవార్డు లభించింది. ఈయన 1వ తరగతి నుండి 10వ తరగతి వరకూ విజయనగరంలోని మహారాజా ఎయిడెడ్ ఆదర్శ ఉన్నతపాఠశాలలో, ఇంటర్ డిగ్రీ మహారాజా ఎయిడెడ్ కళాశాలలో, యమ్.కాం., యమ్.బి.ఎ., ఆంధ్రాయూనివర్శిటి నుండి విద్యాభ్యాసం చేశారు. ఉత్తరాంధ్రలో సి.ఆర్.పి.యఫ్. కమాండెంటుగా పనిచేసి, అంచలంచలుగా ఎదిగారు. **20 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలకు గానూ, భారతదేశ ప్రభుత్వం ఈ రాష్ట్రపతి అవార్డును ప్రకటించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.** విధి నిర్వహణలో నిబద్ధతకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన **తల్లిదండ్రులు ఎ.వి.జి.కృష్ణ, లక్ష్మి యశోధ (బాలమ్మ), సతీమణి పద్మజ, పేర్కొనారు, తన తండ్రికి ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డు లభించడం గర్వకారణంగా ఉందని కుమారుడు విష్ణు, కుమార్తె మేఘన అన్నారు. బావమరిది, పిడపర్తి సాంబశివశాస్త్రి, కుటుంబ సభ్యులు, అధికార్లు, సిబ్బంది అవార్డు శ్రీనివాస్‌కు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.**

---

మహిళ విద్యావంతురాలైనప్పుడే ఇళ్ళు భూతల స్వర్గం అవుతాయి.



# జ్యోతిర్మార్గదర్శిని

–జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.

**1.యం.లక్ష్మీరామన్, నెల్లూరు**

**ప్రశ్న:పెండ్లి జరిగి 4 సంవత్సరాలు అయినది. పిల్లలు లేరు. ఎప్పుడు జన్మింతురు?**

**జవాబు:** జాతకుడు తన భార్య వ్యక్తిగత జనన వివరాలు తెలుపలేదు. జాతకుని జన్మ చక్రమును బట్టి ఫలితములు చెప్పుట దుర్లభం అయినను, సమస్యకు పరిష్కార మార్గం, **"పుత్ర ప్రాప్త్యష్టకం"** మరియు **"సంతాన గణపతి స్తోత్రం"**పఠించుట ద్వారా సత్వరముగా సంతాన అదృష్టం పొందెదరు. జాతకునికి ప్రస్తుతం గురుమహాదశలో శుక్ర అంతర్దశ జరుగుచున్నది. 2016, జూలై మాసానికి సంతానం పొందగలరని సూచించటమైనది.

**2.యం.లక్ష్మీభవాని, శ్రీహరికోట**

**ప్రశ్న: ఎన్ని పెండ్లి సంబంధములు చూచినా, సంబంధములు కుదురుట లేదు. వివాహము ఎప్పుడు అగును?**

**జవాబు:** జాతకురాలు మూలా నక్షత్రం 4వ పాదంలో జన్మించినది. ధనస్సు రాశి, వృషభ లగ్నం, ఏప్రిల్ 2014 నుండి చంద్ర మహాదశ ప్రారంభమైనది. ఖచ్చితమైన వివాహ సమయం అక్టోబర్, 2015 గా సూచించడమైనది. ఈ క్రింది మంత్రం పారాయణం చేయుట ద్వారా మంచి సంబంధములు కుదిరి చక్కని భర్త లభించును. జాతకంలోని దోషములు కూడా తొలగును.

**మం॥ 1 ఓం సర్వాకర్షిణీ**
**ముద్రామయై నమః!**

**మం॥ 2 ఓం సర్వవశంకరి**
**ముద్రామయై నమః!!**

**3.ఎ.మోహనకృష్ణ, నెల్లూరు**

**ప్రశ్న: వివాహము ఎప్పుడు జరుగుతోంది తెలుపగలరు?**

**జవాబు:** జాతకుడు జ్యేష్ట నక్షత్రం 1వ పాదం వృశ్చిక రాశి వృషభ లగ్నమందు జన్మించాడు. ప్రస్తుతం శుక్ర మహాదశలో కుజ అంతర్దశ ఫిబ్రవరి 2014 సం॥ నుండి ఏప్రియల్ 2015వ సం॥ వరకు జరుగును. జాతకునికి భార్య స్థానములో పంచగ్రహ కూటమి కలదు. ఇది మిక్కిలి దోష పూరితము. జాతకుడు **'కళ్యాణీ వ్రతం"** ఆచరించిన విశేష ఫలితము కలదు. ముఖ్యమైన పరిహార విషయమేమంటే వరుసగా 3 పౌర్ణమి తిధులందు శ్రీఅరునాచల గిరి ప్రదక్షిణ చేయవలెను. సూచనలు తప్పక పాటించవలెను. ఏప్రిల్ 2015వ సంవత్సరం నుండి వివాహ కాలం ప్రారంభమగును.

**॥సమస్త సన్మంగళాని భవంతు॥**

## మానసిక వికలాంగ విద్యార్థినీ విద్యార్థులకు శారదాపీఠం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

**విశాఖపట్నం:** నవంబర్ 9 **శారదపీఠం చారిటబుల్ ట్రస్ట్‌వారు,** సాయిమాత ట్రస్టు, కుప్పం భక్తులు, బరుగూరు వస్త్ర వ్యాపారుల సంఘం సంయుక్తంగా విశాఖ శ్రీశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులతో తుఫాను బాధితులకు భారీగా సహాయ సహకారాలు అందచేస్తున్నట్లు శారదాపీఠం విశాఖలో ఒక ప్రకటనలో పేర్కొన్నది. కొత్తవలస వద్దనున్న శ్రీచైతన్య మానసిక వికలాంగుల వసతి గృహంలోని విద్యార్థినీ విద్యార్థులకు, దగ్గువారిపాలెం వద్ద నుంచి ప్రభుత్వ వసతి గృహంలోని ఎస్సీబీసి విద్యార్థినీ విద్యార్థులకు స్వామీజీ చేతుల మీదుగా దుస్తులు పంపినీ చేశారు. **తమ పీఠం కులమతాలకు అతీతంగా 16 ఏళ్లుగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నదని, ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమములు చేయనున్నట్లు స్వరూపానందనందేంద్ర ఆ ప్రకటనలో పేర్కొన్నారు.**

### జ్యోతిర్మార్గదర్శిని కూపన్


పేరు...........................................................................
పుట్టిన తేది.................................
పుట్టిన సమయం.............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం.................... (దగ్గరిపట్టణంపేరు)...........
వృత్తి.............................
ఫోన్/సెల్ నెం...............................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................
.........................................................................................
.........................................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:...........................................................................
ఊరు:...........................................................................
మీప్రశ్న:......................................................................
......................................................................................
......................................................................................
......................................................................................

పంపినవారి సంతకము.



# భార్యకు భర్తయే గురువు

– హనుమాన్ ప్రసాద్ పొద్దార్



**భా**ర్య కేవలం తన భర్తను మాత్రమే గురువుగా తలంచవలె. పతియందే పరమేశ్వర భావన చేసి అతనిని సేవించవలెను. స్త్రీకి ఏకైక గురువు భర్త మాత్రమే.

**"భర్తా నాథో గతిర్భర్తా దైవతం గురురే వచ!" అని బృహన్నారదీయ పురాణం (ఉత్తర భాగం 14–40)** తెలియ జేస్తుంది. సతికి పతియే స్వామి, పతియేగతి, పతియే దేవత గురువు కూడా.

స్కంద పురాణంలోని కాశీఖండంలోఉ, బ్రహ్మపు రాణంలోను ఇట్లు వివరించబడినంది –

*"భర్తా దేవోగురుర్భర్తా ధర్మతీర్థ వ్రతానిచ!*
*తస్మాత్ సర్వం పరిత్యజ్య పతి మేకం సమర్చయేత్!! (స్కం, కా. 4-48)*

"స్త్రీకి పతియే దేవత, పతియే గురువు, పతియే ధర్మం, తీర్థం –వ్రతం కూడ. అందుచేత సమస్తాన్ని త్యాగం చేసి, ఆమె చక్కగా భర్తనే సేవించాలి."

*"గురురగ్ని ర్ద్విజాతీనాం వర్ణానాం బ్రహ్మణోగురు:!*
*పతిరేవ గురు:స్త్రీణాం సర్వస్యాభ్యాగతో గురు:!!*

బ్రాహ్మణులకు అగ్ని గురువు. అన్ని వర్ణాలకు బ్రాహ్మణుడు గురువు. స్త్రీకి భర్తయే గురువు. అభ్యాగతుడు అందరకు గురువు" అని బ్రహ్మ పురాణం (80–47 శ్లో) తెలియజేస్తోంది.

*"పతిర్హి దేవతా నార్యా: పతిర్బంధు: పతిర్గురు:!*
*ప్రాణైరపి ప్రియం తస్మాత్ భర్తు:కార్యం విశేషత:"*

అనగా – స్త్రీకి పతియే దేవత, పతియే బంధువు, పతియే గురువు, విశేషించి, తన భర్త చెప్పిన పినిని తన ప్రాణముల కంటె ప్రియమైనదిగా ఆచరించాలి. అని పూజ్యారాలు సీతాదేవి ప్రవచించినది. (బోధించింది)

పద్మ పురాణంలో పతివ్రతాశిరోమణి సుకలాదేవి చరిత్రలో విష్ణు భగవానుడు వేనరాజుతో –

*"భర్తానాథో గురుర్భర్తా దేవతా దైవతై: సహ!*
*భర్తా తీర్థం చ పుణ్యం చ నారీణాం నృప నందన!!*
*(భూమిఖండం 41-75శ్లో)*

ఓ రాజా! సతికి పతియే స్వామి, పతియే గురువు, దేవతలతో కూడిన ఆమె ఇష్ట దేవత పతియే. భర్తయే స్త్రీలకు తీర్థమ. పుణ్యముకూడా అని తెలిపి యున్నాడు.

అందుచేత స్త్రీ పరమేశ్వర రూపమున నున్న భర్త సేవ చేయవలెను.అయినప్పటికి, స్త్రీ భగవంతుని పూజించినా, సేవించినా, అందు దోషమేమీ లేదు. ఎందు కంటే భగవంతుడు అందరకు అంతరాత్మ, ప్రియతముడు, స్వామి, సద్గురువు, సర్వస్వం. అందుచేత పరమేశ్వర సంసేవనం వల్ల పాతివ్రత్యానికి ఏ హాని కలుగదు. ఆయన పరపురుషుడు కాదు. ఆయన తన యొక్క ఆత్మయే. కాని, "పరమాత్మను" అనుకునే మనుష్యులతో సావధానంగా ఉండాలి. ఎందుకంటే వారే నిశ్చ యంగా పరపురుషులు. వారిని సేవించడం వల్ల పాతివ్రత్య మర్యాదకు ఆఘాతం కలుగవచ్చు.

*"మాంహి పార్థ వ్యపాశ్రిత్య యే పి స్యు: పాపయోనయ:!*
*స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తే పి యాన్తి పరాంగతిమ్!!*
*(భగవద్గీ - 9వ అధ్యాయం, 32 శో)*

"అర్జునా! పాపయోని సంభూతులైనను, వారు స్త్రీలు, శూద్రులు, వైశ్యుడు ఎవరయిన నన్ను శరణువేడినచో వారికి పరమ పదము లభించును" అని శ్రీకృష్ణభగవానుడు తెలిపియున్నాడు.

అందుచేత భగవంతుని ఉపాసనలో ఎట్టి పాపమును లేదు. పైగా భగవదుపాసనయే పరమధర్మము. స్త్రీకి తన భర్తను పరమేశ్వర రూపమున ఉఆసించుటయే కర్తవ్యం. భోగాలను కలుగజేసే మహాపురుషునిగా కాదు. ఇదియే నారీధర్మం. శ్రద్ధ విశ్వాసం సత్యములతో కూడిన ఈ ధర్మాన్ని అనుసరించిన స్త్రీకి తప్పక భగవత్ప్రాప్తి సిద్ధిస్తుంది.

## దేవాలయాలపై ప్రభుత్వ అధిపత్యం తగదు

హిందూ దేవాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యం తగదని **హిందూధర్మ ఆచార్య సభ** అభిప్రాయపడింది. హిందూ ఆలయాలను, వాటి ఆస్తుల నిర్వహణకు హిందూ సమాజానికి అప్పగించాలని డిమాండ్ చేసింది. **స్వామి దయానంద సరస్వతి** ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో హిందూ ధర్మ ఆచార్య సభను నిర్వహించారు. **మాజీ డీజీపీ అరవిందరావు. న్యాయవాది వెంకటరమణ, పీవీఆర్‌కే ప్రసాద్** తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో **స్వామి పరిపూర్ణానంద** వివరాలను వెల్లడించారు. **దేవాలయాల నిర్వహణ హిందూ సమాజానిదని, ప్రభుత్వ బాధ్యత కాదన్నారు. ఒక వేళ దేవాలయాలను ప్రభుత్వమే నిర్వహించాలనుకుంటే దేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలని త్వరలోనే కేంద్రానికి లేఖ రాస్తామని వెల్లడించారు.** ఆలయాలకు కార్యనిర్వాహక అధికారులను నియమించేటప్పుడు కేవలం ఐఏఎస్ అధికారులే ప్రామాణికం కాకుండా ధార్మిక చింతన, విలువలు కలిగిన ఎవరినైనా నియమించవచ్చునన్నారు. **సేకరణ: దోర్బల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్**

## "ధూప దీప నైవేద్యాలకు నిధులు" ఫైలుపై సీఎం సంతకం

**హైదరాబాద్:** దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకు **ఆరునెలలకు** సరిపడా నిధులను ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మంజూరు చేశారు. ఈ మేరకు నవంబరు 7వ తేదీ ఫైలుపై సంతకం చేశారు. నిధుల విడుదల చేసినందుకు బ్రాహ్మణ అర్చక సంఘం నాయకులు రాహుల్ దేశ్‌పాండే, వీఎన్ చారి సచివాలయంలో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ప్రభుత్వ సలహా దారు కేవి రమణాచారి, మంత్రి జోగు రామన్నకూ అర్చక సంఘం ధన్యవాదాలు తెలిపింది.

**విద్య అంటే ఏం నేర్చుకున్నామన్నది కాదు. ఎలా పరిణితి చెందామన్నదే ముఖ్యం – స్వామి వివేకానంద**

# ప్రతిజిల్లాలో గురుకులం,వేదాధ్యయనం,వృద్ధులకు చేయూత

- పంపాక్షేత్ర పీఠాధిపతి వెల్లడి!



**యజ్ఞోపవీతం సంపాదకునితో శ్రీశ్రీశ్రీగోవిందానంద సరస్వతి స్వామిజీ**

ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలలోని అన్నిజిల్లా కేంద్రాలలో ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని,అక్కడ నిరంతరం వేదపఠనం,వేదాధ్యయనం చేయాలని, అలాగే ప్రతి జిల్లాలో 75సంవత్సరాలు కలిగిన ఘనాపాఠి లేదా వేదాధ్యయనం చేసిన పండితులకు ప్రతినెలా కొంత ఆర్థికసహాయం అందించాలన్న ధ్యేయంతో ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలలో పర్యటన చేస్తున్నామని కర్నాటకలోని పంపాక్షేత్రంలో వేదవ్యాసులువారు స్థాపించిన ఆశ్రమంలో ఒకసన్యాసిగా జీవనాన్ని సాగిస్తున్నట్లు పంపాక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గోవిందానంద సరస్వతి **"యజ్ఞోపవీతం"** సంపాదకునితో నవంబరు 18వతేదీన మార్కాపురం విచ్చేసిన సందర్భంలో ఆయన మనసులోని పలు విషయాలను వెల్లడించారు.బ్రాహ్మణులు సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని,బ్రాహ్మణుల యోగక్షేమాలు చూడడం ఆయా ప్రాంతీయుల ప్రజలపై ఉందని, అలాగే బాగోగులను పరిశీలించి,వారికి పుర హితుడుగా మెలగాలని,వేదాధ్యయనం వల్లనే బ్రాహ్మణుడు పూర్వ వైభవాన్ని పొందు తాడని,ప్రాశ్చాత్యనాగరికత మోజుకు బ్రాహ్మణుడు ప్రలోభుడు కాగూడదని ఆయన హితవు తెలిపారు.బెంగుళూరులో తమ ఆశ్రమంద్వారా వేదం నేర్చుకున్నవారు వేదఅధ్యాపకులుగా పనిచేస్తారని,ప్రతి విద్యార్థీ వేద అధ్యాపకుడునిగా మెలుగుతారని ఆయన చెప్పారు.వేదం నేర్పే గురుకులంలో ఇంగ్లీషు చదువులు వుంటాయని,ప్రభుత్వ గుర్తింపుతో పరీక్షలనిర్వహణకూడా ఉంటుందని ఆయన చెప్పారు.

## డిసెంబరు 6న కనిగిరిలో బ్రాహ్మణ కళ్యాణమండపం ప్రారంభం

కనిగిరిలో చాలాఏళ్ళగా నిరర్ధకంగా వున్న కళ్యాణమండపం భవనంలో అవసరమైన హంగులతో పునర్నిర్మించిన ఈ కళ్యాణమండపంను డిసెంబరు 6వతేదీన ప్రారంభిస్తున్నట్లు కళ్యాణమండప అధ్యక్ష, కార్యదర్శికోశాధికారులు ధూళిపాళవీరభద్రరావు,కొండూరి వెంకట రామం,చీమలమర్రి వెంకట సాంబశివప్రసాద్‌లు తెలిపారు.ఈ కళ్యాణమండపానికి సుమారు కోటిన్నర రూపాలయ విలువగల స్థలం విరాళంగా అందించిన డా॥కూనపులినరసింహారావు మరియు అన్నపూర్ణమ్మ బ్రాహ్మణ కళ్యాణమండపంగా నామకరణం చేసినట్లు వారు తెలిపారు.ఈ కళ్యాణమండపంకు అన్ని హంగులు సమకూర్చుటకు రూ.15లక్షలు ఖర్చయినట్లు వారు తెలిపారు. **(చీమలమర్రి ప్రసాద్)**

## రమణయ్య మృతికి సంతాపం


బ్రాహ్మణజాతి పట్ల ఎనలేని సేవలు అందించాలని తపన చెందుతూ మాకు ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాఇచ్చే ఆత్మీయుడు శ్రీ రమణయ్య మృతి బ్రాహ్మణ జాతికే తీరని లోటు ఆల్ ఇండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు,ప్రస్తుత ఏ.ఐ.బి.యఫ్ అడ్వయిజర్ కోట శంకరశర్మ రమణయ్య సేవలను కొనియాడారు. జిల్లా బ్రాహ్మణసంఘ దశదిశలను మార్గదర్శిగా ఉంటూ ఎల్లవేళలా స్పందించే ఆత్మీయుడని జిల్లా సంఘ అధ్యక్ష,కార్యదర్శులు బొల్లాపల్లి సుబ్బారావు,చీమలమర్రి సుబ్బారావు,రాష్ట్ర సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు సి.వి.యల్.సుబ్రహ్మణ్యం అన్నారు.బ్రాహ్మణుల మేలుకోసం,అభ్యున్నతి కోసం అహర్నిశలు పరితపించే వ్యక్తి,యజ్ఞోపవీతం ప్రతినిధిగా ఒక క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా యజ్ఞోపవీతం పత్రికలను చందాలు చేర్పించడంలో కృషిసలిపిన ఆయన లోటు ఎలవరూ తీర్చలేనిది.ఆయన కు మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నట్లు యజ్ఞోపవీతం సంపాదకులు ఓరుగంటి మల్లిక్ అన్నారు.మానవత్వానికి ప్రతీకగా నలిచిన అమృత మూర్తని జిల్లా కార్యనిర్వాహక సభ్యులు చీమలమర్రి ప్రసాద్ అన్నారు.

## డా॥ రమణ యశశ్వికి "వైద్యసేవారత్న" అవార్డు



హైదరాబాద్‌కు చెందిన ఆల్ ది బెస్ట్ అకాడమి వారు ఇటీవల హైదరాబాద్‌లో గుంటూరుకు చెందిన యశశ్వి సూపర్‌స్పెషాలిటీ వైద్యశాల అధినేత డా॥ రమణ యశశ్వికి యం.యస్(ఆర్థో)కి "వైద్యసేవారత్న"అను బరుదు ప్రధానం చేసి,ఘనంగా సన్మా నించారు. ఈకార్యక్రమంలో దైవజ్ఞశర్మ,వినియోగదారుల జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ మహామనిషికి అశ్రుతర్పణం



కీ॥శే॥ ఏ.వి.రమణయ్య
యజ్ఞోపవీతం గిద్దలూరు ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సమాఖ్య
కార్యనిర్వాహ సభ్యులు
గిద్దలూరు పట్టణ భారతీయజనతాపార్టీ అధ్యక్షులు,
గిద్దలూరు తాలూకా బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి,
...రామాలయ ...ర్వాహకులు.

బ్రాహ్మణసంఘంలో ఆత్మీయత పంచుక...
మహామనిషి!
తనకు నచ్చని విషయాన్ని నిష్కర్షగాచెప్పగల ధైర్యశాలి!
పదవుకోసం వెంపర్లాడని వ్యక్తిత్వంగల మనిషి !
తోటి మనిషికి తనవంతుగా సహకరించాలన్నతపన కలిగిన ఆత్మీయుడు!
జాతీయ స్థాయి బ్రాహ్మణ నాయకులతో ఒక సన్నిహితునిగా మెలిగిన గుర్తింపు కలిగిన ప్రజ్ఞాశాలి!
గిద్దలూరు శ్రీపట్టాభిరామస్వామి మందిర నిర్వాహణకు కృషిసలిపిన ఆస్తికుడు !
భారతీయ జనతాపార్టీ ఆశయాలకు తుది వరకు కట్టుబడిన క్రమశిక్షణ కలిగిన కార్యకర్త!
ఇంతటి మహోన్నత భావాలు కలిగిన ఆత్మీయుని ఏమివ్వగలం ? అశ్రుతర్పణం తప్ప!
మాజ్ఞాపకాలలో మీరెప్పుడు గుర్తుకొస్తారు నేస్తం!

ఓరుగంటి మల్లిక్,
యజ్ఞోపవీతం సంపాదకులు,
మరియు యజ్ఞోపవీతం సిబ్బంది.

వాస్తవాలు వాస్తవాలే. మనకు ఇష్టం లేనంతమాత్రన అవి అదృశ్యమైపోవు – జవహర్‌లాల్ నెహ్రూ

తెలంగాణా వార్తలు

## కర్నాటకలో మదనానంద సరస్వతి స్వామివారి ఆరాధన

కర్నాటకలోని బసవ కళ్యాణ్ సదానంద పీఠాధీశ్వరులు, నడిచే దైవంగా భక్తులచే పిలువబడిన బ్రహ్మీభూత శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామి వారి 14వ వార్షిక ఆరాధన ఉత్సవాలు కార్తీక బహుళ ఏకాదశి 18 నవంబర్ రోజు అత్యంత ఘనంగా నిర్వహించారు. మహాన్యాసకముగా అతి రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన, లక్షదీపారాధాన 2000 మందికి అన్నదాన కార్యక్రమాలు, స్వామివారి నిర్వహణలో జరిగాయి. అఖండ నామ సంకీర్తనలు, రుద్రానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ అర్చక సంఘం ఉపాధ్యక్షులు చిదిరె కృష్ణమూర్తిశర్మ, సభ్యులు ఆర్.కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు. **సేకరణ:గుడి చంద్రశేఖర్.**

## భద్రాద్రిలో 26 నుంచి ఉత్సవాల మేళ

ఖమ్మం జిల్లా భద్రాచలం పుణ్యక్షేత్రం ఉత్సవాలకు తీర్థమవుతోంది. నవంబరు26 నుండి డిసెంబరు 6వ తేదీ వరకు శ్రీరామ మహాయజ్ఞం నిర్వహించారు. 8 మంది పీఠాధిపతులు, వేద పండితుల సమక్షంలో ఈ కార్యక్రమం సాగుతుంది.

**సేకరణ: కాశీనాధ్‌శర్మ, హైదరాబాద్**

## నల్లగొండ జిల్లాలో కార్తీక ఉత్సవాలు

నల్లగొండ జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో అధ్యక్షులు రామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గుఢేపల్లి శివాలయంలో మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకాలు, కార్తీక వనభోజనాలు నిర్వహించారు. జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవశర్మ వైదిక క్రతువు నిర్వర్తించారు. చిట్యాల శివాలయంలో జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం లక్షదీపోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేలసంఖ్యలో హాజరైన భక్తులు శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

**సేకరణ: గుడి.చంద్రశేఖర్, పెద్దశంకరం పేట.**

---

ఆంధ్రా వార్తలు

## బ్రాహ్మణ సంఘము చీమకుర్తి

చీమకుర్తి బ్రాహ్మసంఘం ఆధ్వర్యములో రామతీర్థం బ్రాహ్మణ సత్రభవనములో నంబరు 16న బ్రాహ్మణ కుటుంబముల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము , బ్రాహ్మణ సమారాధన జరిగినది. షుమారు 300 మంది బ్రాహ్మణులు వివిధ బ్రాహ్మణ సంఘముల నుండి కుటుంబములతో వచ్చి పాల్గొన్నారు. డా॥బి.జవహర్, చిమకుర్తి కమలామోహనరావు, స్వాతి గ్రానైట్సు అధినేత గూడరాంమోహన్, దేవస్థాన వంశ పారంపర్య ధర్మకర్త గూడా చిదంబర శాస్త్రిలు పాల్గొన్నారు. **సేకరణ: చీమలమర్రి వెంకటసుబ్బారావు**

## విభూతి అభిషేకం

**కడప:** స్థానిక మోచంపేటలోనున్న శ్రీప్రసన్న విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానమున కార్తీక సోమవారం శివునికి ప్రీతికరమైన విభూతి అభిషేకం చేయటం జరిగింది. అభిషేకానంతరం స్వామివారికి విశేష అలకంరణ ఆలయ ప్రధాన అర్చకులు ఆలూరు రవిశంకర్ శర్మ నిర్వహించారు. దేవాదాయ సహాయ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ ఇ.ఒ శ్రీధర్, ఆలయధర్మకర్త శిద్దవటం మురళిల పర్యవేక్షణలో ఈ విశేష పూజాకార్యక్రమములన్నియు నిర్వహించబడినవి. **సేకరణ:కైలాస్‌సాగర్, కడప.**

## వైభవంగా వనభోజనాలు నిర్వహణ

మెదక్‌జిల్లా ఆందోల్ తాలూకా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గుడిపెద్దపూర్ గ్రామంలోని శ్రీమల్లిఖార్జునస్వామి వారి ఆలయంలో తాలూకా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఎర్రవరం హనుమంతాచార్య, గుడి చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, కార్తక దీపారాధనలు, వనభోజనాలు నిర్వహణ జరిగింది. జిల్లా మాజీ అధ్యక్షులు కులకర్ణి కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు చిదిరె కృష్ణమూర్తి శర్మలు హాజరైనారు. ప్రముఖ పురోహితులు చిదిరె దత్తాత్రేయశర్మ, ఘంటంభట్ల శేషాద్రి శర్మ నాళ్ళపురం రాఘవేంద్రరావు, శీలాంకోట ప్రవీణ్‌శర్మలు వైదిక యజ్ఞాన్ని నిర్వహించారు. గజ్వేల్, సంగారెడ్డి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలోన కార్తీక వనభోజనాలు నిర్వహణ జరిగింది. **సేకరణ: గుడి.చంద్రశేఖర్, పెద్దశంకరం పేట.**

## సత్యంపాడు బ్రాహ్మణ సేవా సంఘ కార్యక్రమాలు

మార్చి 31వ తేదీ ఉగాది సందర్భంగా “పంచాంగపఠనము” సాంస్కృతిక కార్యక్రమములు, “50 వసంతాల వైవాహిక జీవనం” పూర్తి చేసుకున్న – సభ్యులు దంపతులకు సన్మానం చేయుటమయినది, మే 23వ తేదీ శ్రీహనుమ్మజయంతి సందర్భంగా 5 రోజులు “సుందరకాండ” ప్రవచనం జరుపబడినది, జూలై 12వ తేదీ గురుపౌర్ణమి సందర్భంగా ఇద్దరు పండితులకుసన్మానం చేయుటమయినది. ఆగష్టు 29వ తేదీ “వినాయకచవితి” సందర్భంగా సభ్యులకు “మట్టి వినాయక’ విగ్రహాలు పంపిణీచేయడమైనది. అక్టోబరు 18వ తేదీన జిల్లా పరిషత్ హైస్కూలులో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి 500 మంది విద్యార్థులకు వైద్యపరీక్ష జరిపి, 40వేల రూపాయలు మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయుటమయినది. నంబరు 2వతేదీన కార్తీక వన సమారాధన జరిగినది 500 మంది విప్రబంధువులు పాల్గొన్నారు. ఇందులో సామూహిక సత్యనారాయణ వ్రతం, “షష్టిపూర్తి” అయిన ఏడుగురు సభ్యులకు సన్మానం చేయుటమయినది. **సేకరణ రుద్రపాక విష్ణుప్రసాద్.**

**వివేకవంతుడు శత్రువు నుంచి కూడా మంచిని నేర్చుకుంటారు.**

## రైల్వేకోడూరు వార్తలు

వార్తలు

నవంబరు 14న శుక్రవారం రైల్వేకోడూరు ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని **పంపా పీఠాధిపతి శ్రీగోవింద సరస్వతీ స్వామీజీ** సందర్శించారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ధర్మకర్త **బండాత్మకూరు సుదర్శనశర్మ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పి.ప్రసాదశర్మ. కోశాధికారి ఎం.సుబ్రహ్మణ్యశర్మ, ఉపాధ్యక్షులు రాజగోపాల్‌శర్మ బి.పవన్‌కుమార్ శర్మ, రఘురామన్ శర్మ, యోగీశర్మ**లు పూర్ణకుంభంతో స్వామీజీకి స్వాగతం పలికారు. అలాగే నవంబర్ 16న బ్రాహ్మణ సంఘం తరపున కోడూరులోని రెడ్‌ఉడ్ పార్క్‌లో కార్తక బ్రాహ్మణ వన భోజనం ఘనంగా జరిగింది. అంతకముందు శివునికి అభిషేకం అనంతరం సంఘ సమావేశం జరిగింది. **ప్రముఖ న్యాయవాది ఆర్‌సి సురేష్‌బాబుశర్మ** తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పలకల పంపిణీ

మండల సరిహద్దు గ్రామమైన వై.కోట దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా పలకలు హైస్కూల్ టీచర్ **మంణెం. సుబ్రహ్మణ్యంశర్మ** పంపిణీ చేశారు. తన **57వ జన్మదినాన్ని పురస్కరించుకుని దళిత విద్యార్థులకు** పలకలు ఉచితంగా పంపిణీ చేశారు.

### వరంగల్ వేయి స్థంబాల గుడిలో ఘనంగా కార్తీక ఉత్సవాలు

పరమ పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా వరంగల్‌లోని వేయి స్థంభాల గుడిలోని శ్రీరుద్రేశ్వరస్వామి తెలంగాణా అర్చక సంఘం కార్యనిర్వాహక గంగు ఉపేందర్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పెండ్యాల సందీప్‌శర్మ జరిపారు. ప్రతిరోజు త్రికాల రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చన కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షదీపోత్సవం వీనుల విందుగా నిర్వహించారు. తులసి అర్చనలు, సాలగ్రామ పూజలు, ధాత్రి నారాయణ పూజలు, మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకాలు వీటితో బాటు, 200 కేజీల అన్నంతో రుద్రేశ్వరస్వామి వారికి అన్నపూజ, 121 కేజీల నవధాన్యాలతో ప్రత్యేక అలకరణలు నిర్వహించారు. గంగు – మణికంఠ శర్మ వేద పండితులు వీరద్వార చతుర్వేద పారాయణం జరిగింది. ఈ కార్యక్రమాలలో **దేవాదాయశాఖ ఆలయ ఈ.వో. రాజేందర్‌రావు** ఏర్పాట్లను పర్యవేక్షించారు. **సేకరణ:గుడి.చంద్రశేఖర్,** పెద్దశంకరం పేట.

### భద్రాచలంలో లక్షదీపోత్సవం

తెలంగాణలో సుప్రసిద్ధ దేవాలయం ఖమ్మం జిల్లాలోని భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం, కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో నవంబరు 13 గురువారం బెంగళూరుకు చెందిన పరుచూరి, **గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకులు సురేంద్రకుమార్** ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా లక్షదీపోత్సవం నిర్వహించారు. వేలాది మంది భక్తులు కార్తీక దీపాలు వెలిగించి రాములవారి ఆశీస్సులతో అలౌకిక ఆనందాన్ని పొందారు. సేకరణ: **గుడి.చంద్రశేఖర్,** పెద్దశంకరం పేట.

Internett editon www.yagnopaveetham.comలో
ప్రకటనలు ఇవ్వబడును. ఏ4 సైజులో 12సంచికలకు కలర్‌లో రూ.6000/- ఈ అవకాశం వినియోగించుకోగలరు.
వివరాలకు: 9966250595,9440458966ను సంప్రదించండి.
**ఇంటర్‌నెట్‌లో "యజ్ఞోపవీతం**

**యజ్ఞోపవీతం పరమం పవిత్రం**

**ఈ యజ్ఞోపవీతం బ్రాహ్మణశ్రేయస్సుకు అత్యంత అవశ్యం!**

**చందాదారులకు గమనిక:** ప్రతినెలా 'యజ్ఞోపవీతం' పత్రిక 20వతేదీలోగా అందక పోతే 9966250595కు మీ చందానెంబరు తెలుపుతూ ,మీకు పత్రిక రాలేదనితెలుపగలరు. వెంటనే మరో పత్రిక పంపుతాము.

–సంపాదకులు

**యజ్ఞోపవీతం ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**

ధర రూ.1000/- మాత్రమే

**ఇంద్రజాల తాయత్తు**

Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులు ఉన్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థిలు, అవివాహితులు ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. దృష్టిద్రిష్టి దోషాలను సైతం నిర్మూలిస్తుంది. పిశాచ భయం తొలగుతుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరించిన వారిపై ఎవరూ చేతబడి వంటి దుష్ట ప్రయోగాలు చేయలేరు.



✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం**

**Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam**

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

Since 1975 *T&C Apply

**Ph. : 044-24837505, 09840259871**

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

పనిచేయకుండా కేవలం దేవుడి మీద విశ్వాసం కలిగి ఉండడమంటే చావుతో సమానమే!






# మానవ జన్మ సాఫల్యం- ముక్తి మార్గం

-శ్రీఆలూరు గోపాలరావు, పొన్నూరు

## ధ్యానయోగము చేయవలసిన సమయము

ధ్యానము ప్రతిరోజు ఉదయం. సాయంత్రం తప్పక చేయవలెను. కొందరు మధ్యాహ్నమున కూడా చేయుదురు. రాత్రి పగలు కలిసిన సమయము ప్రాతస్సంధ్య. సూర్యుడు ఆకాశ మధ్య బిందువు దాటినపుడు మధ్యాహ్న సంధ్య అని అందురు. పగలు-రాత్రి కలిసిన సమయమున సాయం సంధ్య, ఈ సంధ్యా సమయములలో ధ్యానము చేయుట చాలా శ్రేష్టము. సూర్యోదయమునకు పూర్వము (48 ని.లకు) నలుబది ఎనిమిది నిమిషముల కాలమును బ్రహ్మీ ముహూర్తమని అందురు. అందువలన తెల్లవారు జామున గం॥4ల నుండి సూర్యోదయమునకు ముందు బ్రహ్మీ ముహూర్తముగా భావించుదురు. బ్రాహ్మీ అనగా విద్యారూపిణియైన సరస్వతీ దేవి. ఈ సమయమున ధ్యానమునకు మేలైనది.

సంధ్యాకాలమున నీలికాంతిలో ధ్యానము చేయుట ఉత్తమము. బ్రాహ్మీ ముహూర్తములో ప్రశాంతమైన వాతావరణమున యోగులు, మహాత్ములు, సిద్ధులు, మహర్షులు మున్నగువారు ధ్యానమును చేయుచుందురు. కనుక ఆ సమయమున లోకములో గొప్ప జ్ఞానము, కరుణ, శాంతము, భక్తి మొదలైన భావములు కలిగి ప్రశాంత వాతావరణ మేర్పడియుండును. సంధ్యాకాలమున అనేక ప్రాణికోట్లకు తమో, రజోగుణములు తొలగి సత్వ గుణము కలిగి యుండును. అందువలన అట్టి పవిత్ర సమయమున ధ్యానము చేయుట శ్రేష్టము.

ధ్యానము ప్రతి దినము ఒకే సమయమున, ఒకే ప్రదేశమున ఒంటరిగా చేయుట మంచిది. ఆధ్యాత్మిక సాధనములో ఒక్కరోజు కూడా ఆపరాదు. ఎక్కువగా పనియున్నను కొద్ది సమయమైనను సాధనము చేయుట అవసరము.

**ధ్యానము చేయుటకు అనువైన స్థలము:**

ధ్యానము చేయుటకు ప్రత్యేకముగా ఒక గదిని ఏర్పాటు చేసుకొనుట మంచిది. వెలుతురు బాగా వచ్చునట్లు ఉండవలెను. **"ధ్యాన యోగమభ్యసించు యోగి ఏకాంత ప్రదేశమున ఒంటరిగా, మనస్సును, దేహేంద్రియములను స్వాధీన పరచుకొని, ఆశలేనివాడై, ఇతరుల నుండి ఏమియు స్వీకరించక, పరిశుభ్రమైన స్థలమునందు, మిక్కిలి యెత్తుగా మిక్కిలి పల్లముగా నుండని ఆసనమును ఏర్పరుచుకొని ఆ ఆసనముపైన దర్భాసనమును, దానిపైన జింక లేక పులి చర్మమును, దానిపైన వస్త్రమును పరచి, దానిపై కూర్చుండి ధ్యానమును చేయవలెనని"** శ్రీకృష్ణపరమాత్మ గీతలో ఆత్మ సంయమయోగమందు చెప్పి యున్నాడు.

ధ్యానము చేయు గదిని శుభ్ర పరచుకొని, స్నానము చేసి, శుభ్రమైన శరీరముతో ఆ గదిలోనికి ప్రవేశించవలెను. అగరు వత్తులను వెలిగించవలెను. ఆ గదిలో నిదురించరాదు. అపవిత్రమైన ఆలోచనలతోను, కోపము కలహములతోను ఉండరాదు. ధ్యానము ప్రారంభించుటకు ముందు ఆ గది ద్వారమును మూయవలెను.

ధ్యానమును ఆరుబయట చేయరాదు. నిప్పు, నీరు ఎండగల ప్రదేశములందు, ఆకులు కప్పబడిన స్థానమున, చీమల పుట్టలున్న చోట, క్రూర మృతములుండు ప్రదేశమున, దుర్మార్గులున్న చోట, యోగ సాధన చేయరాదు. మక్షికాది విషజంతువుల భయము లేకుండా చూచుకొనవలెను. కాలుష్యము లేని చోటును ఎన్నుకొనవలెను. ధ్యాన మందిరములో సామూహికముగా ధ్యానమును చేయునప్పుడు ప్రశాంతతను, నిశ్శబ్దమును పాటించవలెను. ధ్యాన సాధనము చేయువారు కాలమునువృథా చేయరాదు. తీరిక సమయములలో ఆధ్యాత్మిక గ్రంథములను చదువుచు, సత్సంగములలో పాల్గొనవలెను.

**ధ్యానమునకు పాటించవలసిన నియమములు:**

ధ్యానము చేయువారు తీవ్ర కష్ట - సుఖములననుభవించరాదు. నిరాహారులుగా నుండరాదు. అనగా ఉపవాసములు చేయరాదు. ఎక్కువగా తినుట, ఎక్కువగా నిద్రించుట, ఎక్కువగా మేల్కొని యుండుట పనికిరాదు. ఆ విధముగనే పని ఎక్కువగా చేయకూడదు. పని చేయకుండును ఉండకూడదు. మితాహారమును పాటించుట అవసరము. అనగా కడుపును నాలుగు భాగములుగా విభజించుకొనిచ, అందు రెండు భాగములను అనగా సగము కడుపును అన్నశాఖాదులతోను, నాల్గవ భాగము నీటితోను, మిగిలిన నాలుగవ వంతు కడుపును, గాలి యుండుటకు ఖాళీగా నుంచవలెను. రెండు పూటల భుజించవచ్చును. పక్వమైన, సాత్వికాహారమును తీసుకొనవలెను. నిల్వయున్న పదార్థములను భుజించరాదు.

**"ఆహార శుద్ధౌ సత్వ శుద్ధి: సత్వ శుద్ధౌ ధ్రువా స్మృతి:"**

ఆహార శుద్ధి కలిగినచో సంత:కరణ శుద్ధి కలుగును. అంత:కరణ శుద్ధి కలిగినచో నవచ్చిన్నస్మృతి అనగా నుపాసనము కలుగును.

పచ్చి కూరలు, పండ్లు తీసుకొనుట మంచిది. ఆకు కూరలు ఎక్కువగా తీసుకొనవలెను. ఆవుపాలు, ఆవునెయ్యి వాడుట మంచిది. పరి అన్నము, గోధుమ రాగులు వాడవచ్చును. భుజించు ఆహారమునను సరించి పై గుణములు ఆధారపడి యుండును.

**"జీతం సర్వం జితే రసే"** జిహ్వను జయించినచో సమస్తాన్ని జయించవచ్చును. అని శాస్త్రమున చెప్పబడినది. గ్రుడ్లు, మాంసము, చక్కెర, ఊరగాయలు, ఉప్పు, కారము, పులుపు తగ్గించవలెను. కాఫీ, టీ, బీడి, సిగిరెట్టు, మత్తు పదార్థములు మున్నగునవి సేవించరాదు. ఒక రాత్రి నిల్వయున్నది. దుర్గంధమైనది, భగవన్నివేదతము కానిది అయిన

**మిగతా ప్రక్క పేజీలో . . .**

24వ పేజీ తరువాయి . . .

తమోగుణ భోజనము పనికిరాదు. చెడు అలవాట్లు తగ్గించు కొనుటకు సాధనము చేయవలెను. భోజనమునకు ముందు కాళ్ళు – చేతులు శుభ్రముగా కడుగుకొని తూర్పు ముఖము గా కూర్చొని, తొందరపడక ఇతరాలోచనలు మనస్సుకు రానీయక ఆహారమును భుజించవలెను. ప్రతి ముద్దను బాగుగా నమిలి (ఒక్కొక్క ముద్ద ముప్పిది రెండు సార్లు నమలవలె నని చెప్పబడుచున్నది) తినవలెను. అట్లు తినుట వలన తినిన ఆహారము త్వరగా జీర్ణమగును.

దూషితాన్నమును భుజించిన యెడల మనసు నందు దురాలోచనలు పొడచూపును. బ్రహ్మార్పణ బుద్ధితో ఆహారమును స్వీకరించవలెను. అన్యాయార్జితాహారమును భుజించరాదు. ఏలననిన **"తస్మాదన్నమయం మన:"** అని తెలుపుటచే సర్వకాల సర్వావస్థల యందు సాత్వికాహారమును మాత్రమే తీసుకొనవలెను.

గతాన్ని గుర్తు తెచ్చుకోకుండా, భవిష్యత్‌ను గురించి భయపడకుండా, నిస్పృహ, నిరుత్సాహములతో కృంగిపోకుండా,వర్తమానములోనే జీవించుటకు అలవాటు చేసుకొనవలెను. వారమునకు ఒకరోజు. మరియు ప్రతిదినము కొంత సమయము మౌనమును పాటించుట మంచిది. మౌనమనగా మాట్లాడుకుండుటయే కాదు, మనస్సులోనికి ఎటువంటి ఆలోచనలు రానీయ రాదు. ఇది ఏకాగ్రతకు ఎంతయో ఉప యోగపడును. పై విషయములన్నియు ధ్యానము చేయు వారికి చెప్పినప్పటికీ మానవులందరు ఆచరించ తగిన నియమములని గుర్తుంచుకోవలెను.

**ధ్యానమునకు ఆసన సిద్ధి**

ధ్యానమునకు ఆసన సిద్ధి అవసరము. ధ్యానము చేయు స్థలము మిక్కిలి ఎత్తుగా కాని, పల్లముగా కాని లేకుండా చూచుకొని, భూమికి కొద్ది ఎత్తుగా ఉండునట్టి, విశాలముగా కూర్చొనుటకు అనువైన పీటను ఏర్పాటు చేసు కొనవలెను. ఆ పీట పై దర్భాసనమును వేసుకొని, దానిపై కృష్ణాజినమును (అనగా జింక చర్మమును) కాని, లేక వ్యాఘ్రాజినమును (అనగా చర్మమును) కాని వేసి దానిపై చిత్రాసనమును కాని లేక వస్త్రమును కాని పరచి సుస్థిరమైన ఆసనమును ఏర్పాటు చేసుకొనవలెను. దానిపైన పట్టు వస్త్రమును వరచుకొని కూర్చుండుట మంచిదని చెప్పుదురు. ఆసనముపై గొంగళి కూడా పరచి కూర్చొనవచ్చును. **"ఉత్తమం కంబాళాసనం"** అని చెప్పబడినది. ఆసనము మెత్తగా ఉండునట్లు ఏర్పాటు చేసుకొనవలెను.

ఈ క్రింది విషయములను గూడా గమనించ వలెను. ధ్యానముఓ కేవలము వస్త్రమునే పరచి జపించినచో దారిద్ర్యము, రాతిపై కూర్చుని జపించిన రోగోత్పత్తి, భూమి పై ఆసనము లేకుండా జపించిన దు:ఖము. కర్రబల్ల లేక పీటపై ఏమియు లేక కూర్చుండి జపించిన జ్ఞానసిద్ధి, వ్యాఘ్ర చర్మముపై కూర్చుండి జపించిన మోక్షలక్ష్మి. దర్భాసనముపై కూర్చొని జపించిన మహాబుద్ధి, కంబళిపై కూర్చొని జపించిన సర్వ సిద్ధులును కలుగునని చెప్పబడినది.

ధ్యానములో సుఖముగా నుండునట్టి ఆసనమున కూర్చుండవలెను. **"స్థిరమితి ఆసనం"** స్థిరముగా కూర్చుండునదియే ఆసనమని పతంజలి చెప్పెను. ఒకసారి కూర్చున్న తరువాత, ఎక్కువకాలము దేహమున తిమ్మిరి బాధ మొదలగునవి లేక సుఖముగా అనగా స్థిరత్వము కలదిగా ఆసనము ఉండవలెను. శరీరము బిగింపు లేకుండా ఉండవలెను. ఆసనమున కాళ్ళు, ఎముకలు, కండరములు నొప్పి కలుగకూడదు. అయితే ఆసనమున శరీరము, శిరస్సు ఏ మాత్రము వంగరాదు. ఇందులో వెన్నెముక నిటారుగా ఉంచుట ముఖ్యమని గమనించవలెను. సరియైన ఆసనము కుదరలేదే అని జప–ధ్యానములను మానరాదు. పై చెప్పిన సమయము, స్థలము, నియమము, ఆసనములతో ధ్యానముచేయుట వలన ప్రశాంతముగా ఉండి త్వరగా ధ్యానము కుదురునని నియమములు ఏర్పరచబడినవి.

ధ్యానాసనములు చాలా ఉన్నవి. వానిలో ఒకే ఆసనమున మూడు గంటల పాటు ఏకాగ్రతగా కూర్చొన గలిగిన యెడల దానిని ఆసనసిద్ధి అందురు. ఒక ఆసనమును ఎన్నుకొని ఆ ఆసనముననే ధ్యాన, జపములు చేయవలెను. సహజముగా ఈ క్రింది ఆసనములను (కూర్చుండి) ధ్యానమునకు ఉపయోగింతురు.

## " ఒత్తిడి"లకు ఆధ్యాత్మిక విలువలే పరిష్కారం

**– రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ**

**బృందావన్:** ప్రపంచ ఆధ్యాత్మిక జ్ఞానోదయకేంద్రంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని పవిత్ర పట్టణం బృందావన్ మారుతుందన్న ఆకాంక్షను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ వ్యక్తం చేశారు. ఇక్కడ చేపట్టిన **ప్రపంచంలోనే ఎత్తైన శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి నవంబర్ 16న ఆయన ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం మాట్లాడారు.** చంద్రోదయ ఆలయం పేరుతో **ఢిల్లీలో 72.5 మీటర్ల ఎత్తున్న కుతుబ్‌మినార్‌కు మూడింతల ఎత్తులో, దాదాపు రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయాన్ని నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే.** "బృందావన్‌ను మతపరమైన పర్యాటక స్థలంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది దేశం అభివృద్ధి చెందుతున్న దశ నుంచి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ దిశగా అడుగులేస్తోంది. ఈ క్రమంలో సాంఘిక, ఆర్థిక, నైతిక వ్యవస్థలపై తీవ్ర ఒత్తిడులుంటాయి. దీన్ని అధిగమించడానికి మన ఆధ్యాత్మిక కోణాలకు మళ్లీ అనుసంధానమవ్వాలి. ఇందుకోసం భగవద్గీత సందేశమైన విశ్వజన ప్రేమ, మానవత్వం, అంశాలను వ్యాప్తి చేయడం మినహా మరో మార్గం లేదు." అని అన్నారు.

**సేకరణ: దోర్భల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్**

**ప్రతి షిర్డీ సాయి బాబా భక్తుడు తప్పక చదవాల్సిన**

మాస పత్రిక **"సాయిసన్నిధి"**

**వార్షిక చందా రూ.180/–,వివవరాలకు: 9912417906.**

## గోత్రాలు

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| కొడిల్కర్ | యజుర్వేదం | కాశ్యప | మహాలక్ష్మీఅంబాబాయి కొల్హాభపూర్, మహారాష్ట్ర | భిమషంకర్ గుడి, కేడ్,పూణా జిల్లా |
| కొలార్కర్ | ఋగ్వేదం | వశిష్ట | భవాని, తులజాపూర్ | తెలియదు |
| కొలేశ్వర్ | యజుర్వేదం | కాశ్యప | రేణుక,మహూర్ | తెలియదు |
| కొల్హేకర్ | ఋగ్వేదం | భారద్వాజస | ఏకవీర దేవి, అమరావతి | తెలియదు |
| కొల్హాడ్కర్ | ఋగ్వేదం | వశిష్ట | తులజాపూర్ భవాని, తిరుపతి బాలాజీ | కంగావ్, బుల్దాన |
| కాలె | యజుర్వేదం | కాశ్యప | రేణుక, మహూర్, శ్రీఖండోబా జజూరి | తెలియదు |
| కాలె | ఋగ్వేదం | పరాశర | బాలాజీ, మహాలక్ష్మీకొల్హాపూర్ | తెలియదు |
| కాలె | ఋగ్వేదం | పరాశర | సప్తశృంగిదేవి, వాణి,(నాశిక్),మహారాష్ట్ర | తెలియదు |
| కల్విట్ | ఋగ్వేదం | అత్రి | సప్తశృంగిదేవి, వాణి(నాశిక్),మహారాష్ట్ర | పైతన్, ఔరంగాబాద్, మహారాష్ట్ర |
| కల్వింట్ | ఋగ్వేదం | గార్గేయ | పంచలింగ్, కేడ్గావ్ దేవి | తెలియదు |
| కలెలె | యజుర్వేదం | మౌనస్/కశ్యప | రేణుకమహూర్,నందేడ్జిల్లా,మహారాష్ట్ర | తెలియదు |
| కాకడ | ఋగ్వేదం | అత్రి | నృశింహ, నీర్నరసింహాపూర్ | నీర్నరసింహాపూర్, పూణా జిల్లా, |
| కాంబ్లే | ఋగ్వేదం | వశిష్ట | ఖండోబా, కొర్తాన్ | సంగమ్నేర్ |
| కమితికర్ | ఋగ్వేదం | అత్రి | బాలాజీ, అంబాబాయి, తిరుపతి, ఎం.హెచ్మి, తులజాపూర్, షోలాపూర్ | మహల్ తాలూక, షోలాపూర్ జిల్లా |
| కనడె | ఋగ్వేదం | గౌతమ మహర్షి | శ్రీభవాని తులజాపూర్, మహారాష్ట్ర | తెలియదు |
| కనగొ | ఋగ్వేదం | వశిష్టస | దత్తాత్రేయ, నరసోబావాడి, సౌదత్తి యల్లమ్మదేవి | తెలియదు |
| కండ్ | యజుర్వేదం | జతుకర్ణ | బాలకృష్ణ & కందాయ్దేవి, ఒటూర్, అహ్మాద్నగర్ జిల్లా | తెలియదు |
| కందర్కర్ | ఋగ్వేదం | హరితస్య | శ్రీవేంకటేశ్వరస్వామి,తిరుపతి | తెలియదు |
| కండ్లిల్కర్ | ఋగ్వేదం | భరర్వాజ | శ్రీవెంకటేశ్వరస్వామి,తిరుపతి | తెలియదు |
| కన్హేగావ్కర్ | ఋగ్వేదం | వశిష్ట | శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుపతి | తెలియదు |
| కంతె | యజుర్వేదం | కాశ్యప | రేణుక, మహూర్, మహారాష్ట్ర | తెలియదు |
| కాప్రె | ఋగ్వేదం | వశిష్ట | శ్రీవిఘ్నేశ్వరి, సతర | తెలియదు |
| కాప్దె | యజుర్వేదం | శాండిల్య | శ్రీసప్తశృంగి, వాని | తెలియదు |
| కరల్గికర్ | ఋగ్వేదం | తెలియదు | తెలియదు | తెలియదు |
| కరంజికర్ | ఋగ్వేదం | జమదగ్ని వత్స | శ్రీఅంబాబాయి, సప్తశృంగి లేదా కరంజి, సప్తశృంగి నివాసిని | నాసిక్ జిల్లా |
| కర్వాడె | తెలియదు | వశిష్ట | తెలియదు | తెఇయదు |
| కర్పటె | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| కర్మల్కర్ | ఋగ్వేదం | గౌతమ | అంబాబాయి/మహాలక్ష్మీ కొల్హాపూర్ | తెఇయదు |
| కార్యకర్తె | ఋగ్వేదం | అత్రి | బాలజి, తిరుపతి, ఎపి కుర్దు, | షోలాపూర్ |
| కసరేకర్ | ఋగ్వేదం | భరద్వాజస | సప్తశృంగి, వాని నాశిక్, శ్రీ సద్గురు కసరేకర్ మహారాజ్ | పంచవటి, నాశిక్ |
| కాషికర్ | యజుర్వేదం | కౌశిక | హరిహరేశ్వర, హరిహర్ | తెలియదు |
| కస్తూరే | యజుర్వేదం | కాశ్యప | రేణుక, మహూర్ | బింగర్, అహ్మాద్నగర్ |
| కౌజల్గికర్ | తెలియదు | వశిష్ట | ఖండోబా, జజూరి | తెలియదు |
| కావ్లే | ఋగ్వేదం | భారద్వాజ | యమై, రహిన్, ఖండోబా, | జజూరి,నాసిక్ |
| కవతేకర్ | ఋగ్వేదం | గౌతమ మహర్షి | భవానిమాత, తులజాపూర్ | తెలియదు |
| కవిమందన్ | ఋగ్వేదం | కౌండిన్య | భవానిమాత, తులజాపూర్ | తెలియదు |
| కవీష్వర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | రేణుక మహూర్ నందేడ్ జిల్లా | తెలియదు |
| కవిస్కర్ | తెలియదు | తెలియదు | కేదార్నాథ్ దేవి, కేడ్, రత్నగిరి జిల్లా | తెలియదు |

(ఇంకావుంది)

జీవించినంత కాలం నేర్చుకుంటూనే ఉండాలి – రామకృష్ణ పరమహంస



# తెలుగు సాహిత్యమును సుసంపన్నం గావించిన బ్రాహ్మణోత్తములు

– శ్రీ లక్కరాజు శ్రీనివాసరావు అద్దంకి.

## చేమకూర వెంకటకవి

కౌరవ, పాండవుల వంశచరిత్రయే మహాభారతం. మహాభారతాన్ని సంస్కృతంలో వేదవ్యాస మహర్షి రచించగా తెలుగున కవిత్రయమనువారు రచించి ప్రసిద్ధికెక్కిరి. మహాభారతమున అరణ్యపర్వములోని నొక ప్రనముఖ ఘట్టమును తన కథావస్తువుగా తీసుకుని మనోహర కావ్యరచన చేసినవాడు. చేమకూర వెంకటకవి. దానిపేరు **"విజయవిలాసం".** విజయుడు అర్జునుడు అరణ్య వాసకాలములో నొకనాడు నొక బ్రాహ్మణుని హరిణమును కాపాడుటకు ధర్మరాజు – ద్రౌపది దాంత్యధర్మమును గడుపువేళ వారి శయ్యాగారమునకు జొరబడి ధనుర్బాణములు వేగముగా బయటికి కాచిదెచ్చి బ్రాహ్మణుని ఆర్తిని, వేదనను తొలిగించెను. పోయిన వస్తువు దొరకగా అతడు సంతృప్తుడై పార్థుని **"వియయీభవ"** అని ఆశీర్వదించి వెళ్ళిపోయాడు.

నియమోల్లంఘనం చేసినందుకుగాను కౌంతేయుడు పాప ప్రక్షాళనకై అన్నగారిని వప్పించి తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్ళెను. దీనిని చీమకూర వెంకటకవి తన రచనలో పొందుపరచెను. 3 అశ్వాసాలు, 683 గద్యపద్యాలు గలవు.

ఈతడు తంజావూరు నేలిన రెండో కృష్ణదేవరాయల బిరుదాంకితుడుగా రఘునాథనాయకుని ఆస్థానకవి. చదువు కొన్న వారికి మచ్చరం, రాజులకు గర్వము తప్పదని నేను రచించిన నా తొలి దినాల రచనలు విబుధధనులకు నచ్చక పోవచ్చును. నిర్భయంగా తన నిర్ణయం ప్రకటించెను.

క్రీ.శ.1600 శతాబ్ది కాలంలో చీమకూర వంశము వారు తంజావూరులో నివశించినట్లు, వారు మంత్రిత్వ సాహిత్యమును నెరపినట్లుగాను, వితరణ శీలురుగాను నీస పద్యముల వలన తెలియుచున్నది.అనుదినము నీడ ద్రొక్కడ నొనరగ సురభూజమీయదొకకాసైనన్


దినదినము సుకవి జనులకు – నీనయము చీమ కూర యప్పనయిచ్చున్ (చాటుపద్యం 1పుట 106)

**"అప్పరాజు వారు"** వంటవారే వీరు. వీరి వంశ పురుషుడు వెంకటరాజు. రాజుగారి వెంట యుద్ధములతో పాల్గొంటు, ఖాళీసమయాన్ని తన కవితా వనితాలతాం తము లపై మనస్సుపెట్టేవాడు. వేదన పాండిత్యం, కవన పాండిత్యము గలవారు. **"అర్జునుడు తీర్థయాత్రకై బయలుదేరి ఉలూచి, చిత్రాంగద, సుభద్రను వివాహమాడే మూడాశ్వాసాల కథ, విజయవిలాసం"** – రఘునాధుని వెంకట వెంకటరాజు యుండేవాడు. విజయవిలాస పీఠికలలో తెలుపబడెను.

తెలుగు భాషలోని వినదగు పదాలు పర్యాయ పదాలు సమాసాలు,సామెతలు,ఛలోక్తులు,హాస్యమును సృష్టించెను.**మోక్షానికిపోతే మొసలిఎత్తుకు పోయినట్లు, దిగితేకానిలోతు తెలియదన్నట్లు నడమంత్రపుసిరి విజయవిలాసంతో పాటు సారంగాధర చరిత్ర"** గూడా రచించెను.

వేదం వెంకటరాయశాస్త్రి ఈతని రెండు కార్యములను పరిశీలించి **"ఈ చేమకూరమాడిలో అమృతము పారించి పెంచినదిగాని మట్టిలో నీరు పారించిపెంచినది కాదు. ఇందు పూమొగ్గలుపోలె తామే విడు శ్లేషలును, ద్రాక్షాపాకంబున నోరూరసమొల్కు రచనలు"** ను ఉన్నాయని మెచ్చుకొన్నాడు. తాపీధర్మారావు విజయవిలాసముపై సంపూర్ణ వ్యాఖ్యానం రచించెను. విజయవిలాసం సుభద్రాకల్యాణమనే మణక గ్రంధానికి పిల్లి వంటిదని 1950లో తిరుమల తిరుపతి దేవస్థానం ఈ పుస్తకాన్ని ప్రచురించారు.

## అతిపెద్ద కలం ప్రదర్శన




గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం పొందిన అతిపెద్ద కలాన్ని (పెన్నును) నవంబరు 20వతేదీ గురువారం హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రదర్శించారు, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు ఎంఎస్ ఆచార్య **448 రోజులు** శ్రమించి **కంచుతో ఈ కలాన్ని తయారు చేశారు. 18 అడుగుల ఎత్తు 37.23** కిలోల **బరువు, అడుగు వెడల్పుతో దీన్ని రూపొందించాడు. లండన్ నుండి వచ్చిన గిన్నిస్ రికార్డు బృందంతో కలిసి తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, తెరాస అధికార ప్రతినిధి వేణుగోపాలచారి తదితరులు తొలిసారిగా పెన్నుతో తెలంగాణ, కెసీఆర్ అని వ్రాసారు,** ఈ సందర్భంగా లండన్ నుండి వచ్చిన "గిన్నిస్" ప్రతినిధులు శిల్పి ఆచార్యకు ధ్రువపత్రం అందజేశారు. ఈ కలాన్ని జాతికి అంకితం చేస్తున్నట్లు శిల్పి ప్రకటించారు. **సేకరణ: కాశీనాధ్‌శర్మ, హైదరాబాద్**

## మొబైల్ ఫోన్‌తో ఆర్టీసీ టికెట్





**హైదరాబాద్:** ఆర్టీసీ టికెట్ల రిజర్వేషన్ విధానం మరింత సరళతరం కానుంది. ఈ–టికెట్ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న ఆర్టీసి ఇప్పుడు మొబైల్‌ఫోన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యాన్ని అమల్లోకి తెస్తోంది. మొబైల్‌ఫోన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యాన్ని పొందే **యాప్ అప్లికేషన్‌ను** నవంబరు **17వ** తేదీ **హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీ పూర్ణచంద్రరావు విడుదల చేసారు.** ఈ సౌకర్యాన్ని తొలుత ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు వెళ్లే బస్సులకు కల్పించనున్నారు. నెట్ బ్యాంకింగ్ ద్వారా రిజర్వేషన్‌కు అయ్యే ఖర్చు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఇక పై సులువుగా ఆర్టీసీ రిజర్వేషన్ సౌకర్యాన్ని స్మార్ట్ ఫోన్ల ద్వారా పొంద వచ్చు**సేకరణ: దోర్భల కాశీనాధ్‌శర్మ**

ప్రపంచాన్ని మార్చాలనుకునే వారికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య – గౌతమ బుద్ధుడు

## వార్తలు


## విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణి




బ్రాహ్మణ విధ్యార్థులు పారిశ్రామిక, రాజకీయరంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని**విజయవాడకు చెందిన ధార్మిక వేత్త, ప్రముఖ న్యాయవాది యాకులూరు లోకనాథ శర్మ** అన్నారు. **పేద బ్రాహ్మణ ఉన్నత విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో** నవంబరు ట్రంకురోడ్డులోని **టీవీఎస్ కళ్యాణ సదన్‌లో 85 మంది విద్యార్థులకు రూ.2.65 లోల ఉపకారవేతనాలను పంపిణి చేశారు.** ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలపైనే ఆసక్తి చూపడం వల్ల నేటి తరం బ్రాహ్మ ణుకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం కరువైందన్నారు. పారిశ్రామికవేత్తలుగా రాణిస్తే పలువురికి ఉపాధి చూపించే అవకాశం ఉటుందన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమం అభినందనీయమన్నారు. మరో అతిథి విశ్రాంత **పిటీఐ డైరెక్టరు ఎం.వి.ఎస్ ప్రసాదరావు** మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధికి అవకాశం ఉండే రంగాలను ఎంచుకుని ముందుకు వెళ్ళాలన్నారు. **పేదబ్రాహ్మణ ఉన్నత విద్యా ట్రస్టు కార్యదర్శి, బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు రాళ్లపల్లి రామసుబ్బారావు** మాట్లాడుతూ 2010 నుంచి విద్యార్థులకు చేయూత అందిస్తున్నామన్నారు. దాతలు సహకారంతో డిపాజిట్లపై వస్తున్న వడ్డీతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 5 ఏళ్లలో 16 నుండి 85 మందికి ఉపకార వేతనాలు అందించే స్థాయికి ఈ సంస్థ చేరుకోవడానికి దాతలు ప్రోత్సాహమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు దాతలు స్పందించి విరాళాలను అందజేశారు. **ట్రస్టు అధ్యక్షుడు ఆర్.వెంకటరామన్, వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, కోశాధికారి బి.సతీష్‌**లతోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

## భక్తి టీవి కోటి దీపోత్సవ కార్యక్రమంలో శ్రీరామగిరిశర్మకు,గుడిచంద్రశేఖర్‌కు సన్మానం





ధార్మిక ప్రముఖులకు సత్కారాల కార్యక్రమంలో భాగంగా 5వ తేదీ రాత్రి నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన **భిక్కనూరులోని శ్రీసిద్దారామేశ్వరస్వామి దేవస్థానం అనువంశిక అర్చకులు, ప్రముఖ సంస్కృత పండితులు** కొడకండ్ల రామగిరిశర్మను **మెదక్‌జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షులు,ఆంథోల్ తాలూకా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గుడి చంద్రశేఖర్‌ను భక్తి టి.వి. అధినేత నరేంద్ర చౌదరి** దుశ్శాలువతో సన్మానించి,జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పీఠాలకు చెందిన అధిపతులు, రాష్ట్ర రిటైర్డ్ పోలీసు డైరెక్టర్ జనరల్, ఆధ్యాత్మిక వేత్త కె.అరవిందరావు ప్రభృతులు పాల్గొన్నారు.

## మహోన్నత సాహితీవేత్త “కారా”: శివారెడ్డి.



**విశాఖపట్నం:**అందుబాటులో ఉండే భాషలో రచనలు చేసిన గొప్ప రచయిత **కాళీపట్నం రామారావు (కారా)** అని ప్రముఖ సాహీతీవేత్త, కవి శివారెడ్డి కొనియాడారు. సెయింట్ ఆంథోని హైస్కూలు పూర్వ విద్యార్థులు విశాఖ పౌరగ్రంథాలయంలో నవంబర్ 9వ తేదీన జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో శివారెడ్డి మాట్లాడారు. సమాజంలో ఆయన అనుభవించిన బాధలకు యథాతథంగా అక్షర రూపం ఇవ్వడంతో **“కారా”** కథలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. వాక్యవిన్యాసం లేకుండా, లేనిపోని మాటలు సృష్టించకుండా నిత్య జీవితంలో జరుగుతున్న ఘటనలకు అక్షర రూపం **“కారా”** రచనలని ఆయన పేర్కొన్నారు. **విరసం రచయిత చలసాని ప్రసాద్** మాట్లాడుతూ **విశాఖ మహానగరంలో సాహిత్య రంగానికి రావిశాస్త్రి, కారా మాస్టారులను సూర్య చంద్రులుగా అభివర్ణించారు.** ఈ సందర్భంగా“కారా” రచించిన **“కోర్టు మార్షల్” నాటకం పుస్తకాన్ని ఆవిష్కరించారు**.

**“కారా” రచనలు అజరామరం– మాజీ మేయర్ సుబ్బారావు:** తెలుగు భాష ఉన్నంతకాలం సాహిత్య చరిత్రలో కాశీపట్నం రామారావు రచనలు సజీవంగా ఉంటాయని సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలుస్తాయని మాజీ మేయర్ డీవీ సుబ్బారావు అన్నారు. మద్దిల పాలెం కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం **“కాశీపట్నం నవతీతరణం తెలుగు కథ వెలుగు”** కార్యక్రమం నిర్వహించారు. **“కారా”** మస్టారు గణిత శాస్త్రంలో ఉపాధ్యాయుడైనప్పటికీ సాహిత్య ప్రక్రియ ద్వారా మహోన్నత శిఖరాలను అధిరోహించారని సుబ్బారావు అన్నారు. **ప్రభుత్వం మాస్టారికి పద్మభూషణ్ బిరుదు ఇవ్వకపోవడం దురదృష్టమన్నారు.** “కారా” 90వ జన్మదినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగానాయన్ను సన్మానించారు. సభలో**మాస్టారి శిష్యులు రచించిన నవతీతరణోత్సవం, హంసపాదు, కలశపూడి కథలు వంటి పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు.** ఈ సందర్భంగా **“కారా”** మాస్టారి వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అంతకుముందు **వంగపండు రచించిన “యజ్ఞం” నాటకాన్ని సినీనటుడు, దర్శకుడు** ఎస్.కె.మిశ్రో **దర్శకత్వంలో** ప్రదర్శించారు. **“కారా” మాస్టారి శిష్యులు కుటుంబసమేతంగా హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**

ఆదర్శాలు, లక్ష్యాలు, నియమాలు మరచినప్పుడే అపజయం పాలవుతాము – నెహ్రూ

# విద్యా,ఉద్యోగ సమాచారం




హైదరాబాద్‌లోని ఆనందనగర్‌లోని కమ్యూనిటీ హాలులో ఫెడరేషన్ ఆఫ్ బ్రాహ్మిణ్అసోసియేషన్ సమావేశంనవంబరు30వతేదీన అసోసియేషన్ అధ్యక్షులు దోరణాల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా లక్ష్మీనాధాచార్యులు పాల్గొనగా,ఆకెళ్ళపార్వతి పాల్గొని ప్రసంగించారు. దైవజ్ఞశర్మ, ప్రముఖసామాజిక సేవకురాలుశ్రీమతి హైమావతి, యన్.ఆర్. ఐపి.రఘుకుమార్,శోమా పెరిందేవి, కుమారిశ్రీకరుణ, మురళీదేశ్‌పాండే, పి.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.
సేకరణ:దోర్భల కాశీనాథ్‌శర్మ.

## 10.313 పోస్టులతో ఏపీ డీఎస్సీ - 2014

- టెట్ కమ్ టీఆర్టీ షెడ్యూల్ జారీ: **2014** నవంబరు **21**
- పరీక్ష ఫీజు చెల్లింపు: డిసెంబరు **2** నుండి **2015** జనవరి **16**
- ఏపీ న్‌లైన్ మరియు ఈ సేవా కేంద్రాల్లో ఫీజు చెల్లించవచ్చు
- ధరఖాస్తులు ధాఖలు: డిసెంబరు **3** నుండి **2015** జనవరి **17** వరకు
- హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ గడువు: **2015** ఏప్రిల్ **25** వరకు

రాతపరీక్షల తేదీలు: **2015** మే **9, 10, 11**
ఎస్జీటీ పోస్టులకు పరీక్ష తేదీ: మే **9**
భాషా పండితులు, పిఈటీల తేదీ: మే **10**
స్కూల్ అసిస్టెంట్ల పరీక్ష తేదీ: మే **11**
ప్రాథమిక కీ విడుదల: మే **18**
కీ పై ఆన్‌లైన్లో అభ్యంతరాలకు గడువు: మే **19** నుండి మే **25** వరకు
తుది "కీ" విడుదల తేదీ: **2015** మే **27**
ఫలితాల ప్రకటన తేదీ: **2015** మే **28**

గతంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), ఉపాధ్యాయ నియామక పరీక్ష (డిఎస్సీ)లను విడివిడిగా నిర్వహించగా ఈ సారి రెండిటినీ కలిపి "టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ కమ్ టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్" (టెస్ట్ కమ్ టీఆర్‌టి) పేరుతో ఒకే పరీక్షగా నిర్వహిస్తారు. **1849** స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, **812** భాషా పండితుల పోస్టులు, **156** పీఈటి పోస్టులు **6244** ఎస్జీటీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు మొదట ప్రకటించినా తర్వాత మున్సిపల్ పోస్టులు కలవడంతో (స్కూల్ అసిస్టెంట్స్ **184**, లంగ్వేజ్ పండిట్స్ **214**, పీఈటీ, **41**, ఎస్జీటీ పోస్టులు **813**) (ప్రభుత్వ జిల్లా పరిషత్ మండల పరిషత్ మరియు మున్సిపల్ స్కూళ్లలోని పోస్టుల భర్తీకీ ఆయా విభాగాలు ప్రత్యేక నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు. ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తు ప్రొఫార్మాను **www.dseap.gov.in** వెబ్‌సైట్‌లో పొందవచ్చు,. షెడ్యూల్‌తో పాటు సిలబస్, నిబంధనలు, మార్గదర్శకాలు, జిల్లాలవారీగా ఖాళీల వివరాలు వెబ్‌సైట్లో ఉంటాయి.

## ఐబీపీఎస్ స్పెషలిస్ట్ ఆఫీసర్లు

**ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) స్పెషలిస్ట్ ఆపీసర్ (21 జాతీయ బ్యాంకుల నుంచి) పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఖాళీలు సుమారు 2,200**

**(21 జాతీయ బ్యాంకుల నుంచి): ఐటి ఆఫీసర్:** కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్లఓ ఇంజనీరింగ్ లేదా పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

**అగ్రికల్చరల్ ఫీల్డ్, ఆఫీసర్:** అగ్రికల్చర్/హార్టికల్చర్/ఏనిమిల్ హజ్బెండ్రి/ వెటర్నరీ సైన్స్/డైరీసైన్స్/అగ్రి ఇంజనీరింగ్/ ఫిషరీస్ సైన్స్ ( పిసికల్చర్/అగ్రి మార్కెటింగ్ అండ్ కో అపరేషన్/ కో ఆపరేషన్ అండ్ బ్యాంకింగ్/ ఆగ్రో ఫారెస్ట్రీ నాలుగేళ్ల డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

**రాజభాష అధికారి:** హిందీలో పీజీ డిగ్రీ, డిగ్రీ స్థాయిలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

**లా ఆఫీసర్:** ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణతతో పాటు బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొంది ఉండటం అవసరం.

**హెచ్ఆర్/పర్సనల్ ఆఫీసర్:** ఏదైనా డిగ్రీతో పాటు పర్సనల్ మేనేజ్‌మెంట్/ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హెచ్ఆర్/హెచ్ఆర్‌డీ/సోషల్ వర్క్/ లేబర్ లాలో పీజీ డిగ్రీ లేదా పీజి డిప్లొమా అవసరం


**మార్కెటింగ్ ఆఫీసర్:** మార్కెటింగ్‌లో ఎంబీఏ లేదా పీజీడీబీఏ/ పీజీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.**వయస్సు 20 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి.ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా, **ధరకాస్తు ఆన్‌లైన్‌లో, చివరి తేది డిసెంబర్ 9,** వెబ్‌సైట్:www.ibps.in

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసోసియేటెడ్ బ్యాంక్స్ క్లరికల్ 6425 పోస్టులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసోసియేటెడ్ అనుబంధ బ్యాంకుల్లో క్లర్కు **6425 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసింది.**
**ఖాళీలు:** స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ – 2200 (ఆంధ్రప్రదేశ్ – 240, తెలంగాణ – 1000), స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ – 725, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ పాటియాలా – 1200, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్ కోర్ – 1300, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్ – 1000, **అర్హతలు:** ఏదైనా డిగ్రీ **ఉత్తీర్ణులై ఉండాలి.వయస్సు: 1 డిసెంబర్ 2014 నాటికి 20 నుండి 28 ఏళ్ల మధ్య**
–+&†*.<ŠÚ²dŸ$<ǘq+: నవంబరు 20 నుండి ఆన్‌లైన్‌లో ఉంటాయి. **చివరి తేదీ: 7 డిసెంబర్,** వెబ్‌సైట్:www.sbi.co.in

# గౌతముని ఏనుగు

మహాభారతములోని కథ




చిన్నారుల పేజి



ఒకసారి గౌతమ మహర్షి అడవిలో తపస్సు చేసుకుంటూ ఉండగా తల్లిలేని ఒక ఏనుగు పిల్ల కనిపించింది. స్వాభావికముగా దయార్థహృదయుడైన ఆ గౌతముడు ఏనుగు పిల్ల మీద జాలిపడి దాన్ని ఆశ్రమానికి తీసుకు వచ్చి పెంచుకున్నాడు. కాలక్రమేణ అది పెరిగి ఎద్దయింది.ఇ లా ఉండగా ఒకరోజు ధృతరాష్ట్రుడనే మహారాజు గౌతముని వద్దకు వచ్చి ఏనుగును తనకిమ్మని అడిగినాడు. గౌతముడు "తల్లీ తండ్రి లేని ఈ ఏనుగును నా సొంత బిడ్డలా పెంచుకుంటున్నాను. ఇది నేను లేనప్పుడు ఇది నేను లేనప్పుడు నా అశ్రమాన్ని పరిక్షిస్తుంది. యజ్ఞాలకు అడివి నుంచి దర్భలు సమిథు తెస్తుంది. కాబట్టి ఈ ఏనుగును కోరకు" **అని చెప్పాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు** "నీవు అడిగినన్ని గోవులు కావలసినంత బంగారము ఇస్తాను. ఈ ఏనుగును నాకు ఇవ్వు." **అని అడిగాడు.** "రాజా! దీని చిన్నప్పటినుంచి ఎంతో ప్రేమగా పెంచుకుంటున్నాను. నీవు ఎన్ని గోవులిచ్చినా నాకు అక్కరలేదు. మునివేషములో ఉన్న నాకు హిరణ్యముతో అసలు అవసరములేదు" **అని బదులిచ్చాడు గౌతముడు.**

**ధృతరాష్ట్రుడు** "మునులకు అవసరమైనవి గోవులుకాని ఏనుగులు కావు. ఐశ్వర్య చిహ్నాములైన ఏనుగులు. రాజుల వద్దనే ఉండాలి కదా! రాజునైన నేను స్వయముగా వచ్చి ఏనుగును ఇమ్మనినా కాదంటావా?" అని న్యాయం అడిగాడు. అది విని సూక్ష్మబుద్ధి అయిన గౌతముడు "పుణ్యాత్ములు ఆనందించే పాపాత్ములు దు:ఖించే యమలోకానికి వెళదాము రా! యమ సభలోనే న్యాయనిర్ణయం జరుగని" **అని అన్నాడు.**

ధృతరాష్ట్రుడు: "నాస్తికులు పాపాత్ములు సహింపరాని బాధలు పడతారు ఆ దారుణమైన యమలోకములో, నేను రాను."

గౌతముడు: "సమవర్తి అయిన యమధర్మరాజు వద్దకు వెళదాము. అతనే న్యాయం చెప్తాడు."

ధృతరాష్ట్రుడు: "అక్కాచెల్లెళ్ళను తల్లిదండ్రులను దయతో చూసుకునే వారే ఆయన దగ్గరకు వెళ్ళగలరు. నేను రాలేను."

గౌతముడు: "అయితే వైకుంఠధామ సమానమైన గంగాతీరానికి వెళదాము. వస్తావా?"

ధృతరాష్ట్రుడు: "అతిథి అభ్యాగతులకు పెట్టి ఆ తరువాత తినే వాళ్ళే అక్కడికి వెళ్ళి పుణ్యం సంపాదించగలరు. నేనెందుకు వస్తాను?"

గౌతముడు: "పోని పవిత్రమైన మేరువనానికి రా!"

ధృతరాష్ట్రుడు: "సత్యము దయ మృదువర్తనము బూతదయ ఉన్నవాడే అక్కడికి వెళ్ళగలడు. వేరే చోట చెప్పు."

గౌతముడు: "విష్ణుస్వరూపుడైన నారదుని విహారస్థలానికి వెళదాము. పద! అప్సరసలు కిన్నెరులు ఉంటారక్కడ"

ధృతరాష్ట్రుడు: "సంగీత నృత్యాలతో దేవతార్చన చేసి పుణ్యాత్ములే వెళ్ళగలరక్కడికి. నా వల్ల కాదు"

గౌతముడు: "అలాగా! అయితే దేవతలు విహరించే ఉత్తర కురుభూములకు వెళదాం రా!

ధృతరాష్ట్రుడు: "కామము హింస మొదలైనవి లేని వాళ్ళు అక్కడికి వెళతారు. వచ్చుట నా తరము కాదు."

గౌతముడు: "అమృతకిరణాలకు ప్రసరించి లోకాలను ఆనందమయము చేసే చంద్రుని వద్దకు వెళదాము. సరేనా?"

ధృతరాష్ట్రుడు: "దాననిరతులు పరమ శాంతచిత్తులు అక్కడికి వెళ్ళగలరు. వచ్చుట నాకు సాధ్యము కాదు."

గౌతముడు: సమస్త లోకాలకు అన్నప్రదాత ఆ సూర్యభగవానుడు. ఆయన వద్దకు వెళదాము. బయలుదేరు."

ధృతరాష్ట్రుడు అమ్మో! తపస్వి ధ్యాయనిరతులే ఆయన దర్శనము చేయగలరు. నన్ను విడిచిపెట్టు."

గౌతముడు: "పోనీ వరుణుడు దగ్గరకు వస్తావా?

ధృతరాష్ట్రుడు: "అగ్నిహోత్రము యాగాలు చేసిన వాళ్ళైతే ఆయన దగ్గరకు వెళ్ళగలరు."

గౌతముడు: "దేవరాజై ఇంద్రుని సన్నిధిలో న్యాయం అర్థిద్దాము"

ధృతరాష్ట్రుడు: "శూరులు సోమయాజులు కానీ అక్కడికి వెళ్ళలేరు. నేను రాను"

గౌతముడు: "ప్రజాపత్య లోకానికి వెళదాము."

ధృతరాష్ట్రుడు: "అశ్వమేధ యాగాలు చేసిన వాళ్ళకు స్థానమిది."

గౌతముడు: "గోలోకం?"

ధృతరాష్ట్రుడు: తీర్థాలు సేవించినవారే బ్రహ్మచ్య వ్రతం నచేసిన వాళ్ళు గోలోకానికి చేరెదరు. నేనెలా రాగలను?"

గౌతముడు: "సరే! అయితే బ్రహ్మసభకు వెళదాము రా!"

ధృతరాష్ట్రుడు: "అసంగులు (లౌకిక బంధాలు లేనివారు) ఆధ్యాత్మవిద్య తెలిసినవారు వెళ్గలరు అక్కడికి. నావంటి వాడు ఆ లోకము చూడనే లేడు."

ధృతరాష్ట్రుని విజ్ఞానము చూసి గౌతముడు "మహానుభావా! నీవు దేవేంద్రుడవు. ఏ ఏ పుణ్యాలు చేస్తే ఏ ఏ లోకాలు వస్తాయో దేవేంద్రుని తప్ప ఇంకెవరికి తెలుసు?" అని పాదాభివందనము చేశాడు గౌతముడు. "అయ్యా! నేను మారువేషముధరిస్తే దేవతలే కనుక్కోలేరు. మీరు మహానుభావులు కాబట్టి నా నిజరూపం గుర్తుపట్ట గలిగారు. మీరు ఈ ఏనుగుతో సహా స్వర్గలోకానికి వచ్చి మమ్ము ఆనందింపచేయండి" అని ప్రార్థించాడు దేవేంద్రుడు. సంతోషించి గౌతముడు తన ఏనుగుతో సహా స్వర్గానికి వెళ్ళాడు.

***<u>పిల్లలు ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాము:</u>***

ఏ పుణ్యకార్యములు మనము చేయవలెనో తద్వారా ఏ ఏ పాపకార్యములు మనము చేయకూడదో వివరముగా దేవేంద్రుడు మనకు ఈ కథలో బోధించినాడు. (ధృతరాష్ట్రుడు అంటే శరీరమును ధరించినవాడు. అంటే మానవుడు. కాబట్టి మానవుడు ఏ పుణ్యకార్యాలు చేయాలో మనకు ఈ కథలో తెలిసింది.) కానీ అందరూ అన్నీ చేయలేరు. ఉదాహరణకు కలియుగములో అశ్వమేధ రాజసూయ యాగములు చేసే అర్హత మానవులకు లేదు. కాబట్టి అందరూ చేయదగ్గ పుణ్యాకార్యలు మనము తప్పకుండా చేయాలి. తల్లిదండ్రుల సేవ, అతిథి సేవ, సత్యం,భూతదయ, గీతనృత్యాదులతో దేవతార్చన, దానము, స్వాధ్యాయము, తీర్థయాత్రలు, బ్రహ్మచర్య పాతివ్రత్యాది వవ్రతములు.

ఇతరుల నుంచి ఆశించినట్లే నీ ప్రవర్తన కూడా ఉండాలి – రామకృష్ణ పరమహంస



# డిసెంబరు నెల రాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



మీ కులాచారమును సంబంధించిన పుణ్యకార్యములు చేస్తుంటారు. ధర్మ పుణ్యకార్యములు అధికం చేస్తారు. అలాగే ఇష్టార్థ లాభం చేకూరుతుంది. కలహములకు దగ్గరకు చేరవద్దని ప్రత్యేక సలహా. అలాగే వుద్యోగ విషయంలో వ్యాపార విషయంలో మీరు అనుకున్న రీతిగా పనులు పూర్తి చేసుకుంటూ లాభాలు అందుకుంటారు. కుటుంబ సభ్యుల ద్వారా అవరోధం లేకపోవడం, అన్ని విధాలుగా శుకార్యములు, శుభ ఫలితాలతో కాలక్షేపం అవుతుంది. ఆర్థిక విషయముల యందు ఆదాయం మరియు ఖర్చులు ఋణములు విషయంలో ఫలితాలు సానుకూలము. ఆరోగ్య విషయంలో అనుకూల సహకార వాతావరణం ఉంటుంది. విద్యార్థులకు మంచి ఫలితాయి అందుతాయి.

**వృషభం:**




సకాలంలో అన్నవస్త్రములు కూడా అమరని స్థితి ఉంటుంది. శారీరకంగా పుష్టిని కోల్పోవు అవకాశం ఉంటుంది. బంధు మిత్రుల రాకపోకలు అధికంగా ఉంటాయి. మీ యొక్క ప్రతి ప్రయత్నమునా చికాకులతోనే సానుకూలంగా పూర్తి అవుతుంది. ఉద్యోగ రీత్యా తిరుగుడు అధికంగా ఉంటుంది. ఋణచికాకులు కొంచెం ఉంటాయి. ఆరోగ్యం విషయంలో బహు జాగ్రత్తలు పాటించి మంచి స్థితి అందుకుంటారు. ఆ జీర్ణ చికాకులు తప్పనిసరిగా ఉంటాయి.

**మిథునం:**



ప్రతి పనీ చాలా సునిశితంగా పరిశీలించి చేయవలసిన కాలము. భార్య పుత్రుల ద్వారానే కాకుండా, కుటుంబ పెద్దల ద్వారా కూడా ఒత్తిడి పెరుగుతుంది. సోదరులతో బహు జాగ్రత్తగా వుండవలసిన కాలము. అనుకోని చికాకులు ఎక్కువగా ఉంటాయి. ఎవరినీ నమ్మి ఏ పనికీ శ్రీకారం చుట్టవద్దని సూచన. బంధుమిత్రుల యొక్క రాకపోకలు వుద్యోగ వ్యాపార విషయంలో సమస్యలు తెస్తాయి. తరచుగా దేశాంతర వాసం చేయు అవకాశం ఉన్నది. ఆర్థిక విషయముల యందు ఆదాయం రావడం బాగానే ఉండి, ఖర్చులు అధికం అవుతాయి. యిబ్బంది ఉండదు. ఆరోగ్యం విషయంలో తరచుగా చిన్న చిన్న చికాకులు రావడం సరిచేసుకోవడం వంటివి కలుగుతాయి.

**కర్కాటకం:**



ప్రతిపనికీ శారీరక శ్రమ, ధన ఒత్తిడి రెండు ఉంటాయి. విరోధభావం ప్రదర్శించే వ్యక్తులకు చాలా దూరంగా ఉండవలెను. మౌనం చాలా అవసరం. వృత్తి విషయముల యందు ప్రతి పనీ స్వయంగా చేసుకోవడం ఉత్తమం. ఋణవిషయాలలో ముందు జాగ్రత్తలు పాటించాలి. 15వ తేదీ నుండి తరచుగా మీకు మనస్సును పాడు చేయు వార్తలు వింటారు. నవగ్రహ స్తోత్రం రోజు పారాయణం చేయడం మంచిది. ఆర్థిక విషయములయందు ఆదాయం రావడం బాగున్నా, ఖర్చులు నియంత్రించలేరు. మరియు ఋణ చికాకులు తప్పవు. ఆరోగ్యవిషయంలో చిన్న చిన్న చికాకులు ఉంటాయి. గురుబలం దృష్ట్యా విద్యార్థులకు అనుకూల స్థితి ఉంటుంది.

**సింహం :**



ప్రతిపనిలోను, ధైర్యమూ తెలివి రెండూ ప్రదర్శించి కావలసిన రీతిగా మీ యొక్క స్థితిని, గతిని మార్పుచేసుకుంటారు. అంతేకాకుండా అందరి నుండి సహకారం కూడా చాలా విశేషంగా ఉంటుంది. వ్యవహార సానుకూలం బాగుంటుంది. ఉద్యోగ విషయంలో మరియు వ్యాపార విషయంలోను మంచి ఫలితాలు ఉంటాయి. వస్త్ర ధన ధాన్య లాభం చేకూరుతుంది. మనోల్లాసం, పుణ్యకార్యముల యందు అసక్తితో కాలక్షేపం చేస్తుంటారు. ఆస్తి విషయములయందు అనుకూలవే. ఖర్చులను దాట గలుగుతారు. ఆర్థిక లాభాలు బాగా ఉంటాయి. ఋణ చికాకులుండవు. ఆరోగ్య విషయంలో అనుకూల స్థితియే. విద్యార్థులకు గురుబలం లేకపోయినా, శుక్రబలం దష్ట్యా మంచి ఫలితాలుంటాయి.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



చికాకులు వెంబడిస్తున్నా ప్రతి పనిలోను తెలివిగా ప్రవర్తించి సమస్యలను దాటవేస్తారు. అన్ని పనులలోను, శరీరం సహకరించక పోవచ్చు. తరచుగా కోపము, ఆవేశముకు గురి అవుతారు. పుత్ర మిత్ర కళత్రములతో కలసి సత్ కాలక్షేపం చేస్తారు. వాహన సౌఖ్యం బాగుంటుంది. దైనందిన కార్యక్రముఉలో అన్ని పనులలో ఆసల్యం చోటు చేసుకుంటుంది. వుద్యోగ విషయంలో అధికార సహకారం సరిగా ఉండదు. మాతృసౌఖ్యం బాగుంటుంది. ఆర్థిక విషయములయందు కార్యకాలపాలు మరియు ఋణవ్యవహారములు చాలా తెలివిగా ప్రవర్తిస్తారు. ఆరోగ్య విషయంలో అంతా సుఖంగా ఉంటారు. విద్యా విషయంగా అంతా శుభఫలితాలు అందుకుంటారు.

**తుల :**



కొత్త ప్రయోగాలు ఏమీ చేయకుండా కేవలం పాత వ్యవహారములు, సమస్యల మీద దృష్టి ఉంచితే మీకు చాలా అనుకూల స్థితి ఉంటుంది. ఎప్పుడయినా కొత్త వ్యవహారముల జోలికి వెడితే అవి ఇబ్బందులు సృష్టిస్తాయి. ఉద్యోగ విషయంగా తెవిగా సమస్యలు దాటవేస్తారు. వ్యాపారము విషయంలో ఒత్తిడి వుంటుంది. కానీ దాటవేస్తారు. అందరితోను మంచిగా వ్యవహరించి కార్యములు చక్కబెడతారు. శుభకార్యముల యందు దృష్టి ఎక్కువ ఉంచుతారు. ఆర్థిక విషయాలయందు అనుకూల స్థితి నెలకొనివుంటుంది. ఆదాయమునకు తగిన ఖర్చులు చేసుకుంటు వెడతారు. ఆరోగ్య విషయములలో యిబ్బందులు ఉండవు. కానీ నేత్ర, జ్వర చికాకులు రాగలవు. విద్యార్థులకు కాలం అనుకూలమే.

**వృశ్చికం:**



మీ మాటతీరు, మీ తెలివి అందరూ మెచ్చుకునేలాగ మీ ప్రవర్తన సంఘంలో చక్కగా ఉంటుంది. అందరితో మీరు స్నేహంగా ఉంటారు. అందరి నుండి మంచి స్నేహం పొందుతారు. కష్టం తెలియని స్థితిగా కాలం గడుపుతారు. మీకు అనుకూలం అనే అంశాలు మాత్రమే చేసుకుంటూ మిగిలిన విషయముల జోలికి వెళ్ళకుండా చాలా సుఖంగా కాలక్షేపం చేస్తుంటారు. అన్ని పనులు సాధారణ స్థాయి కంటే ఎక్కువ లాభస్థాయినే సూచిస్తాయి. కుటుంబ విషయం అనుకూలంగా ఉన్నది. ఆర్థికవియాలయందు ఆదాయం, వ్యయం, ఋణములు అన్నీ సానుకూలంగా ఉండడం ఒక విశేషం. అంతేకాక ఆరోగ్య విషయాలలో చిన్న చిన్న ప్రతిబంధకములు మినహా పెద్దగా ప్రతిబంధకములు ఉండవు. విద్యార్థులకు ఒత్తిడి ఉంటుంది.

**ధనుస్సు :**



మంచి మంచి ప్రణాళికలు చేస్తారు. తద్వారా మీ స్నేహితులు మరియు బంధువుల దగ్గర చక్కటి గౌరవమర్యాదలు అందుకుంటారు. ఆర్థికంగాను మరియు శుభకార్య విషయంగాను అందరి నుండి సహకారం అందుకుంటారు. అందువలన చాలా ఆనందంగా ఉంటారు. ఏ విధంగాను లోటు వుండదు. ఉద్యోగ, వ్యాపార విషయములలో మరియు యితర విషయములలో చాలా సానుకూల వాతావరణం ఉండడం వలన మంచి ఫలితాలు ఆర్థిక విషయాల యందు ఆదాయం మందగమనంగా అందుకుంటారు. ఖర్చులు ప్రతిబంధకం కాదని తెలుసుకోండి. ఆరోగ్య విషయంలో పెద్దగా యిబ్బంది ఉండదు. విద్యార్థులకు మంచి సౌఖ్యవంతమయిన ఫలితాలు ఉంటాయి.

**మకరం :**



ప్రతి విషయంలోను బహు జాగ్రత్తలు పాటించాలి. ధైర్యము తెలివి రెండు కూడా పనిచేయని పరిస్థితి ఉంటుంది. సమయం, సందర్భం లేకుండా కలహములు రాగలవు. అందరితోను బహు సామరస్య ధోరణిలో మెలగవలసిన అవసరం ఉన్నది. 15వ తేదీ నుండి చికాకులు పెరుగుతాయి. దూరప్రాంత ప్రయాణములు ఎక్కువ చేయవద్దని ప్రత్యేక సూచన. గాయములు ఆయుధ, చోరబాధలు బాగా పెరిగే అవకాశం ఉంటుంది. ఆర్థిక విషయములయందు ఖర్చులు అనవసర విషయములలో పెరుగగలవు. ఆదాయం రావడం మాత్రం కష్టంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో చిన్న చిన్న యిబ్బందులు తప్పవు కుజ, శుక్ర శాంతి శ్రేయస్కరం.

**కుంభం :**



తెలివిగా ప్రవర్తిస్తారు, ధైర్యం కొన్ని సందర్భాలలోన లోపం వస్తుంది. బంధుమైత్రి, కీర్తి వృద్ధి ఈనెలలో బాగా వుంటాయి. అనుకున్న రీతిగా వస్తుకొనుగోలు చేసుకుంటారు. సుఖ జీవనమునకు అవకాశం బాగా ఉంటుంది. అపవాదులు ఎక్కువగానే ఉంటాయి. వ్యయ కుజ లాభ రవి శుక్రుల దృష్ట్యా 15వ తేదీ తరువాత స్థానచలన ప్రయత్నాలు చేయడం శ్రేయస్కరం. అనుకున్న రీతిగా పనులు పూర్తి చేసుకొనే ప్రయత్నంలో శ్రమకు గురిఅవుతారు. ఆర్థిక విషయములయందు మీరు ఆదాయం తక్కువగా పొందినా ఖర్చులు మాత్రం నియత్రించగలరు. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు పాటించి యిబ్బంది లేకుండా కాలక్షేపం చేస్తారు.

**మీనం :**



విద్యా విషయము, వినోద విషయం, విజ్ఞాన విహార యాత్రల విషయంగా దృష్టి ఎక్కువ ఉంచుతారు. చాలా చక్కటి కాలము. అంతా సానుకూలంగా నడుపుకుంటూ ముందుకు వెడతారు. కానీ లోపల ఏదో తెలియని భయం బాధ ఉంటాయి. వృత్తి విషయంలో లాభ, కుజ ప్రభావంగా మంచి ఫలితాలు ఉంటాయి. శుభకార్య ప్రయత్నాలు సానుకూలంగా మారుతాయి. కుటుంబ సభ్యుల సహకారం మాత్రం చాలా అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక విషయముల యందు ధనవ్యయం అధికంగా ఉంటుంది. ఆదాయం కూడా బాగా అందుతుంది. ఆరోగ్య విషయంలో మంచి ఫలితాలు అందుతాయి.

మానవుని ఆలోచనా తీరుపైనే అతని అభివృద్ధి ఆధారపడి ఉంటుంది - స్వామి వివేకానంద

# వరులు:




**1.** మధ్వ,కౌశికస, ముప్పవరపు సుధీర్, పుతే:29-5-1977, ఉదయం గం॥5. 58 నిము॥, అద్దంకి, ఎత్తు:5.2, నక్షత్రం:హస్తా 4వ పాదం, విద్య : బి.టెక్, ఉద్యోగం:సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ (ఇమ్యూలెక్స్) నెలకు జీతం:3లక్షలు, ఎడమ మోకాలి క్రింద జైపూర్ కాలు కలిగి ఉన్నాడు.**కావి:**మంచి సాంప్రదాయం, పి.జి. ఉంటేచాలు, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**యం. లక్ష్మీనరసింహ రాఘ వేంద్రరావు, ఇం.నెం.3-92-1, ఐ.యల్.టి.డి.కాలని, కొత్తపేట, చీరాల, ప్రకాశంజిల్లా, సెల్: 9849806827. (6-2)

**2.**వై.తె., భారద్వాజస, స్వయంపాకుల శివరామకృష్ణప్రసాద్, పుతే:15-9-1987, నక్షత్రం: మృగశిర 1వ పాదం, ఎత్తు:5.9, రంగు: చామనచాయ, విద్య:యజుర్వేదం (పుష్పగిరి పీఠం, హైదరాబాద్), ఉద్యోగం:, ధర్తీ డ్రెడ్జింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో ప్రధాన పురో హితుడు, జీతం:నెలకు 35వేలు, **కావి:** 10వ తరగతి/ఇంటర్/డిగ్రీ, వైదికులు, సంప్రదాయ కుటుంబం, **కాంటాక్టు:**స్వయంపాకుల లక్ష్మీనరసమ్మ, కంభంపాడు, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, సెల్:98481 67302, 9581378069.(6-3)

**3.**వై.తె., కౌశికస, సాగి వంశీకృష్ణ, పుతే:10-5-1985, నక్షత్రం:పూర్వాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.10, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం: హెచ్.పి.కంపెనీలో టీమ్‌లీడర్, జీతం:నెలకు 50వేలు, **కావి:**బి.టెక్/ఎం.టెక్/ఎంసిఏ/ఎంబిఏ, వైతె, ఎత్తు 5.5 పైన, సంప్రదాయ కుటుంబం, **కాంటాక్టు:**సాగి వెంకటనరసమ్మ, పవర్‌హౌస్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా, సెల్:889711 8258, 958137 8069(6-3).

**4.**వైదికులు, కాశ్యపస, తెల్కపల్లి వెంకటనరేష్, పుతే:10-11-1982, మధ్యాహ్నం 12.40, నక్షత్రం:పుబ్బ, ఎత్తు 5.8, రంగు:చామనచాయ, విద్య:ఎం.ఎస్సీ, బిఇడి (ఫిజిక్స్) ఉద్యోగం: కేశవరెడ్డి స్కూల్, కర్నూలు, టచర్, మెటీరియల్ కో ఆర్డి, జీతం: నెలకు 20వేలు, **కావి:**ఎత్తు 5.8, కనీసం డిగ్రీ కాని బిఇడి, టిటిసి, చామనచాయ, వైదిక వధువు, నియోగులైన ఫర్వాలేదు, **కాంటాక్టు:**టి.వి.సత్యనారాయణ (ల్యాబ్ టెక్నీషియన్) 3వ లైన్,యన్‌జిఒకాలని,పామూరు (మం),ప్రకాశంజిల్లా సెల్: 9848742467, 9492087884.(3-1)

**5.**వై.వె., గౌతమస, పుట్సా వెంకట నాగసాయి, పుతే:21-10-1976. సమయం: తెల్లవారు



జామున 2.20, సత్తెనపల్లి, నక్షత్రం:ఉత్తరఫాల్గుణి 2వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్(సివిల్) ఉద్యోగం: అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (గెజెటెడ్), పంచాయిత్ రాజ్ డిపార్ట్‌మెంట్, విజయవాడ సర్కిల్, జీతం:నెలకు 36 వేలు, కావి:శాఖబేధం లేదు,10వ తరగతి పైన, ఉద్యోగం ఉండాలి, సంప్రదాయ కుటుం బం, అబ్బాయిని కొడుకులా చూసుకోవాలి, కాంటాక్టు:పివినాగ సాయి, డోర్‌నెం.20-3/2-35/ 1, హౌస్‌ఆఫ్:ఎస్‌వి.సుబ్బారెడ్డి, శ్రీరాం టవర్స్ పక్కన, చిత్త శ్రీరామ్మూర్తి వీధి, అయోధ్యానగర్, విజయవాడ, సెల్:9848582622, 8500735818, 9542853297.

**6.** నందవరీక నియోగులు, శ్రీవత్సస, నర్మురళం అనిల్‌బాబు, పుతే:25-6-1978, నక్షత్రం: ధనిష్ట 4వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:ఎం.ఎ, తెలుగుపండిట్, మార్కాపూర్, ఉద్యోగం:తెలుగు టీచర్, ఎయిడెడ్ స్కూల్, మార్కాపురం, జీతం: నెలకు 26వేలు, **కావి:**డిగ్రీ చదివి ఉంటే చాలు, **కాంటాక్టు:**ఎన్.హనుమంతరావు , కేరాఫ్ రాఘవరెడ్డి యిల్లు, ఎస్‌సిబిసి కాలని మార్కాపూర్,ప్రకాశంజిల్లా, సెల్:9490256305.



**7.**శ్రీవైష్ణవ, జమదగ్ని, శ్రీనివాస పొద్దర్, పుతే:9-3-1981, సమయం: ఉదయం 11.30 నక్షత్రం:అశ్వని, ఎత్తు:5.5, విద్య:బి.ఎస్సీ, డిప్లమో ఇన్ ఎలక్ట్రానిక్స్, ఉద్యోగం:కటర్ కంటర్ గప్‌చ హైటెక్‌సిటి, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 6లక్షలు, **కావి:**గృహిణి, శాఖా బేధం లేదు, గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలి, ఉద్యోగం ఉన్నా లేకున్నా ఫరవాలేదు, **కాంటాక్టు:**శ్యామ సుందర్, సెల్:8686900911, 9000220208.(3-1)



# యజ్ఞోపవీతం వివాహబంధం


## వధువులు

**1.**ద్రావిడ,శ్రీవత్సస,మాచవోలు లక్ష్మీభవాని, పుతే: 27-10-1987,ఎత్తు:5,రంగు: చామన ఛాయ, నక్షత్రం: మూల4వపాదం,విద్య : యం.యస్.సి,ఉద్యోగం: ప్రైవేట్ ఫార్మసీ కంపెనీ, జీతం: నెలకు 15వేలు,**కావి:**పర్మినెంట్ గవర్నమెంట్,ఉద్యోగం, బ్యాంక్,ఎల్ఐసి, రైల్వే, టీచర్, ఫార్మసి కంపెనీ, **కాంటాక్టు:** కేరాఫ్ ఎం. రవిప్రసాద్, క్వార్టర్ నెం. 553, ఫేస్ 2, ఎస్‌డి ఎస్‌సి షార్, శ్రీహరి కోట, నెల్లూరు జిల్లా, ఫోన్: 08623 -245693, సెల్: 9492691035.

**2.**వై.క.,కామకాయన విశ్వామిత్ర, ఇరువంటి మౌనిక, పుతే:27-3-1993, నక్షత్రం:కృత్తిక 3వ పాదం, ఎత్తు: 5.3, రంగు:చామనఛాయ, విద్య: బి.టెక్ (ఇసిఇ), **కావి:** ఏదైనా మంచి చదువు ఉండి స్థిరమైన ఉద్యోగం కలవాడు, **కాంటాక్టు:**ఇరువంటి లక్ష్మీమనోహర్‌శాస్త్రి అచ్చం పేట, మహబూబ్‌నగర్ జిల్లా, సెల్:94905 54072, 9490 204296.

**3.**ప్రథమశాఖ వైదిక, కౌండిన్యస, మొక్కపాటి బాల భవానీ రేణుక, పుతే:17-5-1991, నక్షత్రం: ఆరుద్ర, ఎత్తు:4.10, రంగు:ఎరుపు, విద్య: బి.టెక్ (ఐటి), ఉద్యోగం:సాఫ్ట్‌వేర్, జీతం:నెలకు 13వేలు, **కావి:**బి.టెక్, ఎం.టెక్, సాఫ్ట్‌వేర్, గవర్న మెంట్, **కాంటాక్టు:**మొక్కపాటి సత్యనారాయణ, ఆర్‌ఎల్‌టి లెక్చరర్, డోర్‌నెం.27-8-7, జేడి సంత వారి వీధి, తణుకు, ప.గో॥ జిల్లా, ఫోన్: 088 19-226310, సెల్:9441556986.

**4.**ఆ.ని., కౌండిన్యస, కొప్పరపు సరస్వతి, పుతే: 5-9-1990, నక్షత్రం:పూర్వాభాద్ర 2వ పాదం, ఎత్తు:5.4, రంగు:పసిమి ఛాయ, విద్య: ఎం.టెక్, ఉద్యోగం:ఎల్ఐసి అసిస్టెంట్ (నూజివీడు బ్రాంచ్) ,**కావి:**బ్యాంక్, ఎల్‌ఐసిలో ఆఫీసర్ అయితే మంచి ది,లేదా సాఫ్ట్‌వేర్ , జీతం 50వేలు పైన ఉండాలి, వయసు2,3సం॥లు తేడా ఉండాలి, **కాంటాక్టు:** కె.రమాదేవి వైఫ్‌ఆఫ్: కె.వి. ఆర్.ఎం ప్రసాద్, 3-111/4,సుబ్బారావ్‌నగర్,గన్నవరం,కృష్ణాజిల్లా, సెల్: 9490 49 8471, 9490332908.



**5.**ఆదిశైవులు, భారద్వాజస, నడింపల్లి గాయత్రి,పుతే:4-7-1996, సమయం: ఉదయం 10.20, కందుకూరు, నక్షత్రం:ధనిష్ట, ఎత్తు:5.5, విద్య: ఇంటర్, **కాంటాక్టు:**నడింపల్లి వెంకట సుబ్బయ్య, కలవళ్ళ పోస్ట్, వైవై పాలెం మండలం, సెల్:9948057282, 9948801936.

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

మానవుడిని సంస్కారవంతుడిగా తీర్చిదిద్దేదే నిజమైన విద్య - స్వామి వివేకానంద

34వ,పేజీ తరువాయి . . .

**7.**ఆ.ని., ఆత్రేయస, డా॥గట్టుపల్లి గౌరిశంకర కృష్ణ, పుతే:1977, కందుకూరు, నక్షత్రం:పూర్వాభాద్ర , విద్య:బిడిఎస్, ఉద్యోగం: సొంత ప్రాక్టీస్, కందుకూరు, **కావి:** టీచర్/డిగ్రీ, **కాంటాక్టు:**డా॥జి.పూర్ణచంద్రరావు, డాక్టర్, కనిగిరి రోడ్ (లోకల్ బైపాస్), కందుకూరు, సెల్:9885625980.

**8.**ఆ.ని., భారద్వాజస, సింగంపల్లి కిరణ్‌కుమార్, పుతే:20-5-1985, సమయం:రాత్రి 8.05, నక్షత్రం:రోహిణి 2వ పాదం, ఎత్తు: 5.10, విద్య:ఎం.సిఎ, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ కాఫ్ జెమిని, జీతం:సంవత్సరానికి 6లక్షలు, **కావి:**శాఖ బేధం లేదు, ఎత్తు:5.4 పైన ఉండాలి, ఎంసిఎ, ఉద్యోగం, మంచి కుటుంబం, **కాంటాక్టు:**ఎస్.రామప్రసాద్, పిటి సెక్రటరీ, కర్నాల వీధి, నిగిరి, ప్రకాశం జిల్లా, సెల్:9000781965.

**9.**వై.వె., కౌశికస, డా॥పెరిపు ఫణి కుమార్, పుతే:27-9-1980, సమయం ఉదయం 11.45, నెల్లూరు నక్షత్రం: భరణి 2వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.11, విద్య:ఎంబిబిఎస్, ఉద్యోగం:మెడికల్ ఆఫీసర్, దక్కెలి, నెల్లూరు ఇల్లా, **కావి:**శాఖా బేధం కలదు, డాక్టర్/సాఫ్ట్‌వేర్, ఉద్యోగం:లేకపోయిన ఫరవాలేదు, **కాంటాక్టు:**పి.నాగేశ్వరరావు, 27-2-1672, లక్ష్మీనగర్, దర్గా దగ్గర, నెల్లూరు, ఫోన్:0861-321491, సెల్:9491240810, 9493913083.

**10.** ఆ.ని., సౌనకస, వవ్వేటి వెంకట వంశీ కృష్ణ, పుతే:25-6-1975, మయం: 2.50, నెల్లూరు, నక్షత్రం:పూర్వాషాఢ 4వ పాదం, ఎత్తు:5.11, విద్య:ఎంఎస్సీ జియోగజి, ఎంటెక్ (రిమోట్ సెన్సింగ్), ఉద్యోగం:టెస్టింగ్ ఇంజనీర్/కన్సల్‌టెంట్, ఎంఎన్‌సి, న్యూఢిల్లీ, జీతం:నెలకు 1.50 లక్షలు, **కావి:**పి.జి., ఎంసిఎ/ఎంబిఎ/బిటెక్/ఎం.ఎస్సీ, **కాంటాక్టు:**వి.రాజగోపాల్, ఫ్లాట్‌నెం.101, 2వ ఫ్లోర్, శ్వేచ్ఛా అపార్ట్‌మెంట్స్, పోలేరమ్మ గుడి దగ్గర, బ్యాంక్ కాలని, బివి నగర్, నెల్లూరు, ఫోన్:4903222251.

**11.**వై.వె., శ్రీవత్సస, ప్రాఖ్యా ఫణికుమార్ (కుడి అరచెయి లేదు), పుతే:2-7-1983, సమయం: 3.12, ఏఊలూరు, నక్షత్రం:ఉత్తరాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్ (ట్రిపుల్ ఇ), ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హెచ్‌సిఎల్, జీతం:నెలకు 75 వేలు, **కావి:** శాఖబేధం కలదు, వైదికులు మాత్రమే, **కాంటాక్టు:**పిఎస్ఎస్‌వి ప్రసాద్, కేరాఫ్ జె.వి.ఆర్ శర్మ, వైష్ణవీ నగర్, తిరుచానూర్, తిరుపతి, సెల్:9490224078/9160890198

**12.**ఆ.ని., లోహితస, సీతిరాజు పవన్ కుమార్,పుతే:2-9-1985, సమయం:రాత్రి 12.30, తెనాలి, నక్షత్రం:రేవతి 2వ పాదం, ఎత్తు:5.6, విద్య:ఎం.ఎస్సీ (ఫిజిక్స్), బి.ఇడి, ఉద్యోగం:స్కూల్ టీచర్, జీతం:సంవత్సరానికి 2లక్షలు,**కావి:**డిగ్రీ/పీజి, బి.ఇడి., ఎర్ర అమ్మాయి,**కాంటాక్టు:**ఎస్.కేశవరావు, ఇ-87, కెసిపి న్యూకాలని, మాచర్ల, గుంటూర్ జిల్లా, సెల్:8500444688, 9492472076.

**13.**వై.తె., మౌద్గల్యస, సంగవరపు సాయి సందీప్, పుతే:3-12-1986, సమయం: ఉదయం 9.15, నక్షత్రం:మూల 3వ పాదం, ఎత్తు: 5.4, విద్య:బి.టెక్(ఇసిఇ), ఎంటెక్, ఉద్యోగం:అసిస్టెంట్ ప్రొఫెసర్, సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ, చీరాల, **కావి:ఎత్తు** 5.2, బిటెక్/ఎంటెక్, **కాంటాక్టు:**ఎస్.నాగ మల్లీశ్వరశర్మ, 1-27-17/1, బాలసాయి నగర్, వైకుంతపురం, చీరాల, ప్రకాశం జిల్లా, సెల్:9849406825.

**14.**ఆ.ని., భారద్వాజస, కె.శ్రీనివాసకుమార్, పుతే:11-5-1980, సమయం:రాత్రి9.48, హైదరాబాద్, నక్షత్రం:రేవతి 1వ పాదం, రంగు:తెలుపు, ఎత్తు:6.0, విద్య:బి.టెక్(ఇసిఇ), ఉద్యోగం:సీనియత్ ప్రాజెక్ట్ మేనేజర్, వాల్యు లామ్స్, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 14 లక్షలు**కావి:**ఇంజనీర్/డాక్టర్, ఎంసిఎ అమ్మాయి, **కాంటాక్టు**, కె.కృష్ణ, ఫ్లాట్‌నెం.302, శ్రీలక్ష్మీరెసిడెన్సీ, వెంకటేశ్వర కాలని, నారాయణ గూడ, హైదరాబాద్, ఫోన్:040-66756123, సెల్:9246544818.

**15.**వై.వె., భారద్వాజస, రంగావజ్జుల సంజీవ రఘుకుమార్ (డైవర్సీ), పుతే:9-9-1978, సమయం:మధ్యాహ్నం 1.24, ఒంగోలు, నక్షత్రం:అనూరాధ 3వ పాదం, ఎత్తు:5.8, **కావి:**శాఖబేధం లేదు, డైవర్సీ పిల్లలు లేకుండా, **కాంటాక్టు:** ఆర్ఎస్ఎన్ శర్మ, 2-2-1137/3ఎ, న్యూ నల్లకుంట, హైదరాబాద్, సెల్:9390259353, 9490053455.

**16.**వై.తె., శ్రీవత్సస, భారతుల శ్రీరామచంద్ర మూర్తి (విడాకులు), పుతే:13-1-1981, సమయం:ఉదయం 10.10, ఒంగోలు, నక్షత్రం:ఆశ్లేష 2వ సాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.10, విద్య:బి.కాం., ఉద్యోగం:జె.ఎ.ఒ.ఎ.పి. ట్రాన్కో హైదరాబాద్, జీతం:నెలకు 35వేలు**కావి:**శాఖ బేధం లేదు, ఎవరైనా డిగ్రీ, 2వ వివాహమైనా ఫరవాలేదు, పిల్లలు ఉండకూడదు, **కాంటాక్టు:**బి.శ్రీరామచంద్రమూర్తి, ఫ్లాట్‌నెం.15, డోర్‌నెం.8-16-45/2, మైత్రి నగర్, రోడ్‌నెం.10, కాకతీయ కాలని, ఎల్.బి.నగర్, హైదరాబాద్, ఫోన్:040-24036450, సెల్:9849071202, 9966411381.

## మదనపల్లెలో బ్రాహ్మణ సమారాధన

నవంబరు 16వ తేదీ ఆదివారం చిత్తూరు జిల్లా, మదనపల్లె పట్టణమునందు వెలసిన శ్రీశంకర బ్రాహ్మణ సేవా సహకార సమితి ఆధ్వర్యములో, స్థానిక నిమ్మనపల్లి, రోడ్డు నందు అక్కగారి కుంట శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయ మామిడి తోట యందు కార్తీక సంధ్య (కార్తీక వనభోజనములు) కార్యక్రమము దిగ్విజయముగా నిర్వహింపబడినది. ఈ కార్యక్రమములో పట్టణ మరియు పరిసర ప్రాంత బ్రాహ్మణ కుటుంబీకులు అనేకమంది పాల్గొన్నరు. ఉదయం 7.30 గం॥ శ్రీఅభయాంజనేయస్వామి వారికి పంచామృతాభిషేకము, ఆకుపూజ, ధాత్రిపూజ రావించి తదుపరి 11.30 గం॥ సమితి కార్యకలాపములకు సంబంధించి వివరణాత్మక సమావేశము ఏర్పాటు జరిగింది. అనంతరం భోజనములు, సాంస్కృతిక, కార్యక్రమములు, ఆటల పోటీలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది **ఎస్.వి.రాఘవన్** సమావేశమునకు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించగా, **ఆడిటర్ ప్రసాద్, ఇండియన్ బ్యాంక్ స్థానిక ప్రధాన శాఖ నిర్వాహకులు శ్రీనివాసులు, న్యాయవాదులు సరస విద్యాసాగర్. సురభీరామగోపాలరావు, సుబ్రహ్మన్యశాస్త్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు, వి.నరసింహాచార్యులు, ఎ.ఎల్.శివకుమార్‌శర్మ** మరియు సమితి కార్యనిర్వాహక సభ్యులు, మహిళా విభాగం పాలకవర్గం పై కార్యక్రమములను పర్యవేక్షించి విజయవంతము చేసారు. అదేరోజును పుంగనూరు, చేడేపల్లి, ఏలమనేరు, చిత్తూరు పీలేరు బ్రాహ్మణ సంఘములు కూడా కార్తీక వన భోజనములు ఏర్పాటు చేశారు.

**సేకరణ: ఎం.ఆర్.నాగ పద్మకుమార్**

## తుఫాన్‌బాధితులకు 50వేల విరాళం

ఇటీవల ఉత్తరాంధ్రను అతలాకుతలం చేసిన హుద్ - హుద్ తుఫానులో నష్టపడిన బ్రాహ్మణ కుటుంబాలను ఉడుతా భక్తిగా ఆదుకో వాలన్న సంకల్పముతో, మదనపల్లి అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య మాజీ కార్యదర్శి గొల్లాపిన్ని కృష్ణమూర్తి దంపతులు అక్టోబరు 25వ తేదీ శనివారం, చిత్తూరు జిల్లా, మదనపల్లి పట్టణము, పాతకచేరి వీధిలో వెలసిన ధ్యాన మందిరమునందు బ్రాహ్మణ కుటుంబముల సమావేశమును ఏర్పాటు చేసి, దాతల నుండి 37వేలు, విరాళములను సేకరించి, దానికి 13 వేలను శ్రీమతి రమాదేవి, కృష్ణమూర్తి దంపతులు స్వయముగా జమచేసి 50 వేలు మొత్తమును విశాఖపట్టణము బ్రాహ్మణ సంక్షేమ సంఘము వారికి డి.డి. రూపములో అందించారు. శ్రీమతిరమాదేవి,కృష్ణమూర్తి, దంపతుల ఉదార స్వభావమును, సేవా తత్పరతను, బ్రాహ్మణ భక్తిని, అభిమానమును అందరూ కొనియాడారు. **సేకరణ: ఎం.ఆర్.నాగ పద్మకుమార్**



# ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



ఎ. సుదర్శనరావు, మియాపూర్,హైదరాబాద్,ఫోన్: 040-23046192,సెల్:9963203924.

**వధువులు:**

**1.** గో.వ్యా,(ని), భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే:17-10-1989, సమయం రాత్రి 7.32, రామచంద్రాపురం, ఎత్తు: 5.2, అందం, నక్షత్రం:పునర్వసు 3వ పాదం, విద్య:యం.బి.బి. ఎస్, ఉద్యోగం:**డాక్టర్, కాకినాడ, కావి:**శాఖ/ఉపశాఖలు, డాక్టర్, యం.,బి.బి.ఎస్., యం,డి., పి.జి., మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**ఎ,యస్,రావు, హైదరాబాద్, సెల్:9618087598, 09008767327. 8978942405.

**2.**ఆ.ని., కాశ్యపస, కోలపాక మనస్విని ఆనందమయి, పుతే: 24-9-1989, సమయం:ఉదయం 6.33, గుంటూర్, ఎత్తు: 5.6, అందం, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, విద్య:బి.టెక్, యమ్.యస్.సి., హైదరాబాద్, జీతం:నెలకు 45వేలు, **కావి:** బి.టెక్, సాఫ్ట్‌వేర్, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి రామకృష్ణ, హైదరాబాద్, సెల్:9848905357.

**3.**నందవదీకి (ని), కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే: 30-10-1989, హిందూపురం, రంగు:ఎరుపు, నక్షత్రం:స్వాతి 4వ పాదం, విద్య:ఎం.టెక్, **కావి:**శాఖ/ఉపశాఖలు, బి.టెక్/ఎం. టెక్/సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి రాము, మహబూబ్ నగర్, ఫోన్:0854-2247577, సెల్:9491307175, 9440 636965.

**4.**వై.తె., హరితస, బొడ్డుపల్లి రేఖ, తండ్రి వెంకటేశ్వర్లు, పుతే:5-11-1988, తెనాలి, నక్షత్రం:ఉత్తర, ఎత్తు:5.8, ఎరుపు, విద్య:బిఎస్‌సీ, డిగ్రి, ఉద్యోగం:విశాల్ యఫెక్ట్సు, **కాంటాక్టు:** యమ్.వి.ఆర్.నటరాజన్, హైదరాబాద్, సెల్:9294103008, 9963674080.

**5.**ఆ.ని., కౌడిన్యస, బూరుగుల సుచిత్ర, పుతే:16-8-1990, నక్షత్రం:ఆరుద్ర 2వ పాదం, ఎత్తు:5.2, రంగు:ఎరుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం:షోర్‌టెక్, హైదరాబాద్, జీతం:నెలకు 30వేలు, **కావి:**అదేశాఖ/బి.టెక్/పి.జి., **కాంటాక్టు:**బి.భారతి, సెల్:9885536313, 9885899480.

**వరులు:**

**1.**ఆ.ని., కాశ్యపస, ఏడిద రవికుమార్, పుతే:28-6-1981, సమయం:రాత్రి 10.30, హైదారాబాద్, నక్షత్రంకృత్తిక 2వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:బి.ఎ., ఉద్యోగం:సీనియర్ అసిస్టెంట్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, జీతం:నెలకు 25 వేలు, హైదరాబాద్, **కావి:**అదేశాఖ, డిగ్రి/ఇంటర్, **కాంటాక్టు:**తల్లి శారద, హైదరాబాద్, ఫోన్:040-646286812, సెల్:95531 55372.

**2.**వై.వె., కౌశికస, నారుమంచి వెంకటనాగలక్ష్మీ ఆనందకుమార్, పుతే:7-10-1980, నక్షత్రం:ఉత్తర 2వ పాదం, ఎత్తు:5.3, విద్య:బి.ఎ., విద్య:ఐటిఐ, యలక్ట్రికల్, ఉద్యోగం:సి.యమ్.ఎసి. ప్రయివేట్ లిమిటెడ్, హైదరాబాద్, జీతం:నెలకు 15వేలు, సొంతిల్లు, **కాంటాక్టు:**తల్లి సీతామహాలక్ష్మీ, మేనమామ కడియం హరనాధశాస్త్రి, ఫోన్:040-23045075, సెల్:8185026152, 9701358 738.

**3.**గో.వ్యా (ని), విష్ణువర్ధన, అనాసపురపు రాజగోపాల్, పుతే: 9-12-1977, నక్షత్రం:అనూరాధ 3వ పాదం, ఎత్తు:5.8, అందం, విద్య:బి.ఇ., ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టిసియస్, జీతం:నెలకు 80వేలు, సొంతిల్లు, కారు, **కావి:**శాఖబేధం లేదు, సాఫ్ట్‌వేర్, యమ్‌సిఎ, బిఇ, **కాంటాక్టు:**ఎ.రాజగోపాల్, హైదరాబాద్, సెల్:09885832978, 9000502002.

**4.**వై.తె., శాండిల్యస, అన్నావఝుల సంజీవకుమార్, పుతే:30-12-1987, సమయం:ఉదయం 9.20, కర్నూలు, ఎత్తు:5.11, విద్య:డిగ్రి, ఉద్యోగం:అకౌంట్స్, జీతం:నెలకు 10వేలు, **కావి:** గృహిణి, ఇంటర్, ఎ.వి.యన్.శర్మ, హైదరాబాద్, ఫోన్:040-65811510, సెల్:9703388526.

**5.**ఆ.ని., గౌతమస, పింగళి నరసింహం, తండ్రి శేఖరు, పుతే: 31-5-1974, నక్షత్రం:చిత్త 2వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:బి.కాం., మార్కెటింగ్ మేనేజర్, జీతం:నెలకు 25వేలు, **కాంటాక్టు:**హైదరాబాద్, సెల్:9440356643, 8341103549.

**6.**వై.తె., కౌడిన్యస, చరుకుపల్లి రామూరి వెంకటరమణ, పుతే: 13-3-1981, సమయం:మధ్యాహ్నం 1.00 నక్షత్రం:మృగశిర 2వ పాదం, రంగు:చామనఛాయ, విద్య: డిప్లమో కంప్యూటర్స్, ఉద్యోగం:సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్, జీతం:నెలకు 15వేలు, **కావి:**శాఖ బేధం లేదు, ఇంటరు, గృహిణి, **కాంటాక్టు:**తండ్రి వెంకటరమణ, హైదరాబాద్, సెల్:09724023562, 0966248892.

**7.**ఆ.ని., కాశ్యపస, కొలిపాక శ్రీకృష్ణసాకేత్, తండ్రి:కె.వి.యస్. పద్మకృష్ణ, పుతే:7-2-1987, సమయం:రాత్రి 1.22, గుంటూర్, నక్షత్రం:రోహిణి 1వ పాదం, విద్య:బి.టెక్, యం.బి.ఎ., యమ్.యస్.సి., హైదరాబాద్, జీతం:నెలకు 60వేలు, **కావి:** శాఖబేధం కలదు, ఎత్తు 5.3 పైన ఉండాలి, అందం, ఉద్యోగం, చదువు, **కాంటాక్టు:**హైదరాబాద్, సెల్:9848905357..

**8.**వై.వె., కౌశికస, కాసావఝుల వి.యల్.యన్.మూర్తి, తండ్రి ఆంజనేయులు, పుతే:17-2-1979, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, ఎత్తు:5.4 విద్య:ఎం.కాం., ఐ.సి.డబ్ల్యు.ఎ., ఉద్యోగం: ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, జీతం:నెలకు 30వేలు, **కావి:**శాఖబేదం కలదు, డిగ్రి, **కాంటాక్టు:**నలగొండ, సెల్:9160042991.

**మిగతా 37వ పేజీలో . . .**

36వ పేజీ తరువాయి. . . . . .

**9.**ఆ.ని., శ్రీవత్సస, కావూరి వై.యన్.యస్.రామకృష్ణ, తండ్రి నరసింహరావు, పుతే:2-12-1981, చిలకలూరిపేట, ఎత్తు:5.5, నక్షత్రం:శ్రవణం 1వ పాదం, అందం, సొంతిల్లు, విద్య:బి.కాం., టాక్స్‌కన్సల్‌టెంట్, సొంతం, జీతం:నెలకు 50వేలు, **కావి:**శాఖ/డిగ్రి, **కాంటాక్టు:**తండ్రి నరసింహరావు, హైదరాబాద్, సెల్:8500884455, 9700884455.

**10.**ఆ.ని., సాంఖ్యాయానస, కోనంకి ఫణిసాయిగోపాల్, పుతే:21-9-1982, నక్షత్రం: స్వాతి 3వ పాదం, ఎత్తు:5.11, విద్య:ఎం.బి.ఎ, ఉద్యోగం:శావ్, ఇస్రో, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 10లక్షలు, సొంతిల్లు, ఆస్తి, **కావి:**అదేశాఖ, డిగ్రి, పి.జి., ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్, ఫోన్:040-22311927, 040-27615048, సెల్:9441206396.

**11.**ఆ.ని., భారద్వాజస, కావూరి రామకృష్ణన్, పుతే:25-7-1955, సమయ: 12.20, జగ్గయపేట, నక్షత్రం:స్వాతి 4వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం:టెక్ మహేంద్ర, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 5లక్షలు, **కాంటాక్టు:**తండ్రి రంగారావు, హైదరాబాద్, ఫోన్:040-27036233, సెల్:9490626233.

## డిసెంబరు 25వ తేదీన హైదరాబాద్‌లో వివాహ పరిచయ వేదిక

**హైదరాబాద్:** నగరంలోని **కళ్యాణ కల్పతరువు** వారు **డిసెంబర్ 25వ తేదీన మెహదీపట్నంలోని చందనబ్రదర్స్ ప్రక్కన గల పుల్లారెడ్డి కాలేజ్ గ్రౌండ్‌లో** జరుగునని నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. వారి కరపత్రంలో నిర్వాహకులకు చెందిన ఫోన్ నెంబర్లు (హైదరాబాద్‌వి ఏవీ ఇవ్వలేదు) వెబ్‌సైట్ www. kktvivaha.org: ను చూడవచ్చు

### తంగిరాల ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతి ఇకలేరు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడీ) ఆస్థాన సిద్ధాంతి, పంచాంగ రూపకర్త **తంగిరాల ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతి** నవంబరు 8వ తేదీ కన్నుమూశారు. అనారోగ్యంగా బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్నారు. ప్రభాకర సిద్ధాంతి తండ్రి చినహనుమత్ సిద్ధాంతి కూడా టీటీడి పంచాంగ రూపకర్తగా సుప్రసిద్ధులు **తంగిరాల వంశస్థులు గత 13తరాలుగా పంచాంగం రూపొందిస్తూ దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు.** టీటీడి స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ జేసి శర్మ, ఈఓ గోపాల్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరాజు తదితరులు ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పశ్చిమగోదావరి జిల్లా రేలంగి గ్రామంలో నవంబరు 9వతేదీ ప్రభాకర సిద్ధాంతి అంత్యక్రియలు జరిగాయి.

## అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం

**కడప:** కడప నగర బ్రాహ్మణ **అర్చక పురోహిత సంక్షేమ సమాఖ్య** వారు ప్రతి ఏటా నిర్వహించేలా ఈ సంవత్సరం కూడా కార్తీకమాస సందర్భంగా కడప పెండ్లిమర్రి సమీపంలో వెయ్యి నూతుల కోన - శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమున శివ పార్వతుల కల్యాణం, కొందరు పురప్రముఖులకు సన్మానం, తదుపరి వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంతో చక్కగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు అయిదు వందల మంది విచ్చేయటం జరిగింది. భక్తుల రాకపోకలకొరకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని **అధ్యక్షులు మండాది శ్రీనివాస ప్రసాద్‌శర్మ, నైషదం ప్రతాప్‌శర్మ, బ్రాహ్మణ పల్లె చంద్రమౌళి, మురళీ జగన్నాథం, కంభాలూరు మధుసూధనశర్మ, మదనపల్లె గురుప్రసాద్, మదనపల్లె గాయత్రి** తదితర కార్యవర్గ నిర్వాహకులు నిర్వహించారు. **సేకరణ:కైలాస్‌సాగర్, కడప.**

## కార్తీకంలో శివారాధన

**కడప:-** సి.కె.దిన్నె మండలం, బుగ్గ అగ్రహారంలో వెలసియున్న బుగ్గమల్లేశ్వరస్వామివారి దేవస్థానమునందు చివరి కార్తీక సోమవారం సందర్భంగా నిర్వాహకులు **డా॥కె.గోపీనాథ్, కైలాస్‌సాగర్‌లు** పూజాభిషేకములు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వినియోగం చేశారు. దేవుని కడప శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు **కృష్ణభట్టర్, అక్షయ క్యాటరింగ్ అధినేత కె.యల్.యన్.ప్రసాద్ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.** దాతలు సహాయ సహకారాలతో నిర్వహించబడిన ఈ సత్కార్యక్రమాన్ని **కె.వి.సుబ్రహ్మన్యం, జి.కోటేశ్వరరావు, శ్రీమతి వైదేహి నిర్వహించారు.** సేకరణ:**కైలాస్‌సాగర్,** కడప.

## కార్తీక దీప లక్ష్మి పూజ

**కడప:** స్థానిక మోచం పేటలోనున్న ప్రసన్న విశ్వేశ్వరస్వామి వారి దేవస్థాన ప్రాంగణములో నున్న శంకరమతము నందు మహిళ మండలి నిర్వాహకులు ఉషారాణి, వసుంధర ఆధ్వర్యంలో సామూహిక దీపలక్ష్మి పూజ నిర్వహించబడినది. సుమారు నూరు మందికి పైగా పాల్గొన్న మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సత్కార్యసేవలో విజయ, సులోచన, భార్గవి, అనురాధ, పార్వతి, పద్మ, వైదేహిలు భాగం పంచుకున్నారు. **సేకరణ:కైలాస్‌సాగర్, కడప**

## ఘనంగా వేటపాలెంలో బ్రాహ్మణ సమాఖ్య కార్తీక సమారాధన

మృగయాపురం (వేటపాలెం): బ్రాహ్మణ సమాఖ్య కార్తీక భోజనాలు నాయునిపల్లిలోని భోగలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సంర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి **సమాఖ్య అధ్యక్షులు స్వర్ణ ప్రయాగరావు** అధ్యక్షత వహించి బ్రాహ్మణ సమాఖ్య నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. సమావేశంలో ముఖ్య అతిధిగా సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల, వేటపాలెం ప్రిన్సిపాల్ **డాక్టర్ సి.సుబ్బారావు** పాల్గొని ప్రసంగించారు. కార్తీకమాస ప్రాసశ్త్యాన్ని తన ధార్మిక ప్రసంగంలో **ధర్మవరపు వెంకట రమణ** వివరించారు. **వాడ్రేవు లక్ష్మీసాయి ప్రసన్న అనే బ్రాహ్మణ బాలికకు మెదడు శస్త్ర చికిత్సకు సహాయంగా బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు రూ.10,631 లను సమీకరించి అందజేశారు.** సమావేశంలో వేటపాలెం బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి **కారంచేటి సుబ్రహ్మణ్యకుమార్,** కోశాధికారి **మల్లికార్జున శాస్త్రి** కార్యవర్గ సభ్యులు **గోపీనాధ్, బుర్రా రామకృష్ణ,** ఆంధ్రాబ్యాంక్ వేటపాలెం అసిస్టెంట్ మేనేజర్ **ప్రకాష్‌కుమార్,** సమాఖ్య పూర్వ అధ్యక్షులు **మొదలి గోపాలకృష్ణయ్య, లొల్లా శ్రీరామమూర్తి** పాల్గొన్నారు. **డా॥కె.శివరామకృష్ణ** లక్కీడిప్ నిర్వహించి విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. కార్యక్రమంలో పేదబ్రాహ్మణ పురుషులకు, స్త్రీలకు వస్త్రాలు బహుకరింపబడినాయి.

## ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో వనభోజనాలు

ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నవంబరు 16న బ్రాహ్మణ సమాజ సభ్యులకు కార్తీక సమారాధన ఘనముగా జరిగినది. ఇందు సుమారు రెండు వేల మందికి పైగా కుటుంబములతో పాల్గొన్నారు. కార్తీకమాసము నెల రోజుల పాటు రంగారాయుడు చెరువు వద్దనున్న శ్రీపశుపతీశ్వరస్వామివారి ఆలయములో సమితి వారి ఆధ్వర్యమున సభ్యుల గోత్రనామాదులతో నిత్యము శ్రీస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకము జరుపబడినది. ఈ సమారాధనలో పట్టణ బ్రాహ్మణ ప్రముఖులతో పాటు హైదరాబాద్ నుండి వచ్చిన **అక్కిరాజు సుందరరామకృష్ణ, (ప్రముఖ నటులు, సామితీవేత్త) , నాటక రచయిత ప్రయోక్త ఎంవిఎస్ హరినాధ్‌రావులు పాల్గొన్నారు.**సమితి అధ్యక్షులు **బొల్లాపల్లి వెంకటసుబ్బారావు, కార్యదర్శి పి.రామచంద్రమూర్తి రాష్ట్రకార్యవర్గ సభ్యులు చీమలమర్రి బ్బారావు, సివిఎల్ సుబ్రహ్మణ్యం, బండారు సాయికృష్ణశర్మ, సివిఎస్ఆర్ ప్రసాద్‌లు** మరియు కార్యవర్గసభ్యులు **ధనువకొండ వెంకట సుబ్బారావు, ఎవిఎస్ శర్మ, జివిఎం. సాయికుమార్, కస్తూరి రామకృష్ణమూర్తి, ఎం.వి.ఎస్.శర్మ** తదితరులు పాల్గొన్నారు

**ఫోటోతో రూ.200/- ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..............................................................................................

పుట్టిన తేదీ:......................... నెల:..............................సంవత్సరం:................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:.................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:...........................

ఉద్యోగ వివరాలు:...............................................జీతం వివరాలు (నెలకు)రూ...................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...............................................................

.............................................................................................................

పూర్తి చిరునామా::–............................................................................................

.............................................................................................................

ఫోన్:.......................... సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేదీ:..............


**<u>గమనిక:1.</u> ఈ కూపన్ కట్‌చేసి, <u>ఫోటోతో</u> ప్రచురించబడాలంటే రూ.200/-**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఎక్కువ నెలలు ప్రచురించబడాలంటే అన్నిరూ100/- లేదా రూ.అన్నిరూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik



# సాయి సన్నిధి

## పాఠకులకు అద్భుత అవకాశం !

అనతికాలంలోనే సాయిసన్నిధి పత్రిక
అనన్య ప్రచారం పొందిన
మాస పత్రిక

2015 నూతన సంవత్సరం సందర్భముగా జీవితచందాలు,
5 సంవత్సరాలు చందాదారులకు అద్భుత అవకాశం కల్పిస్తున్నాము.
జీవితచందా రూ. 1800/- (జనవరి 15 నుండి రూ. 2,000/- పెరగనున్నది.)
జీవిత చందా ఒకేసారి చెల్లించిన వారికి బాబా పారాయణ గ్రంథం +
సాయిబాబా ల్యామినేషన్ ఫోటోను ఉచితంగా పంపబడును.
జీవితచందా రూ. 1800/- ఒకేసారి చెల్లించలేనివారు
రెండు విడతలుగా పంపే వెసులుబాటు కలదు.

అలాగే 5 సంవత్సరాలు ప్రస్తుతం రూ. 850/- చెల్లించిన వారికి
సాయిబాబా ల్యామినేషన్ ఫోటోను + 10 ల్యామినేషన్ ప్యాకెట్ సైజ్
ఫోటోలు ఉచితంగా పంపబడును.

వార్షిక చందా ప్రస్తుతం రూ. 180/- చెల్లించిన వారికి
సాయిబాబా ల్యామినేషన్ ఫోటో ఉచితంగా పంపబడును.

ఈ అద్భుత అవకాశం
ముగింపు తేది :
31-12-2014 వరకు మాత్రమే

సాయిసన్నిధి ప్రతుల కోసం :
**సాయిసన్నిధి,** బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం- 523 316.
ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595, 99124 17906

Despatch Date : every Month 4th
December 2014 YAGNOPAVEETAM



# యజ్ఞోపవీతం

## పాఠకులకు అద్భుత అవకాశం !

అనతికాలంలోనే యజ్ఞోపవీతం పత్రిక
అనన్య ప్రచారం పొందిన
మాసపత్రిక

2015 నూతన సంవత్సరం సందర్భముగా జీవితచందాలు,
5 సంవత్సరాలు చందాదారులకు అద్భుత అవకాశం కల్పిస్తున్నాము.
జీవితచందా రూ. 1800/- (జనవరి 15 నుండి రూ. 2,000/- పెరగనున్నది.)
జీవిత చందా ఒకేసారి చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందనం వి.సి.డి. +
సంధ్యా వందనం పుస్తకం + శ్రీ గాయత్రీమాత ల్యామినేషన్ ఫోటోను ఉచితంగా పంపబడును.
జీవితచందా రూ. 1800/- ఒకేసారి చెల్లించలేనివారు
రెండు విడతలుగా పంపే వెసులుబాటు కలదు.

అలాగే 5 సంవత్సరాలు ప్రస్తుతం రూ. 850/- చెల్లించిన వారికి
యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందనం పుస్తకం ఉచితంగా పంపబడును.

వార్షిక చందా ప్రస్తుతం రూ. 180/- చెల్లించిన వారికి
శ్రీ గాయత్రి మాత ల్యామినేషన్ ఫోటో ఉచితంగా పంపబడును.

ఈ అద్భుత అవకాశం
ముగింపు తేదీ :
31-12-2014 వరకు మాత్రమే

వివరములకు :
యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966